మహిళ
నవ నాగరికులపై విస్తృత

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital
Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-9-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 216 పేజీలు: 10+4 వెల: 6.50


**6న తెలంగాణ కేబినెట్ విస్తరణకు అవకాశం**

**వివేకా హత్యకేసు: 40 కోట్ల ఆర్థిక లావాదేవీలపై ఇడి ఆరా**

7

# సురేఖ, చిన్నారెడ్డిపై వేటు

## కేబినెట్ నుంచి కొండా సురేఖ బర్తరఫ్

పలు దఫాల చర్చల అనంతరం

అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్

సిఎం రేవంత్‌రెడ్డి సిఫారసును ఆమోదించిన గవర్నర్ శుక్లా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు లేఖను పంపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించడం ఖరారైంది. గురువారం రాత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించే అంశంపై గవర్నర్ తుది నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించాలని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన సిఫారసుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదించారు. సిఎం రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి లోక్‌భవన్‌కు వెళ్లగా ఆయన >>2



గురువారం గవర్నర్ శుక్లాతో భేటీ అయిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ తదితరులు



## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి నన్ను తొలగించారు..

**కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?**

**చిన్నారెడ్డిపై వేటు అన్యాయం**

సిఎం ఆత్మ పరిశీలన చేసుకోవాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె >>2

## ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు

ఆయన స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో.. అదే సమయంలో చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది. చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల



కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. తన ఓపికనశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ప్రణాళికా >>2

## బెదరిస్తే భయపడను..

**దేశభక్తిలో మోడీ, అమిత్‌షాకు అసదుద్దీన్ తక్కువేమీకాదు..**

**చంచల్‌గూడ- సంతోష్‌నగర్ స్టీలు ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తననెవరూ బెదిరించవద్దని, బెదిరిస్తే భయపడనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తనను ఎవరూ ధమ్కీ ఇచ్చి భయపెట్టలేరని ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. పదవులు, బెదిరింపులకు >>2


## మహిళా కమిషన్‌కు మళ్లీ నేరెళ్ల శారద

కాకతీయ అథారిటీకి సుధారాణి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** కొండా సురేఖను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయడంతో పాటు తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి.చిన్నారెడ్డి నియామకాన్ని కూడా తక్షణమే రద్దు చేశారు. ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నియమిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. బీసీ మహిళ అయిన తనకు అన్యాయం చేయడం తగదని తన భర్త మున్నూరు కాపు,తాను పద్మశాలినని కొండా సురేఖ ఒక రోజు ముందు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విషయం తెలిసిందే. దీంతో మున్నూరు కాపుకు చెందిన గద్వాల విజయలక్ష్మికి కేబినెట్ ర్యాంక్‌తో కూడిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. ఇంతకు ముందు >>2

**నేడు నింగిలోకి జిఎస్ఎల్‌వి ఎఫ్ 17** 7



**ఢిల్లీలో ప్రధాని మోడీతో బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ భేటీ**

**భాగస్వామ్యం బలోపేతానికి అధినేతల అంగీకారం**

**భారత్, బెల్జియం వాణిజ్యం ఐదేళ్లలో రెట్టింపు** 5



**కీవ్ వేదికగా కేంద్ర మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు**

**రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మధ్యవర్తిత్వానికి భారత్ రెడీ** 7



## అడుగడుగునా మందుపాతరలే!

**కర్రెగుట్టల్లో తొలగని మృత్యుభయం**

అడవినే నమ్ముకొన్న ఆదివాసీలు అక్కడే విగత జీవులవుతున్న వైనం

ప్రత్యామ్నాయ జీవనోపాధి ఏదని గిరిజనుల ప్రశ్న



**వెంకటాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:** అడవికి ఆదివాసీలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. అడవిని నమ్ముకొని అనేక ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. అడవే వారి జీవనాధారం. కొండకోనల్లో, దట్టమైన అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా ప్రకృతిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీల జీవితాలు నేడు ఆ అడవిలోనే తెల్లారుతున్నాయి. నేటికీ మృత్యువు నీడలోనే కొట్టు మీట్టాడుతున్నాయి . పొట్టకూటి కోసం అడవిలోకి అడుగుపెట్టిన ఆదివాసీ.. తిరిగి ఇంటికి ప్రాణాలతో వస్తాడన్న భరోసా లేని పరిస్థితి నేడు ఎందుకు నెలకొంది..?వెదురు బొంగులు, జిగురు, ఇప్పపువ్వు, తేనె తదితర అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయిస్తూ జీవనం సాగించే గిరిజన కుటుంబాలకు అడవిలో ప్రతి అడుగూ ఇప్పుడు ప్రమాదకరంగా మారుతోంది. ఒకవైపు జీవనోపాధి కోసం అడవికి వెళ్లక తప్పని పరిస్థితి.. మరోవైపు ల్యాండ్‌మైన్‌లు, పేలుడు పదార్థాల ముప్పు.. వెరసి ఆదివాసీ బతుకులను మృత్యువు కబలిస్తోంది.

**వెదురు బొంగుల కోసం వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్తున్న ఆదివాసీల ప్రాణాలు.**

కర్రేగుట్టల ప్రాంతంలో ఉన్న వెదురు బొంగులు కోసం ఇరవై కిలోమీటర్లు గుట్టల పై నడిచి వెళ్లి మళ్ళీ ఇరవై కిలోమీటర్లు నడిచి రావాలి. ఆ బొంగులతో అందమైన అల్లికలు అల్లి వాటిని మంగళవారం వెంకటాపురం సంతలో విక్రయించి మళ్ళీ బుధవారం అడవికి >>2



## సిఇఒ సుదర్శన్‌రెడ్డికి 'సర్' నోటీసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఎస్ఐఆర్ ప్రక్రియ నోటీసు జారీ అయింది. అనామలిస్ ఓటరుగా సీఈవో సుదర్శన్ రెడ్డికి నోటీసు వచ్చింది. 2002 ఎస్ఐఆర్ ఇంటిపేరుతో సరిపోలనందున ఈ నోటీసు జారీ చేశారు. గతంలో సంక్షిప్త అక్షరం ఉండి ఇప్పుడు పూర్తి ఇంటిపేరు ఉండటంపైనోటీసు వచ్చింది. పాస్‌పోర్టు ధ్రువపత్రంగా సమర్పించి సీఈవో సుదర్శన్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

**క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన సిఇఒ**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)2026 నోటీసుల హియరింగ్, పరిష్కారం ఖచ్చితమైన ఓటర్ను నిర్ధారించే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సంబందిత అధకారులను ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ >>2

## ఏదీ సాగునీటి షెడ్యూలు?

14 లోగా సాగర్ ఎడమకాలువ నీరు విడుదల ప్రకటించకపోతే వేలాది రైతులతో పాదయాత్ర చేస్తా: కెటిఆర్ హెచ్చరిక



గురువారం మిర్యాలగూడ రైతు మహాధర్నాలో మాట్లాడుతున్న కెటిఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త:** అసంబద్ధమైన అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమల్లో విఫలమైందని బీ ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే టీ ఆర్ విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల అస్థిర పాలన నిరసిస్తూ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రైతు మహాధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో గారడి చేసి 420 హామీలతో,13 డిక్లేషన్‌లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చినహామీల అమలులో విఫలమైందన్నారు. వరంగల్ ఎన్నికల సభలో అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిలు ప్రకటించిన డిక్లరేషన్ వీడియోలను సభలో ప్రదర్శించి మాట్లాడారు. రైతులకు 2లక్షలరుణమాఫీ, 15వేల పెట్టుబడి సాయం, 500 బోనస్ ఎంతమందికి అందాయని ప్రశ్నించారు. 2003లో సాగర్ ప్రాజెక్టులో 530 అడుగుల మేరకు జలాలు ఉన్నప్పుడు కేసీఆర్ పాదయాత్ర చేసి నీటి విడుదల చేయించినట్లు పేర్కొన్న కేటీఆర్, ప్రస్తుతం537 అడుగుల నీటినిల్వ ఉన్నందున ఆయకట్టు రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సాగు నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 14 వరకు సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదలపై షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాద యాత్ర చేస్తానని ప్రకటించారు. ఈ జిల్లాకే చెందిన ఇద్దరు మంత్రులు ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సాగునీటి విడుదల విషయంలో సోయి లేదన్నారు. ఈ జిల్లాకు చెందిన సాగునీటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రైతులకు సాగునీరు అందించక కన్నీళ్ళ మంత్రి అయ్యారన్నారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎస్ఎల్బీసీలో టన్నెల్ కూలిపోతే అది నీటి తప్పిదమని చెప్పడం శోచనీయమన్నారు.సాగర్‌లో నికర జలాలు ఉన్న కూడాఎడమ కాలవ పరిధిలోని సాగర్, సూర్యాపేట, ఖమ్మం, హుజూర్ నగర్, నకిరేకల్, పాలేరు నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ దానిని పట్టించుకోకుండా వరద జలాల వినియోగం ప్రాతిపదికన నిర్మితమైన వెలిగొండ ప్రాజెక్టుకు అక్రమంగా నీటిని తరలి తన గురువు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. నీటి విడుదలపై నిలదీస్తే ఓటుకు నోటు కేసులో తాను ఇబ్బందులు పడతానని రైతులకు మోసం చేస్తున్నారన్నారు. రైతు మహా ధర్నాలో బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రసంగిస్తూ బిఆర్ఎస్ హయాంలోనే వేసిన రోడ్లపై కాంగ్రెస్ వారు నడుస్తున్నారని, నాటి మంచినీటి పథకాలతో నీరుతాగుతున్నారన్నారు.

## ఎసిబి వలలో భారీ అవినీతి చేప

**సూర్యాపేట మునిసిపల్ అధికారి సోమయ్యపై అక్రమాస్తుల కేసు**

**రూ.3.54 కోట్లు ఆస్తుల గుర్తింపు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది. నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సూర్యాపేటలోని >>2

## 123 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రకటించిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** 2026 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర స్థాయి పురస్కారాలకు 123 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులను పాఠశాల విద్యాశాఖ ఎంపిక చేసింది. శనివారం(సెప్టెంబర్ 5) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిసింది. మొత్తం 52 మంది ఉపాధ్యాయులకు, 11 మంది జూనియర్ లెక్చరర్లకు, ముగ్గురు పాలిటెక్నిక్ అధ్యాపకులకు అవార్డులను ప్రకటించారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ యూనివర్సిటీల అధ్యాపకులకు అవార్డులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన అధ్యాపకులకు ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. 28 మంది యూనివర్సిటీ అధ్యాపకులకు, 29 మంది >>2

**రాష్ట్రంలో పడిపోయిన భూగర్భ జలాలు** 6

**గతేడాదితో పోలిస్తే 2.09 మీటర్ల క్షీణత**



కఠ్మాండులోని త్రిభువన్ యూనివర్సిటీ వద్ద నేపాల్ వరదల్లో గల్లంతైన వారి ఫోటోలను పరిశీలిస్తున్న కుటుంబ సభ్యులు

# సుదర్శన్‌రెడ్డికి 'సర్' నోటీసు

>> ఓటింగ్ మెషిన్ (ఈవీఎం), ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఏటీ) భద్రపరిచిన గోదాములను వివిధ రాజకీయ ప్రతినిధులు, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి సి. సుదర్శన్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా స్వర్ణపల్లి, కీసర మండలం, మునీరాబాద్, మేడ్చల్ మండలం, దొమ్మర పోచంపల్లి, దుండిగల్ మండలం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సర్ హియరింగ్ ప్రక్రియలను పరిశీలించారు. ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్దారించిన ధృవీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్వైజర్లను, బిఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు, ఓటర్ కార్డ్‌లో ఉన్న వ్యత్యాసాల (అనామలీస్) కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తులు, ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, నోటీస్ అందిన ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ వెంకట రెడ్డి, శ్యామ్ సుందర్, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# మందుపాతరలే!

>> వెళ్లారు. ఇదే వీరి జీవనాధారం. రెండు రోజుల క్రితం నూగూరు కలసి గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరావు తో పాటు మరో ఐదుగురు బొంగుల కోసం కర్రెగుట్టల ప్రాంతానికి వెళ్ళినారని కుటుంబ సభ్యులు తెలిపారు. బొంగులు తీసుకొని వస్తున్న క్రమంలో దారిలో పోలీసుల కోసం అమర్చిన ప్రెజర్ బాంబు తొక్కి కాలు తునా తునకలు అయింది. తీవ్ర రక్త స్రావం జరుగుతుండడం తో జోలె కట్టి రక్తపు మడుగులో ఉన్న నాగేశ్వరావు ని తీసుకొని వస్తూ ఉండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు ఆదివాసీలు చెప్పుతున్నారు. గతంలో అనేకసార్లు ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ముకునూరు గ్రామానికి చెందిన ఆదివాసీలు అటవీ ఉత్పత్తుల కోసం వెళ్లి వస్తూ ఉండగా సోయం కామయ్య, సోయం పెంటయ్య అనే ఇద్దరు ఆదివాసీలు ప్రెజర్ బాంబు తొక్కి చనిపోయారు. ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి కాలు బాంబు పేలి పూర్తిగా తీసి వెయ్యడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కంతి రాంబాబు కాలు పాక్షి కంగా దెబ్బతిన్నది. ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి బొగ్గుల నవీన్ బాంబు తొక్కి చనిపోయాడు.వి ఆర్ కే పురం గ్రామానికి చెందిన దర్రా సునీత, బాంబు పేలి కాలు నుజ్జు నుజ్జు అయింది. మేత కోసం వెళ్లిన అనేక పశువులు చనిపోయాయి.

**మావోయిస్టు కంచుకోట ఖాళీ.. మరి ల్యాండ్ మైన్స్ మాటేంటి..?**

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా దళాల చర్యల్లో భాగంగా 'కగార్' పేరుతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల కంచుకోటను ఖాళీ చేసినట్టు ప్రభుత్వం, భద్రతా వ్యవస్థ ప్రకటించింది. మావోయిస్టులను పూర్తిగా తుడిచి పెట్టిన భద్రతా దళాలు అన్నలు అడవిలో పాతిపెట్టిన ల్యాండ్‌మైన్స్, పేలుడు పదార్థాల ను పూర్తి స్థాయి లో తొలగించక పోవడం తోనే తరుచూ ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అనే దానికి ఈ పెల్లుళ్లే నిదర్శనం. అడవికి వెళ్లొద్దంటే.. ఉపాధి ఏది? ఉపాధి లేకపోతే.. కుటుంబ పోషణ ఎలా? అడవికి వెళ్లాల్సిందే అయితే.. వారి ప్రాణాలకు రక్షణ ఎవరు? ఈ మూడు ప్రశ్నలకు పాలక వ్యవస్థ సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.అడవి ఆదివాసీకి కేవలం నివాస స్థలం కాదు.. అదే వారి ఆర్థిక వ్యవస్థ. వెదురు బొంగులు, జిగురు, ఇప్పపువ్వు వంటి అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయించడమే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారం. అలాంటి ప్రజలకు అడవిలో ప్రమాదం ఉందని చెప్పి ఇంటికే పరిమితం చేయడం సరికాదని ఆదివాసీలు అంటున్నారు.

# ఇవాళ మేము, రేపు ఎవరో?
## మీసం తిప్పిన కొండా మురళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన పరిణామం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కొండా సురేఖ బర్తరఫ్ తర్వాత తొలిసారి ఎక్స్ వేదికగా స్పందించిన కొండా మురళి.. తమపై రాజకీయ దాడులు జరుగుతున్నాయని పరోక్షంగా సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. ఇక అంతకుముందు సాయంత్రం.. తన ఇంటి నుంచి బయటికి వచ్చిన కొండా మురళి.. మీసం తిప్పుతూ కనిపించడం గమనార్హం. 'ఇదేం కొత్త కాదు.. ఉన్నది ఉన్నట్టు, కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడితే ఎవరు తట్టుకోరు. ఇవాళ మేము.. రేపు ఎవరో?' అంటూ కొండా మురళి సంచలన ట్వీట్ చేశారు. పదవులు ఉన్నా లేకపోయినా తమ గౌరవం తమకు ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రతి విషయానికీ వెంటనే స్పందించకపోయినా.. జరుగుతున్న ప్రతి పరిణామాన్ని గమనిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. తమపై అన్ని శక్తులు ఏకమై రాజకీయ దాడులు చేస్తున్నా తాము వెనక్కి తగ్గబోమని కొండా మురళి స్పష్టం చేశారు. ఎంతటి పరిస్థితులు ఎదురైనా దృఢంగా నిలబడతామని, అవసరమైతే మొండిగా ఎదురెళ్లగలమని పేర్కొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

>> అఫిలియేటెడ్ కాలేజీ టీచర్స్‌ను రాష్ట్రస్థాయి పురస్కారానికి విద్యాశాఖ ఎంపిక చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన వర్సిటీ, పాలమూరు వర్సిటీ, మహాత్మాగాంధీ వర్సిటీ, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీ, జెఎన్ఎఎఫ్ఎయు, జెఎన్‌టియుహెచ్, ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పి.వి.నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, కొండా లక్ష్మణ్, తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ, నిమ్స్, నల్సార్ లా యూనివర్సిటీ, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నుంచి 28 మంది అధ్యాపకులను అవార్డులను ప్రకటించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని సీఎం అన్నారు. శ్రీకృష్ణుడి తత్వాన్ని అర్థం చేసుకుని, ఆయన బోధనలను ఆచరిస్తే జీవితంలో ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

# శీకృష్ణుడి బోధనలు ఆచరణీయం: గవర్నర్
## జన్మాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** ఈ నెల 4వ తేదీన(శుక్రవారం) శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి అమూల్యమైన బోధనలు కాలపరీక్షకు నిలిచి, తర తరాలకు స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఫలితాలను ఆశించకుండా విధిని నిబద్ధతతో నిర్వర్తించాలన్న శ్రీకృష్ణుడి సందేశం నేటికీ ఎంతోఆచరణీయమన్నారు. నిజాయతీ, చిత్తశుద్ధి, భక్తి, అంకితభావంతో కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన బోధనలు సూచిస్తున్నాయని తెలిపారు. శ్రీకృష్ణుడు చూపిన ధర్మం, నీతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని,సమాజసేవలో నిస్వార్థంగా భాగస్వాములు కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

# మహిళా కమిషన్‌కు మళ్లీ నేరెళ్ల శారద

>> గద్వాల విజయలక్ష్మీ బాధ్యతలు నిర్వహించిన రాష్ట్ర మహిళా కమిషన్ పదవిని బీసీ వర్గానికి చెందిన మహిళ నేరెళ్ల శారదకు అప్పగించారు. గతంలో కూడా ఈ బాధ్యతలను ఆమె నిర్వహించారు. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి నియామకానికి ఆమోదం తెలిపారు. ఒకేసారి మంత్రివర్గంలో మార్పుతో పాటు ప్రణాళికా సంఘం,మహిళా కమిషన్,కూడా వంటి కీలక పదవుల్లో నియామకాలు చేపడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం రాజకీయాల్లో చర్చ నీయాంశంగా మారింది.

# వారం - వర్జ్యం

**04-09-2026, శుక్రవారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**శ్రావణం మాసం, దక్షిణాయణం,**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,**
తి.అష్టమి రా.12.13
న. రోహిణి రా.11.03
వ.మ.3.31 - సా.5.01
2) తె.4.17 - తె.5.47
దు : ఉ.8.23 - ఉ.9.13
2) మ.12.31 -మ.1.21
రాహు. ఉ.10.30 - మ.12.00. శుభ లేదు

# వార్తాఫలం

**మేషం :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు పొందుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.ప్రయణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం :** అన్ని విధాలా మౌనంగా వుండటం మంచిది. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విద్యావకాశాలు.

**సింహం :** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం, ఆనందం కలుగుతుంది.నూతన కార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** ఉద్యోగ యత్నాలు నత్తనడకసాగుతాయి. జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :** ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ లాభం వుండవచ్చు. ధనలాభం.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. సంతానం నుండి కీలక సమాచారం.

**ధనుస్సు :** విద్య, ఉద్యోగావకాశాలు వుంటాయి. పనులు సాఫీగా సాగుతాయి. ఆప్తుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం :** క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కోపతపాలకు దూరంగా వుండండి.వస్తు, వస్త్ర కొనుగోలు.

**మీనం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల శుభవార్తలు వింటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు

>> సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నానంటూ చిన్నారెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సర్వే నిర్వహించిందని, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇచ్చిందన్నారు. తాను టికెట్ కోసం నగదు ఇచ్చానని ఆరోపించిన చిన్నారెడ్డి.. ఎవరికి ఇచ్చానో వారి పేర్లను కూడా బయటపెట్టాలని మేఘారెడ్డి సవాల్ చేశారు. 2014,2018 ఎన్నికలవేళ ఇకపై తాను పోటీ చేయబోనని చిన్నారెడ్డి చెప్పారని, పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన చెప్పారన్నారు. చిన్నారెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తూ పార్టీతో పాటు తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మేఘారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసినవ్యాఖ్యలకారణంగా ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షపదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ, మేయర్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే,విజయలక్ష్మి స్థానంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

**నాకు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తా: గద్వాల్ విజయలక్ష్మీ**

తెలంగాణ ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్‌గా, క్యాబినెట్ మంత్రి హోదాతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి,రాష్ట్ర నాయకత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, మంత్రివర్గానికి గద్వాల్ విజయలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంత కీలకమైన బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీమతి సోనియా గాంధీకి, పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, అగ్రనేత రాహుల్ గాంధీకి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ కి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, తెలంగాణ ప్రజల ఆశీస్సులతో మరింత బాధ్యతగా ముందుకు సాగుతాను' అని గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా తనకు లభించిన ఈ అవకాశం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగించుకుంటానని ఆమె తెలిపారు. తెలంగాణ సమగ్ర, సుస్థిర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు.

# రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి నన్ను తొలగించారు..

>> వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు. మీడియాకు ఇచ్చిన నోట్‌లో ఊరు, పేరు లేదు అని పేర్కొన్నారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, కొండా సురేఖను బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపొమ్మంటారా అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 'సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది' అని ఆమె పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషం గా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్ప టికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నా మనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరి వద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు.

# ఎసిబి వలలో భారీ అవినీతి చేప

>> సోమయ్య నివాసం, కార్యాలయంతో పాటు హైదరాబాద్‌లోని ఇళ్లు, బంధువులు, సహచరులకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను అధికారులు గుర్తించారు.సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులను గుర్తించారు. వీటిలో జీ+1, జీ+2, జీ+4 భవనాలతో పాటు పెంట్‌హౌస్, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నట్లు ఏసీబీ వెల్లడించింది. సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఖాళీ స్థలాలు కూడా గుర్తించారు. వీటి మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.సోదాల్లో రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు.

709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు. రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలను గుర్తించగా, వాటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా పేర్కొన్నారు. ఇంట్లోని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు.అలాగే బంగారాన్ని తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా సుమారు రూ.49 లక్షల రుణం పొందినట్లు ఏసీబీ గుర్తించింది. ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులు, నగదు, బంగారం, వాహనాలు తదితరాలను కలిపి సోమయ్యకు సంబంధించిన ఆస్తుల విలువను రూ.3,54,36,490గా ప్రాథమికంగా అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. ఆయన ఆదాయ వనరులతో పోల్చి ఆస్తుల వివరాలపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తు అనంతరం సోమయ్యను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ వెల్లడించింది. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# అధిష్ఠానం ఆదేశాల మేరకే కొండా సురేఖ, చిన్నారెడ్డి తొలగింపు: మల్లు రవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. పార్టీ నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటితే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిల విషయంలో ఏఐసీసీ నుంచి తుది నిర్ణయం వెలువడిందని, అధిష్ఠానం ఆదేశాల మేరకే సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించినట్లు వెల్లడించారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా ఆరా తీసి అధిష్ఠానానికి నివేదిక సమర్పించినట్లు మల్లు రవి తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. చిన్నారెడ్డిని సైతం తెలంగాణ ప్రణాళికా సంఘం ఛైర్మన్ పదవి నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు.

# కొండా సురేఖ బర్తరఫ్

>> ముందే బర్తరఫ్ సిఫారసు లేఖపై సంతకం చేశారు. అనంతరం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. ఆ లేఖకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపితే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అవుతారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి లేఖ రాశారు. దీంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది. పరకాల టికెట్ ఆశిస్తున్న కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఇటీవల పరకాల సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది. సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ, ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకు తాను బాధ్యురాలిని కాదని క్రమణశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది. తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ హైకమాండ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటు బ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరిచకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

# బెదరిస్తే భయపడను..

>> తాను లొంగే ప్రసక్తే లేదని సీఎం స్పష్టం చేశారు. తనను ప్రేమతో మాత్రమే గెలవగలరని, ఒత్తిళ్లకు తాను తలవంచనని సీఎం పేర్కొన్నారు. బెదిరిస్తే భయపడను,స్నేహంతోనే నన్ను గెలవగలరు, నేను ఎవరికీ గులామ్‌ను కాదు, దోస్తికి మాత్రమే గులామ్‌ను ఎన్నికలు వస్తుంటాయి. పోతుంటాయి. గెలుపోటములు సహజం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి, మెట్రో విస్తరణ, మౌలిక వసతులు, పేదల సంక్షేమంపై సీఎం పలు కీలక ప్రకటనలు చేశారు. గత ప్రభుత్వం కేవలం కొబ్బరికాయ కొట్టి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసిందని తెలిపారు. పాతబస్తీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గతంలోనే చెప్పినట్లు ఇది ఓల్డ్ సిటీ కాదని.. ఒరిజినల్ సిటీ అని అన్నారు. ఇక్కడి ప్రతి గల్లీ తనకు తెలుసని పేర్కొన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కోరిన అభివృద్ధి పనులను మంజూరు చేయాలని అధికారులను ఈ వేదికగా ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అబ్దుల్లా బలాలా.. కళాశాల అభివృద్ధికి రూ.20 కోట్లు కోరగా.. రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందని, అయితే ఏడాదిన్నరలోపు అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత ఎమ్మెల్యేదేనని స్పష్టం చేశారు. విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ దేశానికి మద్దతుగా నిలిచి దేశభక్తిని చాటుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు. రాజకీయ సిద్ధాంతాలు వేర్వేరుగా ఉండొచ్చని.. దేశభక్తి విషయంలో మాత్రం అందరం ఒక్కటేనని పేర్కొన్నారు.

**బంగారం వేలం నోటీసు**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు,**
**అకుర్డి, పూణె 411035**
BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలుకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు. ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసి గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు). 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్దం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏదైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(09-10-26) ఆదిలాబాద్ - ద్వారకా నగర్: PEK4SGL87716257, 88874569, 90555674. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరస్తా: PBS6SGL37044565. బాన్సువాడ - బస్ స్టాండ్: PCV9SGL36874040, 88644793, 88642433, 88713515, 89217699, 90542045, 90495578, 90427479. భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్: PEK5SGL38494565, 88652099, 88679155, 88633309, 89219298, 89743186, 90173927, 90483438. భైంసా - నిర్మల్ రోడ్: PPA4SGL35320115, 35508546, 35704438, 36066194, 36891771, 37627945, 37855268, 87369452, 87654400, 87752587, 87986012, 88293848, 88289333, 38659334, 88498397, 88940973, 39297210, 39377961, 89207473, 89197093, 89693310, 39875664, 90002468, 90516960, 90461341. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్: PEJ7SGL38013939, 88047455, 89520466, 39658363. భోంగీర్ - హైదరాబాద్ రోడ్: PCW1SGL89213093. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్: PCW2SGL25092380, 37340967, 87335819, 87675526, 39186722, 90002756. చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా: PCW3SGL87380627. (12-10-26) గద్వాల్ - రాజీవ్ మార్గ్: PCW4SGL28067112, 35311694, 35494353, 35824257, 35850243, 88193076, 89985103. గజ్వేల్ - పిడ్జేడ్: PEJ6SGL26428065, 29080641, 86612236, 37685381, 37650499, 37827621, 88901413, 89746234. గోదావరిఖని - కల్యాణ్ నగర్: PEK6SGL87970208, 89470406. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్: PGC7SGL35659401, 37039666, 37675838, 37860881, 88646229, 90187212, 90202461, 90170203, 90218731, 90492941. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా: PCW5SGL88862712. హుజూరాబాద్ - వరంగల్ రోడ్: PJH1SGL36682941, 88221997, 88260079, 88216305, 88711845, 39656140, 89684834, 89988992, 89959208, 89946323, 90203271, 90237331, 90211256, 90224652, 90504870, 90427661, 90455884, 90420477. ఇబ్రహీంపట్నం - బీజేఎల్: POC5SGL86603211, 86592904, 38017922, 88902059, 90018617, 89897953, 90414527. జమ్మికుంట - బస్ స్టాండ్: PSP7SGL88005491, 88716122, 88863148, 89741869, 89896699, 90279236. (13-10-26) కాగజ్‌నగర్ - పటేల్ రోడ్: PGM7SGL87758771, 39404502, 39855377. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్: PB6QSGL87722256, 87780180, 87990034, 88487384, 88483838, 88715724, 88694359, 88655021, 88859847, 89316039, 89289939, 89265435, 89693790, 90005104, 90193322, 90242279, 90413545, 90491043, 90537807. కామారెడ్డి - విద్యా నగర్: PKQ4SGL86645779, 87790456, 38666766, 88452985, 88908751, 88905912, 89294433, 89513856. కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్: PCW8SGL35851635, 86567772, 87766851, 87780186, 87989945, 87978917, 88406441, 88675404, 88866152, 89275377, 89296034, 89722910, 40194818. కరీంనగర్ - మంకమ్మతోట: POH6SGL87374245, 88269385, 89206757, 90427312. కాజీపేట - మెయిన్ రోడ్: POH7SGL37619434, 87348026, 87778001, 87736317, 88075903, 88466825, 88629493, 89969755, 90460506. ఖమ్మం - గాంధీ చౌక్: PB54SGL23740885, 28465370, 35815453, 35829614, 35807664, 36532737, 36688043, 37987197, 37997993, 87687666, 87693423, 88616469, 89712947, 40069800, 90417635. ఖమ్మం - జమ్మిబండ రోడ్: PGG1SGL16626580, 16730533, 18222814, 25087877, 35365263, 35552678, 36368731, 36532990, 86577185, 86580403, 88011361, 39013731, 89307937, 39618289, 89758211, 90050790, 90012940, 89925243, 89906285, 90022625, 90245482, 90542494, 90540762, 90506782. ఖమ్మం - ఖానాపురం హవేలీ: POH9SGL86575324, 88459459. (14-10-26): ఖమ్మం - మెయిన్ రోడ్: PQT5SGL89335214. ఖానాపూర్ - వివేకానంద విగ్రహం: PQG1SGL36110871, 37026863, 86616664, 86578799, 37398446, 37525028, 87704663, 87717004, 87708870, 87743925, 88043369, 38458956, 38506321, 88185277, 88480978, 88658174, 88663976, 39184250, 89247881, 89274720, 89524395, 39653231, 89761204, 89685007, 89747980, 89776302, 39810073, 90031308, 40038931, 90204517, 90518507, 90534924. కొండ - మల్లెపల్లి సాగర్ రోడ్: PJV4SGL37700069, 88408037, 88725180, 88654085, 88850347, 89375856, 39670479, 90030269, 89976907, 40080139, 90225981, 90537887, 90407626. కోరుట్ల - బీజేఎల్: PNU4SGL35508910, 37077534, 37675081, 87348403, 38388940, 39386491, 89737043. కోస్గి - శివాజీ చౌక్: PJH6SGL17760149, 88058163, 39657464, 39677977, 89803263, 90491408, 90503874. మహబూబ్‌నగర్ - తెలంగాణ చౌరస్తా: PMJ9SGL86576590, 86595626, 86599447, 37413895, 87368850, 87361682, 88679174, 89319334, 89746720. మహబూబ్‌నగర్ - జడ్చర్ల: POI2SGL87700075, 89716773, 90190600, 40188856. మాల్ - బస్ స్టాండ్: PKL9SGL87996635, 89195429, 89768797. (15-10-26) మంచిర్యాల - హైదరాబాద్ రోడ్: PCW9SGL17788853, 88640283, 89695645, 89702028. మెదక్ - టిఎల్ బ్రాహ్మణ్ స్ట్రీట్: PCX2SGL89696370. మెట్‌పల్లి - మెయిన్ రోడ్: PEF7SGL15531492, 18033931, 24074666, 36353353, 37068056, 37019863, 37014209, 87966805, 87943206, 87947089, 88938264, 39694117, 40192582, 90476792. మిర్యాలగూడ - బీజేఎల్: PNT9SGL88436267, 88481396, 38798400, 89216930, 89977790, 90496825. ములుగు - గాంధీ చౌక్: PJV5SGL35821722, 36049794, 36127585, 36510239, 36561324, 36536034, 87781824, 88238017, 88218337, 88487312, 39853786, 90275390, 90187291, 90528040, 90510154, 40362263. నాగర్‌కర్నూల్ - బీజేఎల్: PNY5SGL38122848. నల్గొండ - ఆర్‌పీ రోడ్: PNT8SGL36381461, 37617380. నారాయణపేట - నర్సిరెడ్డి చౌరస్తా: PJH5SGL17476152, 37407531, 37696429, 87361139, 87356866, 87407945, 38969831, 39317844, 90512185. నర్సంపేట - జై శ్రీ థియేటర్: PCX3SGL37012634, 38808230, 88663597, 89316771, 89247161, 90499692, 40367780. (16-10-26) నిర్మల్ - గంగా కాంప్లెక్స్: PCX4SGL35337951, 35673411, 36533751, 86616088, 86589641, 86572939, 88017561, 88222247, 88498204, 89517772, 89933836, 90219046, 40206650. నిజామాబాద్ - కపిల హోటల్ రోడ్: PB94SGL36842820, 37031859, 37425823, 88040826, 88504073, 39214075, 40206045, 90503989. నిజామాబాద్ - వినాయక్ నగర్: PCX5SGL17560948, 36072648, 87330434, 88043112, 88510300, 88618786, 89944461, 90031600, 40339894. పరిగి - బహదూర్‌పేట్: PMK2SGL35366882, 36551599, 36710947, 89710104. పర్వల్ - బస్ స్టాండ్: PJG8SGL35868778, 36117457, 86606847, 37515792, 37630648, 38153942, 88436086, 88618798, 88620306, 39384001, 89252704, 89992541, 90202068, 90451358. పటాన్‌చెరు - మేధా హాస్పిటల్ రోడ్: PMT4SGL37316570, 87348869, 88523613, 88641868. పటాన్‌చెరు - బీజేఎల్: PY29SGL14020987, 88018408, 88443311, 90017655, 90187922. పెద్దపల్లి - సుభాష్ నగర్: PEO3SGL17901098, 28319225, 29078763, 35400546, 36733291, 86561783, 87396019, 87682203, 87979939, 87957399, 88191518, 89286910, 89193651, 89983680, 89991255, 90214036, 90419981, 90449775, 90494826, 90440899, 90474559. (19-10-26) సదాశివపేట - రాచయ్య నగర్: PCX6SGL87956131, 38404405, 88879409, 39175944, 39192467, 90023487, 89929335, 90253876, 90261260. షాద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ: PCX7SGL35325767, 36092431, 87723725, 39311462, 90017298, 90023365. సంగారెడ్డి - బీజేఎల్: POA5SGL26468096, 36526423, 36854355, 38203083, 88683984, 39704463, 90022800, 40186831. సంగారెడ్డి - పాత బస్ స్టాండ్: PJG6SGL35822346. సత్తుపల్లి - సూపర్ మార్కెట్: PCX8SGL35367136, 36303448, 36288194, 37345583, 37674558, 37862796, 87925672, 88451739, 88627042, 90431771, 90431377. శంషాబాద్ - బీజేఎల్: POA8SGL36110668, 36687041, 36727268, 88057492, 87996818, 87953979, 38462672, 38638878, 88413025, 88645613, 88657184, 88657393, 88702733, 88942896, 89724854, 39838322. సిద్దిపేట - మెదక్ రోడ్: PGM8SGL35490155, 36563074, 37337529, 37382121, 37672097, 38167985, 88215890, 88275444, 38861979, 88654632, 88894974, 39323850, 89338379, 89198534, 89361917, 89210084, 89692900, 89777887, 89721218, 39829206, 90429142, 90453864, 90424277, 90408502. సిరిసిల్ల - మెయిన్ రోడ్: PB66SGL86584952, 86579301, 86589988, 37805476, 37829934, 87422404, 87379888, 37996401, 37998344, 87749294, 88029602, 88470076, 89276688. సూర్యాపేట - గాంధీ విగ్రహం: PJG4SGL36113477, 36133915, 36239617, 36713341, 36867297, 37393528, 38622162, 88641393, 89753909, 89775751. తాండూరు - ఇందిరా చౌక్: PDA6SGL24272130, 35319237, 35682964, 36893436, 86587429, 87339618, 88214776, 39003687, 89307865, 89705806. (22-10-26) తొర్రూరు - వరంగల్ రోడ్: PJH3SGL86589572, 37974894, 87690508, 87742579, 87990524, 39162822, 89783249, 89788620, 89705536, 90035791, 90426726. తూప్రాన్ - రామాయంపేట రోడ్: PJT5SGL36232345, 38631666, 89374633, 89297190, 89198634. తుర్కయాంజల్ - రాఘవేంద్ర నగర్: PLP1SGL90188963. వనపర్తి - రాజీవ్ చౌక్: PCX9SGL28856528, 36499780, 86576077, 86635985, 37792055, 38003402, 38145098, 38117406, 87776632, 88475983, 88405283, 88451972, 38870017, 38973560, 38977094, 39355731, 89270812, 89282708, 39650765. వరంగల్ - కీయూరు క్రాస్ రోడ్: PGP7SGL89686024, 40060531, 90219529. వరంగల్ - స్టేషన్ రోడ్: PO4ISGL36347037, 36331772, 38159802, 38428383, 89305834, 89287584, 89478491, 90175791, 90450992. వరంగల్ - సుబేదారి: PB55SGL87980902, 88070345, 88241811, 88942529, 89691007. యెల్లందు - బుగ్గవాగు: PGC4SGL24243321, 28311762, 35508351, 90425034, 90440004. జహీరాబాద్ - ఆర్‌టీసీ బస్ స్టాండ్: PER4SGL37617695, 87962258, 90043518, 90262260.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# అధిష్ఠానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి

## కొండా సురేఖ బర్తరఫ్‌పై స్పందించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిం చారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని, దానికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. మునుగోడులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'కొండా సురేఖకు సంబంధించిన పూర్తి నివేదిక హైకమాండ్ వద్ద ఉంది. పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలి' అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలను కాంగ్రెస్ అధిష్ఠానమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. గత పదేళ్లుగా బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయడమే తన ప్రధాన కర్తవ్యమని రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. తన పూర్తి దృష్టి కార్యకర్తల సంక్షేమంపైనే ఉందని పేర్కొన్నారు.


భారత డైనమిక్స్ లిమిటెడ్
BHARAT DYNAMICS LIMITED
భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ, రక్షణ మంత్రిత్వ శాఖ)
CIN : L24292TG1970GOI001353
కార్పొరేట్ కార్యాలయం: ప్లాట్ నం.38-39, TSFC బిల్డింగ్, ICICI టవర్స్ దగ్గర, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్-500032
రిజిస్టర్డ్ కార్యాలయం: కాంచన్‌బాగ్, హైదరాబాద్-500058
టెలి: 040-23456145, ఫ్యాక్స్: 040-23456110
ఇ-మెయిల్: investors@bdl-india.in, వెబ్‌సైట్: https://bdl-india.in

**56వ వార్షిక సాధారణ సమావేశం 2025-26 తుది డివిడెండ్ చెల్లింపు కోసం పుస్తకాల మూసివేత మరియు ఈ-ఓటింగ్ సమాచారంపై నోటీసు**

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల 56వ వార్షిక సాధారణ సమావేశం ("AGM"), సమావేశ నోటీసులో ("నోటీసు") పేర్కొన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు, సోమవారం, 28 సెప్టెంబర్ 2026న మ.3:00 గం.లకు (IST) వీడియో కాన్ఫరెన్స్ ("VC") / ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాల ("OAVM") ద్వారా నిర్వహించబడుతుందని దీని ద్వారా తెలియజేయడమైనది..

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) జారీ చేసిన తాజా సర్క్యులర్ నం. 3/2025 తేదీ: 22 సెప్టెంబర్ 2025 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ సర్క్యులర్లకు (ఇకపై వీటిని సమిష్టిగా "సర్క్యులర్లు" అని పిలుస్తారు) అనుగుణంగా, RTA లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ల ("DP") వద్ద తమ ఈ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న సభ్యులకు మాత్రమే, కంపెనీ 03 సెప్టెంబర్ 2026న ఎలక్ట్రానిక్ విధానంలో AGM నోటీసు మరియు 2025-26 వార్షిక నివేదికను పంపింది. ఈ డాక్యుమెంట్లు కంపెనీ వెబ్‌సైట్ https://bdl-india.in మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లైన BSE లిమిటెడ్ ("BSE") - www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("NSE") - www.nseindia.com లలో కూడా అందుబాటులో ఉన్నాయి.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108; కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014; సాధారణ సమావేశాలపై సెక్రటేరియల్ స్టాండర్డ్-2; మరియు SEBI (LODR) నిబంధనలు 2015 (సవరించబడినవి) ప్రకారం, కట్-ఆఫ్ తేదీ అంటే సోమవారం, 21 సెప్టెంబర్ 2026 నాటికి ఫిజికల్ లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు, 56వ AGM నోటీసులో పేర్కొన్న అంశాలపై NSDL ఈ-ఓటింగ్ ప్లాట్‌ఫారమ్ https://www.evoting.nsdl.com ద్వారా ఎలక్ట్రానిక్‌గా తమ ఓటును వేయవచ్చు. ఈ-వోటింగ్‌కు సంబంధించిన వివరణాత్మక విధానం/ సూచనలు 56వ వార్షిక సాధారణ సమావేశం AGM నోటీసులో పొందుపరచబడ్డాయి. ఈ విషయంలో, సభ్యులకు ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది:

a) ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా 'రిమోట్ ఈ-వోటింగ్' ప్రక్రియ గురువారం, 24 సెప్టెంబర్ 2026 (ఉదయం 09:00 గంటలకు) ప్రారంభమై, ఆదివారం, 27 సెప్టెంబర్ 2026 (సాయంత్రం 05:00 గంటలకు) ముగుస్తుంది. ఈ-వోటింగ్ కోసం 'కట్-ఆఫ్ తేదీ' సోమవారం, 21 సెప్టెంబర్ 2026గా నిర్ణయించబడింది. ఈ-వోటింగ్ సూచనల కోసం దయచేసి AGM నోటీసును చూడండి.

b) VC / OAVM సదుపాయం ద్వారా సమావేశానికి హాజరైన సభ్యులు, మరియు రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా తీర్మానాలపై తమ ఓటును వేయని వారు అలా చేయడానికి అనర్హులు కాని పక్షంలో, AGM సమయంలో ఈ-వోటింగ్ వ్యవస్థ ద్వారా ఓటు వేయడానికి అర్హులు. VC / OAVM ద్వారా AGMకి హాజరయ్యేందుకు సంబంధించిన వివరణాత్మక సూచనలు AGM నోటీసులో ఇవ్వబడ్డాయి.

c) డీమ్యాట్ విధానంలో షేర్లు కలిగి ఉన్న సభ్యులు తమ ఈ-మెయిల్ చిరునామాలు మరియు బ్యాంక్ వివరాలను నేరుగా తమ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అప్‌డేట్ చేసుకోవాలి; ఒకవేళ షేర్లు భౌతిక రూపంలో ఉంటే, కంపెనీ లేదా RTA వద్ద అప్‌డేట్ చేసుకోవాలి.

d) కంపెనీ 56వ AGM నోటీసును ఈ-మెయిల్ ద్వారా పంపిన తర్వాత షేర్లను పొంది సభ్యులుగా మారిన వారు మరియు కట్-ఆఫ్ తేదీ అంటే సోమవారం, 21 సెప్టెంబర్ 2026 నాటికి షేర్లను కలిగి ఉన్నవారు, evoting@nsdl.com కు అభ్యర్థన పంపడం ద్వారా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు.

e) 56వ AGM నిర్వహణ మరియు షేరుకు రూ.0.40 (ముఖ విలువ రూ.5) చొప్పున తుది డివిడెండ్ పొందే అర్హతను నిర్ణయించడం కోసం పైన పేర్కొన్న AGMలో సభ్యులు ఆమోదించిన పక్షంలో, కంపెనీ యొక్క 'సభ్యుల రిజిస్టర్' మరియు 'షేర్ బదిలీ రిజిస్టర్లు' మంగళవారం, 22 సెప్టెంబర్ 2026 నుండి సోమవారం, 28 సెప్టెంబర్ 2026 వరకు (ఆ రెండు రోజులతో సహా) మూసివేయబడతాయి. AGMలో సభ్యులు డివిడెండ్‌ను ప్రకటించినట్లయితే, ఆ డివిడెండ్ ప్రకటన తేదీ నుండి 30 రోజులలోపు సంబంధిత వ్యక్తులకు చెల్లించబడుతుంది.

- ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న షేర్లకు సంబంధించి NSDL మరియు CDSL అందించే 'బెనిఫిషియల్ ఓనర్స్' జాబితాలో, సోమవారం, 21 సెప్టెంబర్ 2026న పని వేళలు ముగిసే సమయానికి ఎవరి పేర్లు కనిపిస్తాయో వారు; మరియు
- సోమవారం, 21 సెప్టెంబర్ 2026న లేదా అంతకు ముందు కంపెనీకి లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లకు సమర్పించిన భౌతిక రూపంలోని షేర్ బదిలీలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో ఎవరి పేర్లు సభ్యులుగా నమోదై ఉంటాయో వారు.

f) కంపెనీ చెల్లించే డివిడెండ్‌పై, వర్తించే చోట 'మూలం వద్ద పన్ను మినహాయింపు' (TDS) వర్తిస్తుంది. వర్తించే TDS రేటు అనేది వాటాదారు యొక్క నివాస హోదా మరియు కంపెనీకి సమర్పించి ఆమోదించబడిన డాక్యుమెంట్లపై ఆధారపడి ఉంటుంది. సభ్యులు తమ PAN, నివాస హోదా మరియు వర్గం వివరాలను సంబంధిత డిపాజిటరీ(ల) వద్ద అప్‌డేట్ చేసుకున్నారని నిర్ధారించుకోవాలని కోరడమైనది. మరింత సమాచారం కోసం, సభ్యులు AGM నోటీసును చూడవలసిందిగా కోరడమైనది.

g) AGM సమయంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలనుకునే లేదా ప్రశ్నలు అడగాలనుకునే సభ్యులు, సోమవారం, 21 సెప్టెంబర్ 2026 నుండి బుధవారం, 23 సెప్టెంబర్ 2026 మధ్యకాలంలో investors@bdl-india.in కు ఇమెయిల్ పంపడం ద్వారా వక్తగా నమోదు చేసుకోవచ్చు. ఈ ఇమెయిల్‌లో వారి పేరు, ఫోలియో నంబర్/డీమాట్ ఖాతా నంబర్, ఇమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ మరియు ప్రశ్నలు/అంశాలను తప్పనిసరిగా పేర్కొనాలి. నిర్దిష్ట తేదీ వరకు కంపెనీకి అందిన ప్రశ్నలు/అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని సమాధానం ఇవ్వడం జరుగుతుంది. AGMకి అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, ప్రశ్నల సంఖ్యను మరియు వక్తల సంఖ్యను పరిమితం చేసే హక్కును కంపెనీ కలిగి ఉంటుంది.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కొరకు
N. నాగరాజు
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం : హైదరాబాద్
తేది : 04.09.2026



**బంగారం వేలం నోటీసు**
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు, అకుర్డి, పూణె 411035
BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసి గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చెయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏవైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(09-10-26) ఆదిలాబాద్ - ద్వారకా నగర్: PEK4SGL87716257, 88874569, 90555674. ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా: PB56SGL37044565. బాన్సువాడ - బస్ స్టాండ్: PCV9SGL36874040, 88644793, 88642433, 88713515, 89217699, 90542045, 90495578, 90427479. భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్: PEK5SGL38494565, 88652099, 88679155, 88633309, 89219298, 89743186, 90173927, 90483438. భైంసా - నిర్మల్ రోడ్: PPA4SGL35320115, 35508546, 35704438, 36066194, 36891771, 37627945, 37855268, 87369452, 87654400, 87752587, 87986012, 88293848, 88289333, 38659334, 88498397, 88940973, 39297210, 39377961, 89207473, 89197093, 89693310, 39875664, 90002468, 90516960, 90461341. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్: PEJ7SGL38013939, 88047455, 89520466, 39658363. భోంగీర్ - హైదరాబాద్ రోడ్: PCW1SGL89213093. భూపాలపల్లి - మెయిన్ రోడ్: PCW2SGL25092380, 37340967, 87335819, 87675526, 39186722, 90002756. హౌటుప్పల్ - మార్కెట్ ఏరియా: PCW3SGL87380627. (12-10-26) గద్వాల్ - రాజీవ్ మార్గ్: PCW4SGL28067112, 35311694, 35494353, 35824257, 35850243, 88193076, 89985103. గజ్వేల్ - పిడ్డేడ్: PEJ6SGL26428065, 29080641, 86612236, 37685381, 37650499, 37827621, 88901413, 89746234. గోదావరిఖని - కల్యాణ్ నగర్: PEK6SGL87970208, 89470406. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్: PGC7SGL35659401, 37039666, 37675838, 37860881, 88646229, 90187212, 90202461, 90170203, 90218731, 90492941. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా: PCW5SGL88862712. హుజూరాబాద్ - వరంగల్ రోడ్: [illegible]

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఇప్పటిదాకా ముగ్గురు మంత్రులకు ఉద్వాసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** తన మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. దీంతో గత కొన్నిరోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజాగా తెరపడినట్లయింది. రాజీనామా చేసేం దుకు సురేఖ సరేమిరా అనడంతో కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే మంత్రి పదవుల నుంచి తొలగింపు, వైదొలగడం లాంటి ఘటనలు రాష్ట్రంలో చాలా అరుదుగానే చోటుచేసుకున్నాయి. అవినీతి ఆరోపణలు, పార్టీ వ్యతిరేక కార్య క్రమాలు కారణంగా తెలంగాణలో పలువురు మంత్రి పదవులు కోల్పోయారు. తాజాగా ఈ జాబితాలోకి కొండా సురేఖ చేరారు. అయితే తెలంగాణ ఏర్పాటయ్యాక ముగ్గురు మంత్రులు బర్తరఫ్ కాగా, రాజయ్య, కొండా సురేఖ ఉమ్మడి వరంగల్ జిల్లాకే చెందిన వారున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియో జకవర్గం నుంచి కొండా సురేఖ కాంగ్రెస్ తరఫున గెలిచారు. రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. గతంలోనూ కొండా సురేఖ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే గతంలో రాష్ట్ర ముఖ్యనేతల జోక్యం తో అప్పట్లో చర్యలు తీసుకోలేదు. అయితే తాజాగా ఏకంగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే కొండా సురేఖ కుమార్తె సుస్మితపటేల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్య లను తనకు ఆపాదించవద్దని, సుస్మిత స్వతంత్ర మహిళ అని, తనకు ఆ మాటలతో ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ చెప్పుకొచ్చారు. అయితే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం, సిఎంతోపాటు హస్తం పార్టీ ముఖ్య నేతలు కొండా సురేఖపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కచ్చితంగా చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం వద్ద డిమాండ్ చేశారు. దీంతో గతవారం, పదిరోజులుగా ఢిల్లీతోపాటు హైదరా బాద్‌లో కీలక చర్చలు జరిగాయి. ఎటకేలకు గవర్నర్‌కు లేఖ పంపిన రేవంత్‌రెడ్డి, కొండా సురేఖను తొలగిం చాలని కోరారు.

## కొండా సురేఖకు ముందు గత ప్రభుత్వంలో రాజయ్య, ఈటల రాజేందర్‌కూ అదే దారి

తెలంగాణ ఏర్పాటు అనంతరం మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన మొదటి వ్యక్తి తాటికొండ రాజయ్య. బిఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ (జనవరి 2015), రాజయ్యను పదవి నుంచి తప్పించారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో టి.రాజయ్య ఉపముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

అయితే పరిపాలన వైఫల్యం, స్వైన్‌ఫ్లూ నివారణ చర్యల్లో అవినీతి, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య పరికరాల కొనుగోలులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు, ఇతర వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మంత్రి పదవి కోల్పోయారు. దీంతో రాజయ్యను తప్పించి, కడియం శ్రీహరికి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు అప్పగించారు. మే 2021లో ఈటల రాజేందర్‌ను అధికారికంగా కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. కరోనా సమయంలో కెసిఆర్ మంత్రివర్గంలో ఈటల వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా సేవలు అందించారు. మెదక్ జిల్లా అచ్చంపేట, హాకీంపేటలో వెనుకబడిన తరగతుల రైతులకు చెందిన అసైన్డ్ భూములను ఈటల కుటుంబానికి చెందిన జమున హ్యాచరీస్ ఆక్రమించిందనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మెదక్ జిల్లా కలెక్టర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా తక్షణ విచారణకు ఆదేశించారు. ప్రాథమిక నివేదిక ఆధారంగా కెసిఆర్ అప్పట్లో ఈటలపై చర్యలు తీసుకున్నారు. ఆయనను మంత్రిపదవి నుంచి తొలగించారు. అనంతరం ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీకి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు. బిజెపిలో చేరి, ఉప ఎన్నికల్లో గెలుపొందారు. తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు.

# కొండా సురేఖ బర్తరఫ్ స్వయంకృతాపరాధం: ఆది శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు3:** మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం పూర్తిగా ఆమె స్వయం కృతాపరాధమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం సురేఖకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ, వాటిని ఆమె సద్వినియోగం చేసుకోలేక పోయారని విమర్శించారు. సొంత కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో సురేఖ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ, ఆమె కుటుంబ సభ్యులు పదేపదే తీవ్రస్థాయిలో బహిరంగ విమర్శలు చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయం లోనూ వారిని వారించకపోవడం సురేఖ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణు గోపాల్‌లతో కూడిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఈ కఠిన నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అధిష్ఠానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారంటూ సురేఖ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు.

అలాగే, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ పదవి నుంచి తప్పించబడిన సీనియర్ నేత జి.చిన్నారెడ్డి అంశాన్ని కూడా ఈ సందర్భంగా విప్ ప్రస్తావించారు. చిన్నారెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవమని, గతంలో ఆయన గెలుపు కోసం రేవంత్ రెడ్డి శ్రమించారని గుర్తుచేశారు. అయితే ఎంతటి సీనియర్ నాయకులైనా సరే... పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్ఠానం తేల్చిచెప్పినందుకే ఈ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వ్యాపారిపై పిడి అమలు

## చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి దానిని ఇతర రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేస్తూ భారీగా లాభాలు గడిస్తున్న పాతబస్తీలోని చార్మినార్‌కు చెందిన వ్యాపారిపై పహాడిషరీఫ్ పోలీసులు గురువారం నాడు పిడి అమలు చేశారు. వివరాలు ఇలావున్నాయి. చార్మినార్‌కు చెందిన మహమ్మద్ నహీద్ (30) స్థానికంగా చెప్పుల వ్యాపారి. అయితే ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఇతను జంట నగరాలు, శివార్లలోని పలు బస్తీల రేషన్ బియ్యాన్ని అక్కడి ప్రజల నుంచి తక్కువ ధరకు కొంటూ వాటిని తనకు తెలిసిన ఒక గోదా ములో నిలువ వుంచేవాడు. అనంతరం ఈ దీనిని బస్తాలలో వుంచి ఇతర రాష్ట్రాలలో అధిక ధరలకు అమ్ముతున్నాడు. ఇతని ముఠాలో మరికొందరు వున్నారు. నహీద్‌పై పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు సంబంధించి రెండు కేసులు నమోదు కాగా దీనిపై అక్కడి పోలీసులు కమిషనర్ సజ్జన్నర్‌కు నివేదిక ఇచ్చారు. అనంతరం కమిషనర్ ఆదేశాల మేర కు నహీద్‌పై పిడి అమలు చేశారు. పిడి అమలు తరువాత నహీద్‌ను గురువారం ఉదయం అరెస్టుచేసి నేరుగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. దీంతో యేడాదిపాటు ఇతను జైల్లో ఉండాల్సి వుంటుంది.

# డబ్బు పంపకంలో తేడాలు

## అందుకే మంత్రి సురేఖను తొలగించారు: ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణ

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ 20 రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌గా మారిన విష యం తెలిసిందే. గురువారం కొండా సురేఖ మంత్రి పదవి, పార్టీకి రాజీనామా చేయాలని ఎఐసిసి హైకమాండ్ ఆదేశించిన నేపథ్యంలో ఆమె భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించని క్రమంలో గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యు లు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. డబ్బుల వాటాల పంపిణీలో తేడా కారణంగానే కొండా సురేఖను బయటకు పంపుతున్నారని ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే అవినీతికి మారుపేరని, రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇదే విషయం అర్థమవుతుందన్నారు. తన కూతురు కొండా సుస్మిత సిఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో కొండా దంపతులు హైకమాండ్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఆరోపణలు అన్ని పార్టీలో చర్చానీయశంగా మారింది.

# పిడి యాక్ట్ అడ్వైజరీ బోర్డు కార్యాలయం మార్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పిడి కేసుల అమ లుకు సంబంధించిన అడ్వైజరీ బోర్డు కార్యాలయం బేగంపేట్‌లోని గ్రీన్ లాండ్స్ గెస్ట్ హౌస్ నుంచి రాజ్‌భవన్ మార్గం లోని దిల్‌కుశా గెస్ట్‌హౌస్‌కు మారింది.

ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీచేసింది. పిడి యాక్ట్‌కు సంబంధించిన అడ్వైజరీ బోర్డు సమావేశాలు, కేసుల విచారణలు, ఇతర కార్యకలాపాలు ఇకనుంచి దిల్‌కుశా గెస్ట్‌హౌస్ నుంచే జరుగుతాయి.

# డిఎస్‌పి భీంరెడ్డిపై ఇడి మనీలాండరింగ్ కేసు

## నెల రోజుల క్రితం ఎసిబి కేసులో అరెస్టు

## రూ. 150 కోట్ల అక్రమాస్తులు జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అరెస్టు చేసిన పోలీసు కంప్యూటర్స్ విభాగం డి ఎస్‌పి భీంరెడ్డిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కింద గురువారం నాడు కేసు నమోదు చేసింది. గ త జూలై నెల ఆరవ తేదీన భీం రెడ్డిని ఎసిబి అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన అభియోగాలపై అరెస్టు చేయడం తెలిసిందే. ఆ సమయంలో ఆయన అనారోగ్యానికి గురవడంతో ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్యం కుదుటపడ్డ తరువాత రెండు రోజుల అనంతరం ఆయనను చ ంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఈ కేసులో ఆయన దాదాపు రెండు నెలల పాటు జైల్లో వుండి ఈ నెల ఒకటవ తేదీన బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా భీం రెడ్డి వద్ద 150 కోట్ల రూపాయల అక్రమాస్తులను ఎసిబి గుర్తించి వాటిని జప్తు చేసింది. భీం రెడ్డికి హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలు, బెంగళూరులోనూ 20కి పైగా ఆస్తులున్నట్లు ఎసిబి గుర్తించింది. భీం రెడ్డి ఆస్తులపై ఎసిబి విచారణ చేస్తున్న తరుణంలోనే ఈడీ అధకారులు రంగంలో దిగారు. ఆయనపై మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. భీం రెడ్డి పై ఎసిబి నమోదు చేసిన కేసు వివరాలను ఈడీ అధికారులు తెప్పించుకున్నారు. భీం రెడ్డిపై నమోదైన కేసుకు సంబంధించి ఆయనకు ఒకటి రెండు రోజుల్లో ఈడీ అధికారులు నోటీసు ఇచ్చే వీలుంది. దీని తరువాత ఆయనను విచారించే వీలుంది. కాగా ఎసిబి కేసుల్లో అరెస్టయిన సరా కరీ అధికారులపై ఈడీ మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేయడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇదివరకటితో పో లిస్తే ప్రస్తుతం ఎసిబి కేసుల్లో పట్టుబడుతున్న అధికారుల వద్ద వంద నుంచి 200 కోట్ల రూపాయల అక్రమాస్తులు వెలుగు చూస్తుండడం తెలి సిందే. ఈ నేపథ్యంలోనే అక్రమాస్తులపై నిగ్గు తేల్చి, వాటిని జప్తు చేసేందుకు సర్కారు ఐటి శాఖను ఇటీవలే కోరింది. ఐటి అధికారులు దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకునేలోపు ఈడీ అధికారులు రంగంలో దిగారు. భీంరెడ్డిపై ఇడి నమోదు చేసిన మనీలాండరింగ్ కేసు ఏ మలుపు తిరుగుతుందో? చూడాల్సి వుంది.


హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్, హైదరాబాద్-500 038
బహిరంగ ప్రకటన ప్రణాళికా విభాగం

**No. 020409/HMDA/04781/SWBP/MMC/2026 (Rev)**

ఫైల్ నం. 001222/GHMC/00801/SWBP/LBN1/2025 ప్రకారం మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి (జిల్లా) సరూర్‌నగర్ (మం) బహదూర్‌గూడ (గ్రా) వద్ద వున్న సర్వే నం.లు 5/2 పార్ట్ 11,12, & 14లోని ప్లాట్ నం.లు 5, 6, 7, 8, 9, 10, 46 పార్ట్ మరియు 47 పార్ట్, ఇం.నం. 3-10-448, 3-10-448/1, 3-10-448/2, 3-10-448/3, 3-10-446/1లో అనుమతిపొందిన (1వ మరియు 2వ అంతస్తులో సౌకర్యాలు) 4 సెల్లార్లు+2 స్టిల్ట్స్ +38 అప్పర్ అంతస్తులు కలిగివున్న అనుమతి పొందిన భవనం పర్మిషన్ యొక్క రివిజన్ కొరకు No. 020409/HMDA/ 04781/ SWBP/MMC/2026 (Rev) ప్రకారం శ్రీ పునీత్ పటేల్ మరియు ఇతరులు, దాని DAGPA హోల్డర్ M/s జైన్ కన్‌స్ట్రక్షన్స్ దాని భాగస్వాములు శ్రీ ప్రదీప్ కుమార్ జైన్ మరియు ఇతరుల ప్రాతినిధ్యంతో దరఖాస్తు ఫైల్ చేసారని ఇందుమూలముగా తెలియచేయడమైనది. అందువలన, రంగారెడ్డి (జిల్లా) సరూర్‌నగర్ (మం) బహదూర్‌గూడ (గ్రా) వద్ద వున్న సర్వే నం.లు 5/2 పార్ట్ 11, 12 & 14లోని ప్లాట్ నం.లు 5, 6, 7, 8, 9, 10, 46 పార్ట్ మరియు 47 పార్ట్, ఇం.నం. 3-10-448, 3-10-448/1, 3-10-448/2, 3-10-448/3, 3-10-446/1లో ఫైల్ నెం. 001222/GHMC/ 00801/SWBP/ LBN1/2025 ప్రకారం అనుమతి పొందిన (1వ మరియు 2వ అంతస్తులో సౌకర్యాలు) 4 సెల్లార్లు +2 స్టిల్ట్స్ +38 అప్పర్ అంతస్తులు కలిగిన అనుమతి పొందిన భవనం పర్మిషన్ యొక్క ప్లాట్ యజమానులు/కొనుగోలుదారులు/ అగ్రిమెంట్ హోల్డర్లు ఏదైతే 6977 చ.మీ. విస్తీర్ణానికి మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉన్న దాని విషయమై ఇంతకుముందు అనుమతి పొందిన భవనం పర్మిషన్‌కు చేయబడిన మార్పులకు సంబంధించి గురించి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (15) రోజులలోపుగా ఈ కార్యాలయానికి ఏదైనా లిఖితపూర్వకంగా వారి అభ్యంతరాలు/సూచనలు దాఖలు చేయవచ్చును. ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు నిర్దేశిత పీరియడ్‌లో ఒకవేళ అందనట్లయితే ఫైల్ నెం. 020409/HMDA/04781/ SWBP/MMC/2026(Rev) ప్రకారం 6977 చ.మీ. యొక్క విస్తీర్ణానికి మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి (జిల్లా), సరూర్‌నగర్ (మం) బహదూర్‌గూడ (గ్రా) వద్ద వున్న సర్వే నం.లు 5/2 పార్ట్, 11, 12 మరియు 14లోని ప్లాట్ నం.లు 5, 6, 7, 8, 9, 10, 46 పార్ట్ మరియు 47 పార్ట్, ఇం.నం. 3-10-448, 3-10-448/1, 3-10-448/2, 3-10-448/3, 3-10-446/1లో 1వ మరియు 2వ అంతస్తులో సౌకర్యాలు 4 సెల్లార్లు+2 స్టిల్ట్స్+38 అప్పర్ అంతస్తులు కలిగివున్న బిల్డింగ్ పర్మిషన్ యొక్క రివిజన్ నిమిత్తం ఆ దరఖాస్తు ఈ కార్యాలయంతో అందుబాటులో ఉన్న పత్రాల మెటీరియల్ పై ఆధారపడి పరిగణించబడుతుంది.

సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ కొరకు, డైరెక్టర్ (ప్లానింగ్) HMDA.

DIPR.NO. 9254-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 03.09.2026



తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, బోయినపల్లి, సికింద్రాబాద్
నెం.వ్య.మా.క.బో/ఎస్ట్/టెండర్/88,89/2026-27/855 **టెండరు నోటీసు** తేది: 03.09.2026

ఇందుమూలముగా తెలియపరచునది ఏమనగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ, బోయినపల్లి నందు ఈ దిగువ పనికి కేటాయించిన తేది నుండి ఒక సంవత్సరము కాలమునకు నిర్వహణ కొరకై సీల్డు వేసిన టెండర్లు ఈ మార్కెట్ కమిటీ కార్యాలయము నందు తేది: 12.09.2026 న మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12.30 గం॥కు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇందుకు సంబంధించిన టెండరు షెడ్యూళ్లు, EMD విలువ రూపాయలు Selection Grade Secretary, AMC, Bowenpally పేరున DD ద్వారా సమర్పించి తదుపరి దరఖాస్తు 06.09.2026 నుండి 10.09.2026 తేదీలలో మార్కెటు కమిటీ కార్యాలయము నుండి పొందవచ్చును. క్ర.సంఖ్య:1. కాంట్రాక్టు పేరు: ఎ) డా॥ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు బోయినపల్లి నందు ఒక సంవత్సర కాలమునకు చెత్త చెదారము, ఊడ్చుట, శుభ్రపరచుట, ప్రోగుచేయుట Dumping Pointకు తరలించుట. బి) ప్రతి రోజు 10 టన్నుల వ్యర్థ కూరగాయలు మార్కెట్ యార్డులోని Bio-Gas Plantకు తరలించుట, మార్కెట్ యార్డులో వ్యర్థ కూరగాయలు లేనప్పుడు ఇతర మార్గాల ద్వారా సేకరించి Bio-Gas Plantకు తరలించుట. 2) డా॥ బి.ఆర్. అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు బోయినపల్లి నందు DCM, లారీలు, ఆటోలు, మోటర్ సైకిల్, ట్రాఫిక్ నియంత్రించుటకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు. ఈ.యం.డి.విలువ : 1) రూ.2,00,000/-. 2) రూ.1,50,000/-. దరఖాస్తు విలువ : 1). రూ.5,000/-. 2). రూ.5,000/-. ఎట్టి కారణము లేకుండానే టెండరు ప్రక్రియను నిలుపుదల చేయుటగాని లేదా రద్దుపరచుటగాని మార్కెట్ కమిటీకి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయము పని వేళలలో స్వయముగా గాని లేదా ఫోన్ నెం. 7330733208ను సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- (ఆర్.ఆనంద్ బాబు) చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, బోయినపల్లి.
సం/- (ఇ.వెంకటేశం) ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ, బోయినపల్లి.
DIPR.NO. 9204-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 03.09.2026





వార్త

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.


- రోజర్

# మాటలతో ధరలు తగ్గవు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం' మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితం నరకప్రాయంగా మారుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోనికి తెచ్చేందుకు ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. చేతలు మాత్రం గడప దాటలేదన్నట్లుగా ఉంది. ధరల నియంత్రణకు, సమీక్షా, సమావేశాలకు కొరత లేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని పెద్దపెద్ద మాటలు చెప్పడం, అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని కటకటాల వెనక్కి పంపుతామని బెదరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా దళారులు గడగడలాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫార్సులకు, రాజకీయ ఒత్తిడిలకులొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిపోయిందని చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారు ఎక్కువైపోతున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరి కొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమైపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యుల పేరుతోనో, లేక స్వయంగా వ్యాపారాలు చేసే వారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కూడా కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందాయి. డబ్బు, మద్యం, పంపిణీ చేయలేనివారు ఎన్నికల వైపు చూసే పరిస్థితులు లేవు. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పక తప్పదు.


కొందరు బడా వ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కొందరు అవినీతి అధికారులు వీరితో చేతులు కలుపుతున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పదు. దీంతో ఎన్నికేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా ఇంకెన్ని కేసులు పెట్టినా తమను ఏమీ చేయలేవనే దీమా అక్రమ వ్యాపారస్తుల్లో పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు కారణం కాగా ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో సాగు తగ్గిపోవడంతోపాటు మార్కెట్ మాయాజాలం అన్నింటి కంటే ముఖ్యకారణంగా చెప్పొచ్చు. పప్పుదినుసుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఈసారి పప్పుదినుసుల సాగు కూడా అంతంత మాత్రంగా ఉండడంతో దిగుబడులు గణనీయంగా తగ్గుతాయనే ముందస్తు అంచనాలతో కొందరు దళారులు ఉన్న సరుకును గోదాముల్లో నిల్వ చేసుకున్నారు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనె వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్నింటికంటే మించి తెలుగు రాష్ట్రాల్లో గత మూడు, నాలుగేళ్లుగా విపరీతంగా దిగుబడులు వస్తున్నా, బియ్యం ధరలు ఆకాశానికి అంటుకుంటున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి బియ్యం కిలో డెబ్బైరూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ యేడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, చీడపీడలు పెరగడం, దిగుబడులు మరింత పడిపోయే అవకాశమున్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి రాబోయే పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదుపుతున్నారు. ఇదంతా పాలకులకు తెలియంది ఏమీ కాదు. కానీ ఆ వైపు అడుగులు పడడం లేదు. మరొకవైపు రైతుకు గిట్టుబాటు ధర రాకపోవడంతో వ్యవసాయరంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. మరొకవైపు మార్కెట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతన పడుతున్నారు. పండిన పంటలు ఎక్కడ ఉన్నాయి? గోదాములు ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు, సమాచారం అధికారులకు తెలియకుండాపోయే అవకాశం లేదు. వాటిని బయట పెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతవరకైనా ధరలు అదుపుచేసే అవకాశాలున్నాయి. ఇక కూరగాయల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కూరగాయల సాగు తెలుగు రాష్ట్రాల్లో గణనీయంగా తగ్గిపోతున్నది. బీదా బిక్కేకాదు సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు కూడా రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దురలవాట్లు మొదట్లో సాలెగూళ్ల లాంటివి. తర్వాత అవి ఇనుప గొలుసులై మిమ్మల్ని బంధిస్తాయి.



హెచ్.డాంగ్‌ఫెలో

నైతిక విలువలు విడిచిపెట్టి పూజచేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఆస్పత్రుల్లో రక్షణ కరవు

ఒక నవజాత శిశువు ప్రపంచంలోకి అడుగుపెట్టిన క్షణం నుంచి అతడి ప్రాణాలను కాపాడటం వైద్య వ్యవస్థకు అత్యంత పవిత్రమైన బాధ్యత. కానీ అమరావతిలోని నియో నేటల్ ఐసీయూలో అగ్నిప్రమాదంలో ముగ్గురు పసికందులు మృతి చెందిన ఘటన, మైసూరులోని చెలువాంబ ఆసుపత్రిలో గత ఏడాది 1,026 ప్రసవాల్లో 110 మంది నవజాత శిశువులువివిధ ఇన్ఫెక్షన్ల కారణంగా మృతి చెందినట్లు వెలువడిన సమాచారం ప్రత్యేక వైద్య సంరక్షణ అవసరమైన పసిప్రాణాలు ఎంతటి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందో గుర్తుచేస్తున్నాయి. ఈ ఘటనలపై ఎవరి తప్పిదాన్ని ముందుగానే నిర్ణయించడం ఉద్దేశంకాదు. కానీ ఒక్కసారికాదు, పదేపదే ఇలాంటి విషాదాలు చోటుచేసుకుంటున్నప్పుడు వ్యవస్థను ప్రశ్నించడం మాత్రం తప్పనిసరి. నవజాత శిశువుల విభాగాల్లో సాధారణ ఆసుపత్రుల కంటే మరింత కఠినమైన భద్రతా ప్రమాణాలు అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పాశ్చాత్య ధోరణులు

భారతదేశ వాతావరణ పరిస్థితులను బట్టి మనది ఉష్ణ మండల దేశంగా పరిగణిస్తారు. మనదేశంలో వివిధ ప్రాంతాలలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండటం కద్దు. వేసవిలో అయితే అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉంటాయి. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువతీ యువకులు, స్త్రీలు, పురుషులు ఉష్ణతాపం తట్టుకోలేకనో లేక పాశ్చాత్య ధోరణిలో చిన్నదుస్తులు ధరించి మండు వేసవిలో యధేచ్ఛగా సంచరిస్తున్నారు. సాధారణంగా సూర్యకిరణాల వేడిమి 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ అంతకు మించితే సూర్యకిరణాలలో అల్ట్రా వయొలెట్ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కిరణాలు చర్మానికి నేరుగా సోకితే చర్మ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది.

- కె. వెంకట్, సికింద్రాబాద్

### బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి ఇవ్వాలి

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఇటీవల విడుదల అయిన జాబితాలో కొందరి ఓటర్ల పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, చిరునామాలు తప్పుగా ఉండడం వలన బిఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్ళి నోటీసులు ఇవ్వడంతో పాటు ఓటర్లకు అవగాహన కల్పించాలి. గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అర్హతగా ఉన్న ఏ ఒక్క ఓటరు అనర్హులుగా మిగలొద్దు.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### అతివేగం అనర్థదాయకం

పెరుగుతున్న వాహనాల సంఖ్య, మితిమీరిన వేగం కారణంగా నేడు రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఎందరో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రోడ్లను ప్రమాదరహితంగా మార్చడం అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల కలిగే పరిణామాలు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారుల రూపకల్పనలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. గుంతలమయమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చు. అలాగే, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలపై కఠినమైన జరిమానాలు, చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపట్ల ఎటువంటి మినహాయింపు ఉండదు.

- సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### కేసులను వెంటనే పరిష్కరించాలి

వినియోగదారుల ఫోరంలో రోజురోజుకి ఇంత జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు లేరు. ఈకోర్టు కేసులో ఫోరంలో కేసు వేసినచో 90రోజుల్లో పరిష్కారం లభించేది. కానీ ఇప్పుడు మూడునాలుగు సంవత్సరాలు గడిచినకానీ కేసు పరిష్కారం జరగటంలేదు కానీ కేసు బాధితులుమాత్రం కోర్టు చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. అన్ని కేసుల వైపు కాకుండా వినియోగదారు ఫోరంలో తక్షణమే ఆధారాలతో యుక్తంగా ఉంటే వెంటనే పరిష్కారం తీర్పు వెలబడును. కానీ నేటివరకు కూడా పరిష్కార దిశలు కనుక్కోలేకపోతున్నారు. సిబ్బంది కూడా అంతంత మాత్రమే ఉన్నారు.

- సి. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

ఉపాధిహామీ కొత్త రూపం సంతరించుకున్న తరువాత రోజుల పెంపు గురించి దానిని అందుకోవడం గురించి చాలా చర్చ జరుగుతున్నది. ఐతే అందరికి 125రోజుల లక్ష్యం అందుకోవడం సాధ్యంకాకపోవచ్చు. కానీ కనీసంలో కనీసం 110 రోజుల లక్ష్యం చేరుకోవడం విఫలం ఏమికాదు. అయితే ఎల్‌నీనో ప్రభావం సెప్టెంబర్ మాసంలో తెలంగాణలో తీవ్ర ప్రభావం చూపబోతున్నది తద్వారా పడిన కాసిన్ని చినుకులు అయినా వడిసి పట్టే అవకాశం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఎల్‌నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

**ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అంతేకీలకం. పరిశ్రమలు నీటి పునర్వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పొదుపు చేసే సాంకేతికతలను ప్రోత్సహించాలి. బ్యాంకులు, బీమా సంస్థలు వాతావరణ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు, చిన్న వ్యాపారులకు రక్షణ కల్పించే కొత్త పథకాలను రూపొందించాలి. విద్యాసంస్థలు విద్యార్థుల్లో నీటి సంరక్షణ, పర్యావరణ బాధ్యతను పెంపొందించాలి. ప్రతి కుటుంబం నీటి పొదుపు, విద్యుత్ ఆదా, మొక్కల పెంపకాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. ఎల్‌నినోను మనం ఆపలేం. ఎందుకంటే అది ప్రకృతి వ్యవస్థలో భాగం. కానీ దాని ప్రభావాన్ని జాతీయ సంక్షోభంగా మారకుండా నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది. శాస్త్రీయ ఆలోచన, దూరదృష్టి గల పాలన, ప్రకృతి వనరుల వివేక వంతమైన వినియోగం, ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కలిసి నడిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.**

ఒకప్పుడు ఎల్‌నినో అంటే రుతుపవనాల తీరు మారడానికి కారణమయ్యే ప్రకృతి పరిణామం అనే అవగాహనే ఉండేది. కానీ నేడు అది దేశ వ్యవసాయం, నీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తి, ప్రజారోగ్యం, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ వంటి సమస్త జీవన రంగాలను ఒకేసారి ప్రభావితం చేసే సవాలుగా మారింది. వాతావరణ మార్పులు దీనికి తోడవడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోంది. అందుకే ఎల్‌నినోను కేవలం వాతావరణ ఘటనగా కాకుండా దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే జాతీయ సవాలుగా గుర్తించి దీర్ఘకాలిక కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఎల్‌నినో తొలి దెబ్బ వ్యవసాయ రంగంపైనే పడుతుంది. దేశంలోని సుమారు సగానికి పైగా సాగుభూమి ఇప్పటికీ వర్షాధారంగానే ఉంది. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా కురిసినా, ఒక్కసారిగా అధికంగా కురిసినా రైతే ఎక్కువ నష్టపోతాడు. ఈ పరిస్థితిని మార్చాలంటే వ్యవసాయాన్ని పూర్తిగా వర్షాలపై ఆధారపడే స్థితి నుంచి క్రమంగా బయటకు తీసుకురావాలి. ప్రతి నీటి బొట్టును ఆదా చేసే డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలి. గ్రామస్థాయిలోనే రైతులకు ఖచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించి, ఏ పంట వేయాలి, ఎప్పుడు విత్తాలి, ఎంత నీరు ఇవ్వాలనే నిర్ణయాలను శాస్త్రీయ సూచనల ఆధారంగా తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. నీటి కొరతను ఎదుర్కోవడం వ్యవసాయానికే కాదు, తాగునీరు, పరిశ్రమలు, పట్టణ జీవనానికీ అత్యంత కీలకం. అందువల్ల నీటి సంరక్షణను జాతీయ ఉద్యమంగా చేపట్టాలి. గ్రామాల్లో ఫామ్‌పాండ్లు, పట్టణాల్లో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలను తప్పనిసరి చేయాలి. నిర్లక్ష్యానికి గురైన చెరువులు, కాలువలను పునరుద్ధరించాలి. భూగర్భ జలాల విచ్చలవిడి వినియోగాన్ని నియంత్రిస్తూ వాటి పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. పరిశ్రమల్లో శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలి. వ్యవసాయ విధానంలో కూడా మార్పు అవసరం. నీటి కొరత ప్రాంతాల్లో వరి, చెరకు వంటి అధిక నీటి అవసరమున్న పంటలపై ఆధారపడటం భవిష్యత్తులో మరింత ప్రమాదకరం. అలాంటి ప్రాంతాల్లో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి. నేలలో తేమను నిలిపే ఆధునిక సాగు పద్ధతులను విస్తరించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతు పరిహారం కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి మారాలి. ఉపగ్రహ చిత్రాలు, డిజిటల్ సాంకేతికత ఆధారంగా పంట నష్టాన్ని వేగంగా అంచనా వేసి బీమా పరిహారాన్ని నేరుగా

డి జె మోహన రావు

రైతుల ఖాతాల్లో జమ చేసే పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఎల్‌నినోతో వేడి తరంగాల తీవ్రత కూడా పెరుగుతోంది. వేసవి కాలం పొడవుగా మారుతుండగా ఉష్ణోగ్రతలు కొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. రైతులు, నిర్మాణ కార్మికులు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. వడదెబ్బలు, నిర్జలీకరణ, గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి హీట్‌వేవ్‌లను సాధారణ వేసవి సమస్యగా కాకుండా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. ముందస్తు హెచ్చరికలు, తాగు నీటి కేంద్రాలు, పనివేళల మార్పు వంటి చర్యలతో పాటు పట్టణ ప్రణాళికలో చెట్ల పెంపకం, హరిత ప్రాంతాలు, గ్రీన్



బిల్డింగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి. నగరాలు వేడిని వెదజల్లే కాంక్రీట్ ద్వీపాలుగా మారకుండా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం. అధిక ఉష్ణోగ్రతలతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి తీరులో మార్పులు కనిపిస్తున్నాయి. మరోవైపు దీర్ఘకాలం ఎండలు కొనసాగితే అడవుల్లో కార్చిచ్చుల ప్రమాదం పెరుగుతుంది. ఇది జీవవైవిధ్యానికి తీవ్రమైన ముప్పు. అందువల్ల అడవులు, మడ అడవులు, చిత్తడి నేలలను సంరక్షించడం పర్యావరణ పరిరక్షణమాత్రమేకాదు దేశ భద్రతలో భాగంగా భావించాలి. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి నష్టాన్ని తగ్గించడంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కీలకం. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, కెల్విన్ తరంగాల కదలికలు, వాతావరణ మార్పులను నిరంతరం పరిశీలిస్తూ మరింత ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలి. కృత్రిమ మేధస్సు, ఆధునిక వాతావరణ నమూనాలను విస్తృతంగా వినియోగించాలి. పరిశోధనల ఫలితాలు రైతుకు అర్థమయ్యే భాషలో గ్రామ స్థాయికి చేరి, అధికారుల నిర్ణయాలకు మార్గదర్శకంగా మారినప్పుడే వాటి అసలు ప్రయోజనం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. అదే సమయంలో జలాశయాల్లో నీరు తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తి పడిపోతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని వేగంగా విస్తరించాలి. రూఫ్ టాప్ సోలార్, విద్యుత్ నిల్వ బ్యాటరీలు, శక్తి సామర్థ్యం ఎక్కువగా ఉన్న పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. ఎల్‌నినో ప్రభావం చివరకు సామాన్యుడి వంటింటికీ చేరుతుంది. వర్షాభావంతో పంట దిగుబడులు తగ్గితే బియ్యం, పప్పులు, కూరగాయలు, వంటనూనెల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. అందువల్ల ప్రభుత్వం ముందుగానే ఆహార నిల్వలను బలోపేతం చేయాలి. ఆధునిక శీతల గిడ్డంగులను విస్తరించి పంట కోత తర్వాతి నష్టాలను తగ్గించాలి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా దిగుమతి-ఎగుమతి విధానాలను సకాలంలో సవరించాలి. కృత్రిమ కొరత సృష్టించే అక్రమ నిల్వదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారుడికి అందుబాటు ధర లభించేలా సమతుల్య విధానాలు అమలు చేయాలి. ఎల్‌నినోను ఎదుర్కోవడం ఒక్క శాఖ బాధ్యత కాదు. వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, ఆరోగ్యం, పర్యావరణం, విపత్తు నిర్వహణ, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. దేశమంతటికీ ఒకే విధానం సరిపోదు. రాజస్థాన్‌కు అవసరమైన ప్రణాళిక కేరళకు సరిపోదు, ఈశాన్య రాష్ట్రాల అవసరాలు దక్కన్ పీఠభూమి పరిస్థితులతో పోల్చలేం. ప్రతి రాష్ట్రం తన భౌగోళిక పరిస్థితులు, నీటి లభ్యత, పంటల స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలి. ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అంతే కీలకం. పరిశ్రమలు నీటి పునర్వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పొదుపు చేసే సాంకేతికతలను ప్రోత్సహించాలి. బ్యాంకులు, బీమా సంస్థలు వాతావరణ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు, చిన్న వ్యాపారులకు రక్షణ కల్పించే కొత్త పథకాలను రూపొందించాలి. విద్యాసంస్థలు విద్యార్థుల్లో నీటి సంరక్షణ, పర్యావరణ బాధ్యతను పెంపొందించాలి. ప్రతి కుటుంబం నీటి పొదుపు, విద్యుత్ ఆదా, మొక్కల పెంపకాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. ఎల్‌నినోను మనం ఆపలేం. ఎందుకంటే అది ప్రకృతి వ్యవస్థలో భాగం. కానీ దాని ప్రభావాన్ని జాతీయ సంక్షోభంగా మారకుండా నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది. శాస్త్రీయ ఆలోచన, దూరదృష్టి గల పాలన, ప్రకృతి వనరుల వివేక వంతమైన వినియోగం, ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కలిసి నడిస్తే ఎల్‌నినో ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఎల్‌నినోను సాధారణ వాతావరణ ఘటనగా కాకుండా దేశ భవిష్యత్తుకు ప్రకృతి వినిపిస్తున్న హెచ్చరికగా గుర్తించినప్పుడే నిజమైన మార్పుకు నాంది పలుకుతుంది. ●

# పట్టిసీమ నీటితో డెల్టాకు కొత్త ఊపిరి

రాజకీయ నేతలు ఓట్ల కోసం ఆలోచిస్తే రాజకీయ వేత్తలు ముందు చూపుతో భావితరాల కోసం ఆలోచిస్తారని నానుడి. రాజకీయ వేత్తలు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలే భవిష్యత్తులో ప్రజలకు ఉపయుక్తంగా వుంటుందని అనటానికి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఒక ఉదాహరణగా అని చెప్పవచ్చు. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆర్థిక లోటుతో పాటు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావటానికి చాలా సంవత్సరాలు పడుతుంది. కృష్ణానదికి ఎగువన కర్ణాటక, తెలంగాణలో నిర్మించిన ప్రాజెక్టుల వల్ల ప్రకాశం బ్యారేజీకి రానురాను నీటి ప్రవాహం తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో కృష్ణాడెల్టాలోని 13లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, లక్షల ప్రజలకు తాగు నీటిని ఇచ్చి కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో దక్షిణ భారతంలోతొలిగా నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టారు. గోదావరి జిల్లాలోని పట్టిసీమ గ్రామంలో గోదావరి నదీ వద్ద పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 1600 వందల కోట్లను కేటాయించారు. అప్పటి ప్రతిపక్షనేత ఇది పట్టిసీమ కాదు, వట్టిసీమ అని రాష్ట్ర అసెంబ్లీలో నానా రగడ చేశారు. ఈ పథకాన్ని మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఖరాకండీగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు జేబులు నింపటానికేనని

జి.సూర్యనారాయణ



ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్ని విమర్శలు చేసినా చంద్రబాబు పంతం పట్టి ఒక్క ఏడాదిలోనే పట్టి సీమ పథకం నిర్మాణం చేశారు. పోలవరం కుడి కాలువలో మిగిలిన వందల కిలో మీటర్ల ప్రాంతాన్ని తవ్వి ఇబ్రహీం పట్నం వద్ద కృష్ణానదిలో అనుసంధానం చేశారు. గోదావరికి వరద వచ్చే సమయంలో 24 పంపులతో రోజుకీ 8వేలు పైగా క్యూసెక్కులు నీటిని ఇది ఎత్తిపోస్తుంది. కృష్ణానదికి వరద ప్రవాహం లేని రోజులలో పట్టిసీమ నీటిని తోడి కృష్ణా డెల్టాలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవం పోస్తుంది. రైతులకు, ప్రజలకు ఉభయతారకంగా నిలిచింది. నేడు ఎల్‌నిన్ ప్రభావంతో నైరుతీ రుతుపవనాలు వచ్చినా నేటికీ పూర్తిస్థాయిలో వర్షాలు కురవలేదు. ఈనేపథ్యంలో కృష్ణా నదిలో నీటి ప్రవాహం లేదు. వరదలురాలేదు. ఈ నేప థ్యంలో పట్టి సీమ నీరే కృష్ణాడెల్టాలోని లక్షలాది ఎకరాల భూములకు, లక్షల ప్రజల తాగునీరుకు నేడు శరణ్యమైంది. ఎల్‌నిన్ ప్రభావంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలలో ఇప్పటికీ సరైన వర్షపాతం లేదు. ఈ తరుణంలో పట్టిసీమ పథకం లేకపోతే సాగు సరే తాగునీటికి ప్రజలు అల్లాడిపోయేవారు. ముందుచూపుతో, దార్శనికతతో పట్టిసీమను నిర్మించిన ముఖ్యమంత్రి చంద్రబాబును రైతులు, ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. పట్టిసీమను వ్యతిరేకించిన వారి నిర్ణయాలను జనం తూర్పార పడుతున్నారు. ప్రతి పథకాన్ని గుడ్డిగా విమర్శించటం అవివేకం. అవినీతి జరిగితే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. విపక్షాలు ప్రతిదాన్ని విమర్శించటం వల్ల ప్రజలలో చులకనై నవ్వులు పాలవ్వతారని పట్టిసీమ ఉదంతమే ప్రబల తార్కాణం. ●

# సముద్ర సంరక్షణే ఆర్థికాభివృద్ధికి మూలం

మన దేశం మూడు వైపులా సముద్రాలను ఆనుకుని ఉన్న దేశం. అయినప్పటికీ మన అభివృద్ధి చర్చల్లో సముద్రాలకు తగిన స్థానం దక్కలేదు. వ్యవసాయం, పరిశ్రమలు, రహదారులు, నగరాల గురించి ఎంతమాట్లాడామో, సముద్రాల గురించి అంతగా ఆలోచించలేదు. కానీప్రపంచం ఇప్పుడు మరో వాస్తవాన్ని గుర్తిస్తోంది. భూమిపై అవకాశాలు కుదుస్తున్న కొద్దీ భవిష్యత్తు విస్తరిస్తున్నది సముద్రాల్లోనే. సముద్రాలు కేవలం నీటి విస్తీర్ణాలు కావు. అవి వాణిజ్య మార్గాలు. ఆహార వనరులు, ఉపాధి ఆధారాలు, వ్యూహాత్మక ఆస్తులు, భారత విదేశీ వాణిజ్యంలో పరిమాణం పరంగా దాదాపు 95 శాతం, విలువ పరంగా సుమారు 70 శాతం సరకు రవాణా సముద్ర మార్గాల ద్వారానే సాగుతోంది. దేశానికి రెండు మిలియన్ చదరపు కిలోమీటర్లకు పైగా ప్రత్యేక ఆర్థిక మండలం, 7,500 కిలోమీటర్లకు పైగా తీర రేఖ ఉన్నాయి. మత్స్యరంగం నుంచి ఇంధన భద్రతవరకు, ఓడరేవుల నుంచి అంతర్జాతీయ వాణిజ్యం వరకు అనేక రంగాలు సముద్రాలపై ఆధారపడి ఉన్నాయి. అందుకే సముద్రాల ఆరోగ్యం దెబ్బతింటే నష్టపోయేది పర్యావరణం మాత్రమే కాదు. ఆర్థిక వ్యవస్థ కూడా. ప్రపంచం నేడు సముద్రాలను కాపాడాలని మాట్లాడటానికి కారణం వాటిపై పెరుగుతున్న ఒత్తిడే. అధిక మత్స్యవేట, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ మార్పులు సముద్ర జీవవైవిధ్యాన్ని క్రమంగా క్షీణింపజేస్తున్నాయి. సముద్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పగడపు దిబ్బలు తెల్లబడుతున్నాయి. అనేక చేపల జాతులు ఒత్తిడికి గురవుతున్నాయి. ఒకప్పుడు అంతులేని వనరులుగా కనిపించిన సముద్రాలు కూడా పరిమిత సామర్థ్యం కలిగిన పర్యావరణ వ్యవస్థలేనని ప్రపంచం ఆలస్యంగా గ్రహిస్తోంది. ఈ క్షీణత సముద్రాల్లోనేఆగిపోదు. దాని ప్రభావం ఆహార భద్రతపై పడుతుంది. ఉపాధిపై పడుతుంది. వాణిజ్యంపై పడుతుంది. చివరికి వాతావరణ స్థిరత్వంపైనా పడుతుంది. భారత్ కూడా ఈ సవాళ్లకు అతీతం కాదు. తీరప్రాంతాల్లో వేగంగా పెరుగుతున్న నగరీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్ కాలుష్యం, మడ అడవుల క్షీణత, కొన్ని ప్రాంతాల్లో అధిక మత్స్య వేట ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరోవైపు వాతావరణ మార్పుల కారణంగా సముద్ర మట్టం పెరుగుతోంది. తుఫానుల తీవ్రత అధికమవుతోంది. తీరప్రాంత ప్రజల జీవన విధానాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఒకప్పుడు

డి. జయరాం

ప్రకృతి వైపరీత్యాలుగా కనిపించిన అనేక సంఘటనలు ఇప్పుడు వాతావరణ సంక్షోభం తీవ్రతను గుర్తుచేస్తున్నాయి. అందుకే సముద్ర సంరక్షణను ఖర్చుగా కాదు, భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాల్సిన అవసరం ఉంది. సముద్రాలను కాపాడాలా? మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలా? అనే ప్రశ్నతరచూ వినిపిస్తుంది. కానీ ఈ రెండింటి మధ్యవిరోధం లేదు. సముద్ర జీవవైవిధ్యం క్షీణిస్తే మొదట దెబ్బతినేది మత్స్యకారుడే. చేపల నిల్వలు తగ్గితే ఆదాయంతగ్గుతుంది. పర్యావరణ వ్యవస్థ బలహీనపడితే జీవనోపాధి అస్థిరమవుతుంది. అందుకే సముద్ర సంరక్షణ మత్స్యకారులకు వ్యతి



రేకమైన విధానం కాదు, వారి భవిష్యత్తుకు రక్షణ కవచం. సముద్రాలను కాపాడటం అంటే మత్స్యకారుడి రేపటిని కాపాడటమే. ఈ వాస్తవాన్ని భారత మత్స్యరంగగణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ చేపల ఉత్పత్తిలో భారత్ దాదాపు 8శాతం వాటా కలిగి ఉంది. ఈరంగం ప్రత్యక్షంగా సుమారు 58 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు మూడు కోట్ల మంది జీవనోపాధి దీనిపైనే ఆధారపడి ఉంది. 2023-24లో చేపలు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా రూ.60 వేల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం లభించింది. ఈ సంఖ్యలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. సముద్రాల సంరక్షణ పర్యావరణ లక్ష్యం మాత్రమే కాదు. ఉపాధి, ఆదాయం, ఎగుమతులు, ఆహార భద్రతకు సంబంధించిన ఆర్థిక అవసరం కూడా. ఇదే నేపథ్యంలో ప్రపంచం మెరైన్ ప్రొటెక్టెడ్ ఏరియాస్ గురించి మాట్లాడుతోంది. సముద్రంలోని కొన్ని ప్రాంతాలను ప్రత్యేక రక్షణ కింద ఉంచి జీవవైవిధ్య పునరుద్ధరణకు అవకాశం కల్పించాలన్నదే దీని ఉద్దేశం. దీనిని కొందరు అభివృద్ధికి అడ్డంకిగా చూస్తారు. కానీ అసలు ప్రశ్న వేరే. నేడు కొంత నియంత్రణ విధించకపోతే రేపు సంరక్షించడానికి ఏమి మిగులుతుంది? ప్రకృతి వనరులవిషయంలో ప్రపంచం చేసిన తప్పులను సముద్రాల విషయంలో పునరావృతం చేయకూడదన్న ఆలోచనే ఈ విధానాలకుపునాది. అయితే ప్రపంచ లక్ష్యాలను యథాతథంగా అనుసరించడం భారత్‌కు సాధ్యం కాదు. 2030నాటికి భూమి, జలవనరులు, సముద్రాల్లో 30శాతం ప్రాంతాలను రక్షిత మండలాలుగా మార్చాలనే లక్ష్యం వెనుక ఉన్న ఉద్దేశం సమర్థనీయమే. కానీ అభివృద్ధి చెందుతున్న దేశాల సామాజిక, ఆర్థిక వాస్తవాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంరక్షణ పేరుతో స్థానిక సమాజాలను దూరం చేయడం కాదు. వారిని భాగస్వాములను చేయడం ముఖ్యం. సముద్రాలను కాపాడే పోరాటం మత్స్యకారులతో కలిసి సాగాలి తప్ప, వారిపై సాగకూడదు. ఈ చర్చలో తరచూ వినిపించే మరో పదం బ్లూ ఎకానమీ. దీనిని చాలామంది సముద్ర ఆర్థిక వ్యవస్థగా మాత్రమే అర్థం చేసుకుంటారు. కానీ దీని పరిధి మరింత విస్తృతమైనది. సముద్ర రవాణా, ఓడరేవులు, మత్స్యరంగం, తీర పర్యాటకం, సముద్ర జీవసాంకేతిక రంగాలు, సముద్ర గర్భ ఖనిజాలు, సముద్ర ఆధారిత పునరుత్పాదక ఇంధనం, లోతట్టు సముద్ర పరిశోధనలాంటివి ఇందులో భాగమే. సంక్షిప్తంగా చెప్పాలంటే భవిష్యత్తు ఆర్థికవృద్ధికి సముద్రాలను కొత్త సరిహద్దులుగా మార్చే అభివృద్ధి నమూనానే బ్లూ ఎకానమీ. భారత్ ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేస్తోంది. సాగర్‌మాల, దీప్ ఓషన్ మిషన్ వంటి కార్యక్రమాలు అందుకు నిదర్శనం. ప్రత్యేక ఆర్థిక మండలంలో అపార మత్స్య సంపద ఉంది. సముద్రగర్భంలో విలువైన ఖనిజాలున్నాయి. సముద్ర ఆధారిత ఇంధన రంగంలో కొత్త అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం. ఆరోగ్యకరమైన సముద్రాలు లేకుండా బ్లూఎకానమీ కేవలం నినాదంగానే మిగులుతుంది. సముద్ర పర్యావరణ వ్యవస్థలు క్షీణిస్తే ఈ అవకాశాలన్నీ కాగితాలకే పరిమిత మవుతాయి. అందుకే సముద్ర సంరక్షణ, ఆర్థికాభివృద్ధి మధ్య సంఘర్షణ ఉందనే భావనతప్పు. నిజానికి సంరక్షణ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. తక్షణ లాభాల కోసం సముద్ర సంపదను విచక్షణారహితంగా వినియోగించడం సులభం. కానీదీర్ఘకాలిక అభివృద్ధి కోసం దానిని సంరక్షించడమే వివేకం. నేడువిధించే పరిమితులు రేపటి అవకాశాలను కాపాడతాయి. ●




# ట్రంప్‌కు మరో షాక్!

## జన్మతః పౌరసత్వం రద్దు ఉత్తర్వులను నిలిపివేసిన ఫెడరల్ కోర్టు

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** అమెరికా గడ్డపై అడుగుపెట్టి బిడ్డకు జన్మనిస్తే చాలు... ఆ బిడ్డకు ఆటోమేటిక్‌గా అమెరికన్ పౌరసత్వం వచ్చేస్తుంది! పదేపదే ఈ నిబంధనపై విరుచుకుపడే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆ దేశ న్యాయస్థానం మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త ఉత్తర్వుల అమలును ఫెడరల్ కోర్టు గురువారం నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇప్పటికే ఒకసారి ఈ ప్రయత్నాన్ని తిరస్కరించినా, వెనక్కి తగ్గకుండా ట్రంప్ మరో రూపంలో తీసుకొచ్చిన ఉత్తర్వులకు మేరీల్యాండ్ ఫెడరల్ జడ్జ్ డెబోరా బోర్డ్‌మన్ బ్రేకులు వేశారు. అమెరికా పౌరులు లేదా గ్రీన్‌కార్డు హోల్డర్లు కాని విదేశీయులకు పుట్టే పిల్లలకు పౌరసత్వాన్ని ట్రంప్ గతంలోనే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇచ్చారు. అయితే జూన్ 30న అమెరికా సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వును తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణలో ఉన్న పౌరసత్వ నిబంధనలకు ఇది పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. అమెరికా భూభాగంలో జన్మించిన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా పౌరసత్వం లభిస్తుందని తేల్చిచెప్పడంతో ట్రంప్ తొలి ప్రయత్నం దారుణంగా విఫలమైంది.

**మళ్లీ పంతానికి పోయిన ట్రంప్.. 'బర్త్ టూరిజం'పై గురి**

సుప్రీంకోర్టు షాక్ ఇచ్చినప్పటికీ ట్రంప్ తన పంతాన్ని వీడలేదు. కొందరు మహిళలు కేవలం తమ పిల్లలకు అమెరికా పౌరసత్వం దక్కాలనే ఉద్దేశంతోనే ప్రసవ సమయానికి వీసాలపై ఇక్కడికి వస్తున్నారని, దీనినే 'బర్త్ టూరిజం' అంటారని ఆరోపిస్తూ గత నెల 6న మరోక కొత్త ఆదేశంపై సంతకం చేశారు. విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, మోసపూరిత మార్గాల్లో లేదా వ్యాపారాల ద్వారా పౌరసత్వం పొందాలని చూసేవారి పిల్లలకు, అలాగే 'శత్రు దేశాల పౌరులు'గా వర్గీకరించిన వారి పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరించేలా అందులో కఠిన నిబంధనలు చేర్చారు.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన హక్కుల సంఘాలు**

ట్రంప్ కొత్త ఆర్డర్ వెలువడగానే వలసదారుల హక్కుల కోసం పోరాడే 'కాసా' (సిఎఎస్ఎ), 'అసైలమ్ సీకర్ అడ్వకేసీ ప్రాజెక్ట్' వంటి సంస్థలు తక్షణమే కోర్టు తలుపులు తట్టాయి. పౌరసత్వ హక్కు కోల్పోయే ప్రమాదంలో పడిన చిన్నారుల తరఫున క్లాస్-యాక్షన్ పిటిషన్ దాఖలు చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ 'న భూతో న భవిష్యత్' తరహా ఆదేశాలను తక్షణమే నిలిపివేసి, పిల్లల హక్కులను కాపాడాలని జడ్జి డెబోరా బోర్డ్‌మన్‌ను కోరాయి. బాధితుల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, ట్రంప్ సర్కార్ నిర్ణయంపై స్టే విధిస్తూ ప్రాథమిక ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేశారు.

# డ్రైవింగ్ లైసెన్స్ జారీలో కొత్త మార్పులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** డ్రైవింగ్ చేసే వారికి కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి లైసెన్స్‌పై పాయింట్లు తగ్గించే విధానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. నిబంధనలు పదేపదే ఉల్లంఘిస్తే లైసెన్స్ సస్పెండ్ లేదా రద్దు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో సురక్షితంగా వాహనం నడిపే వారికి గుడ్ పాయింట్లు ఇచ్చి ప్రోత్సాహకాలు అందించనున్నారు. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం 66వ సియామ్ వార్షిక సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. ప్రతిపాదిత విధానంలో ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనకు డ్రైవింగ్ లైసెన్స్‌పై పాయింట్లు తగ్గుతాయని చెప్పారు. నిర్ణయించిన పరిమితి దాటితే లైసెన్స్‌ను ముందుగా సస్పెండ్ చేసి, ఆ తర్వాత రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మంచి పాయింట్లు సాధించే డ్రైవర్లకు బీమా సంస్థల నుంచి ప్రత్యేక ప్రయోజనాలు కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు గడ్కరీ చెప్పారు. వాహన రిజిస్ట్రేషన్‌కు కూడా ఇదే తరహా పాయింట్ల విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాల పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో బస్సు ప్రమాదాల్లో 3,855 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 81,780 మంది మరణించారని చెప్పారు. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల 14,466 మరణాలు నమోదయ్యాయని, హిట్ అండ్ రన్ ఘటనల్లో 34,030 మంది చనిపోయారని వివరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో ఫోన్ వాడటం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.

# భారత్, బెల్జియం వాణిజ్యం ఐదేళ్లలో రెట్టింపు

**- ఢిల్లీలో ప్రధాని మోడీతో బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ భేటీ - భాగస్వామ్యం బలోపేతానికి అధినేతల అంగీకారం - రక్షణ, వాణిజ్యంలో ద్వైపాక్షిక ఒప్పందాలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ గురువారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా తమ దేశాల మధ్య ఉన్న సమగ్ర సంబంధాలను సమీక్షించారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సెమీకండక్టర్లు, ఫిన్‌టెక్, కీలక ఖనిజాలు, ప్రజల మధ్య సంబంధాలు, విద్యాపరిశోధన సహకారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇద్దరు నేతలు చర్చలు జరిపారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, భారత్–బెల్జియం మధ్య ఉన్న సన్నిహిత, బహుముఖ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఇరుదేశాల ప్రధానమంత్రుల సమక్షంలో రక్షణ, పునరుత్పాదక ఇంధనం, నేరాల నియంత్రణ, దౌత్యపరమైన శిక్షణ వంటి రంగాలలో రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాలు కుదిరాయి. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతో పాటు, ఒక వ్యాపార వేదిక, పెట్టుబడుల వేదిక, కాన్సులర్ చర్చల యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధాని ముఖ్య కార్యదర్శి పికె మిశ్రా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) సిబి జార్జ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, గత త్రైమాసికంలో భారత్ 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని తెలిపారు. ప్రస్తుత సవాళ్లతో కూడిన ప్రపంచంలో ఈ పురోగతి ప్రపంచ దేశాలకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని, నూతన అవకాశాలను సృష్టిస్తోందని మోదీ పేర్కొన్నారు. భారత్– బెల్జియం ద్వైపాక్షిక సహకారం సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా రక్షణ వంటి కీలక రంగాలకూ విస్తరించిందని మోదీ అన్నారు. ఆధునిక రక్షణ పరికరాల తయారీలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని, జొరావర్ ట్యాంక్ వంటి వ్యవస్థల విషయంలోనూ సహకారం కొనసాగుతోందని తెలిపారు. ప్రపంచం ప్రస్తుతం తీవ్ర పరిణామాలు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని, ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అనిశ్చితి ప్రభావం కనిపిస్తోందన్నారు. ఇలాంటి సవాళ్ల మధ్యనూ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. భారత్, బెల్జియం దేశాలు సంభాషణ, దౌత్యంపైనే విశ్వాసం ఉంచుతున్నాయని ప్రధాని చెప్పారు. ఉక్రెయిన్ అయినా, పశ్చిమాసియా అయినా, అక్కడ



కొనసాగుతున్న ఘర్షణలకు వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు, విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థలు భారత్, బెల్జియం ఉమ్మడి ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో బెల్జియంకు ఉన్న సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి సామర్థ్యాలు పరస్పరపూరకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ రంగంలో ఇరు దేశాల సహకారానికి మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

# మెరుగైన టారిఫ్ రేటు ఇస్తేనే బిటిఎ

## వివరాలు వెల్లడిస్తాం: కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా పోటీ దేశాలకు అందిస్తున్న టారిఫ్ రేట్ల కంటే భారతీయ వస్తువులకు మెరుగైన సుంక రాయితీలు కల్పించిన తర్వాతే అమెరికాతో కుదుర్చుకోనున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం వివరాలను వెల్లడిస్తామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ గురువారం తెలిపారు. భారత్ ఇప్పటికే తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) అమలు చేస్తోందని గోయల్ చెప్పారు. ఈ ఒప్పందాల పరిధిలో ఉన్న దేశాల సంయుక్త స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) సుమారు 60 ట్రిలియన్ డాలర్లుగా ఉందని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో దాదాపు మూడింట రెండొంతుల భాగానికి భారత్‌కు ప్రాధాన్య మార్కెట్ లభిస్తోందన్నారు. కెనడా, మెక్సికో, చిలీ, మెర్కోసూర్, ఎస్‌ఏసీయూ, జీసీసీ, ఇజ్రాయెల్ తదితర దేశాలు, వాణిజ్య కూటములతో భారత్ త్వరలో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తోందని గోయల్ వెల్లడించారు. అలాగే ఆసియాన్, దక్షిణ కొరియా, జపాన్‌తో ఇప్పటికే ఉన్న వాణిజ్య ఒప్పందాలను సమీక్షించే ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ప్రపంచ వాణిజ్యంలో సుమారు 75 శాతం భాగానికి పోటీ దేశాల కంటే తక్కువ టారిఫ్ రేట్లతో భారత్‌కు మార్కెట్ ప్రాప్యత లభించే అవకాశం ఉందని వివరించారు. ఇప్పటికే బ్రిటన్, మారిషస్, ఒమన్, యూఏఈ, ఆస్ట్రేలియాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలను అమలు చేస్తోంది.

న్యూజిలాండ్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందం త్వరలో అమల్లోకి వస్తుంది. ఆ తర్వాత 27 దేశాల యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన ఎఫ్‌టీఏ కూడా అమల్లోకి వస్తుంది. అమెరికా మన పోటీ దేశాలతో పోలిస్తే భారతీయ వస్తువులకు ప్రాధాన్య టారిఫ్ రేటును అందించగలిగిన వెంటనే బీటీఏను ఖరారు చేసి తుది వివరాలను ప్రకటిస్తాం" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఎఫ్‌టీఏలపై వర్క్‌షాప్‌లో గోయల్ తెలిపారు. అమెరికా టారిఫ్‌లతో మళ్లీ చర్చలుభారత్, అమెరికా గత ఫిబ్రవరిలో వాణిజ్య ఒప్పందం తొలి దశకు సంబంధించిన చట్రాన్ని ఖరారు చేసినట్లు ప్రకటించాయి. అయితే అమెరికా టారిఫ్‌లలో మార్పులు రావడంతో ఇరు దేశాల మధ్య చర్చలు మళ్లీ కొనసాగుతున్నాయి. జూలై 24 నుంచి భారత్ సహా పలు దేశాలపై అమెరికా అదనంగా 10 శాతం టారిఫ్‌ను విధించింది.

దీంతో భారత్అమెరికా వాణిజ్య చర్చల్లో టారిఫ్ రేట్లు కీలక అంశంగా మారాయి. జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం కోసం సెప్టెంబర్ చివర్లో గోయల్ అమెరికాలోని మిల్వాకీ నగరాన్ని సందర్శించే అవకాశం ఉంది. అక్కడ అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో భారత్అమెరికా వాణిజ్య చర్చలు ప్రధాన అంశాల్లో ఒకటిగా ఉండే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు జరిగే జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. 2026లో జీ20 అధ్యక్ష బాధ్యతలను అమెరికా నిర్వహిస్తోంది. పోటీ దేశాల కంటే టారిఫ్ ప్రయోజనం అవసరంఅమెరికా మార్కెట్‌లో భారత్ శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, కంబోడియా, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలతో పోటీపడుతోందని గోయల్ తెలిపారు. ఈ దేశాలతో పోలిస్తే భారతీయ వస్తువులకు టారిఫ్ ప్రయోజనం లభిస్తే అమెరికా మార్కెట్‌లో అవి మరింత పోటీ సామర్థ్యాన్ని సాధిస్తాయని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ అమెరికాకు సుమారు 87 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది.



# న్యాయవిద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం నల్సార్ వర్సిటీదే!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** లా విద్యార్థులపై చర్యలు తీసుకునే చట్టబద్ధమైన అధికారం బీసీఐ (బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వారు విద్యార్థులు అని, వారంతా సంబంధిత యూనివర్సిటీలు, విద్యా సంస్థల పరిధిలోని వస్తారని వెల్లడించింది. ఇటీవల నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల అంశంలో చెలరేగిన వివాదంపై విచారణ సందర్భంగా కోర్టు తాజా సూచనలు చేసింది. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీలో 2026 లా గ్రాడ్యుయేట్ విద్యార్థుల స్నాతకోత్సవం జరగాల్సి ఉంది. దీనికి సీజేఐ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. అయితే, ఆయనను చీఫ్ గెస్టుగా రావడాన్ని విద్యార్థులు వ్యతిరేకించారు. దీంతో కార్యక్రమం రద్దైంది. ఆ తర్వాత బెంగళూరు లా విద్యార్థులు కూడా ఇలాగే చేశారు. అయితే, నల్సార్ విద్యార్థుల వైఖరిపై బీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విద్యార్థుల్ని ఎన్‌రోల్ చేయకూడదని లాయర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విద్యార్థులు, న్యాయ కోవిదుల నుంచి వ్యతిరేకత రావడంతో వెంటనే ఆ నిర్ణయాన్ని బీసీఐ వెనక్కు తీసుకుంది. అయితే, సీజేఐ రాకను అడ్డుకున్న లా విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి మోహన ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. విద్యార్థులపై చర్యలు తీసుకునే చట్టబద్ధమైన హక్కు బీసీఐకి లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్స్‌కు లేదని వివరించింది. వారు విద్యార్థులు అని, వారిపై చర్యలు తీసుకునే హక్కు సంబందిత యూనివర్సిటీలకే ఉంటుందని పేర్కొంది. ఒకవేళ వారు అడ్వకేట్లుగా ఎన్‌రోల్ అయితే, అప్పుడు వారిపై చర్యలు తీసుకునేందుకు బీసీఐకి హక్కు ఉంటుందని వెల్లడించింది.

# కేజ్రీవాల్ బి టీమ్‌గా మారిన సిజెపి!

## కాక్రోచ్ జనతాపార్టీ డెమొక్రటిక్ కొత్త పార్టీ ఆవిర్భావం..




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** నీట్ పేపర్ లీక్, విద్యార్థుల సమస్యలు కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటైంది. జంతర్ మంతర్ వద్ద ఉద్యమం చేసి ఏకంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించేలా చేసిన కాక్రోచ్ పార్టీలో విభేదాలు వచ్చాయి. సీజేపీపై ఆరోపణలు చేస్తూ మనీష్ బ్రహ్మభట్ కాక్రోచ్ జనతా పార్టీడెమొక్రటిక్ పేరుతో కొత్త వర్గాన్ని ఏర్పాటు చేశారు. కొత్త జాతీయ టీమ్‌లో ప్రతీ రాష్ట్రం నుంచి ఐదుగురు చొప్పున వాలంటీర్లు, నిరసనకారుల్ని చేర్చాలని తాము సూచించామని, కానీ సీజేపీ ఏకపక్షంగా వ్యవహరించిందని చెప్పారు. సీజేపీడెమొక్రటిక్ పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య నిర్ణయ ప్రక్రియకు ప్రాధాన్యం ఇస్తుందని బ్రహ్మభట్ చెప్పారు. జంతర్ మంతర్ ఉద్యమం సక్సెస్ అయిన తర్వాత సీజేపీ అమ్ముడుపోయిందని, రాజకీయంగా మారిందని బ్రహ్మభట్ ఆరోపించారు. ప్రస్తుతం అది టీమ్ కేజ్రీవాల్‌గా మారిందని దుయ్యబట్టారు. సీజేపీడెమొక్రటిక్ ఏర్పాటుకు, ఇటీవల సీజేపీ ప్రకటించిన కొత్త టీమ్ ఎంపిక కారణమని ఆయన చెప్పారు. కొత్త కమిటీ ఏర్పాటు చేసే సమయంలో ఒక్క వాలంటీర్‌ను కూడా సంప్రదించలేదని ఆరోపించారు. సీజేపీ కొత్త టీమ్‌లో 12 మందిలో 8 మంది ఆమ్ ఆద్మీ పార్టీ తో సంబంధం ఉన్న వారిని చేర్చారని ఆరోపించారు.

సీజేపీ టీమ్ కేజ్రీవాల్‌గా మారిందని దుయ్యబట్టారు. 8 మందితో పాటు ఒక మహిళా స్నేహితురాలిని, కాలేజీ స్నేహితుడిని కూడా టీమ్‌లో చేర్చారని ఆరోపించారు. కేజ్రీవాల్ ఆదేశాల మేరకే సీజేపీ పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీజేపీ టీమ్‌లో అధికార ప్రతినిధి తప్పా మరే మహిళ లేదని, ముస్లింలు, సిక్కుల్ని వాడుకుని అన్యాయం చేశారని, వారికి చోటు కల్పించలేదని అన్నారు. ఇది పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి ఉద్యమం అయినప్పటికీ, ఇందులో ఏ విద్యార్థినీ భాగస్వాములను చేయలేదని అన్నారు. సీజేపీనే పేపర్ లీక్ మాఫియాగా మారిపోయిందని ఆరోపించారు. ఉద్యమంలో శివసేన, ఆప్, సమాజ్‌వాదీ, ఆర్జేడీ, బీజేపీ, కాంగ్రెస్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పార్టీలకు చెందిన వారు ఉద్యమంలో పాల్గొన్నారని అయినప్పటికీ ఒక్కరికీ సీజేపీలో చోటుకల్పించలేదని అన్నారు. సీజేపీ కేవలం ఒకే పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించారు.

# ఇరాన్‌కు ఏదేశం సహకరించినా తీవ్ర ఆంక్షలు ఎదుర్కోనాల్సిందే

## అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు.

అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుందని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు.

అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించమని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు.



# స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టు షాక్

## ఇవిఎంలపై పిటిషన్ కొట్టివేత

**చెన్నై, సెప్టెంబరు 3:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేతఎంకే స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కొలత్తూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీప్యాట్ ధ్రువీకరణలో అవకతవకలు జరిగాయంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ పిటిషన్ అసలు విచారణకే అర్హమైనది కాదని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కొలత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన స్టాలిన్‌ను తమిళగ వెట్రి కళగం (టీవీకే) అభ్యర్థి వీఎస్ బాబు ఓడించారు. బాబుకు 82,997 ఓట్లు రాగా స్టాలిన్‌కు 74,202 ఓట్లు వచ్చాయి. దాంతో బాబు 8,795 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. స్టాలిన్ రెండో స్థానంలో నిలిచారు. మే 4న ఫలితాలు వెలువడగా మే 7నే 14 ఈవీఎంల బర్న్ మెమొరీ, మైక్రో కంట్రోలర్‌ను పరిశీలించాలన్నారు.

# పూరీ జగన్నాథునికి రూ.1912కోట్ల డిపాజిట్లు - 60వేల 821 ఎకరాల భూములు

**భువనేశ్వర్, సెప్టెంబరు 3:** పూరీ జగన్నాథ ఆలయ యాజమాన్య సంస్థ ఆలయ బ్యాంకు బ్యాలెన్స్‌కు సంబంధించిన వివరాలను అధికారికంగా వెల్లడించింది. అయోధ్య రామ్ మందిర విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకతను చాటుకునేందుకు జగన్నాథుని పేరిట బ్యాంకుల్లో రూ. 1,912 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆలయ నిధుల నిర్వహణ అత్యున్నత పారదర్శకతతో, క్రమబద్ధమైన ఆడిటింగ్, అకౌంటింగ్ పద్ధతుల ద్వారా జరుగుతోందని ఎస్‌జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరవింద కుమార్ పఢీ స్పష్టం చేశారు. భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు స్పష్టమైన జవాబుదారీతనం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి వివిధ మార్గాల ద్వారా ఆదాయం సమకూరుతోంది. భక్తులు సమర్పించే కానుకలు, విరాళాలు, ఆలయానికి చెందిన గనులు, క్వారీల ద్వారా వచ్చే ఆదాయం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ, భూముల లావాదేవీల ద్వారా లభించే ఆదాయంతో పాటు ప్రభుత్వ గ్రాంట్లు ప్రధాన వనరులుగా ఉన్నాయి. ఈ ఆదాయంలో కొంత భాగాన్ని కార్పస్ ఫండ్, ఫౌండేషన్ ఫండ్, టెంపుల్ ఫండ్ అనే మూడు విభాగాలలో ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా జమ చేస్తారు.

# సంక్షిప్త వార్తలు

## హార్ముజ్ దాటిన 40 వాణిజ్య నౌకలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ కీలకమైన హార్ముజ్ జలసంధి మీదుగా 40 వాణిజ్య నౌకలకు అమెరికా సైన్యం రక్షణ కల్పించింది. ఈ ఆపరేషన్ లో సుమారు 18 మిలియన్ బ్యారెళ్ల చమురును తరలిస్తున్న నౌకలు సురక్షితంగా జలసంధిని దాటినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధం వేళ ఒక రోజులో హార్ముజ్ మీదుగా ఇంత భారీ సంఖ్యలో నౌకలకు అమెరికా నౌకాదళం రక్షణ కల్పించడం ఇదే తొలిసారి.



## 86 టన్నుల బంగారాన్ని లండన్‌కు తరలించిన నెదర్లాండ్స్

**ఆమ్‌స్టర్‌డ్యామ్, సెప్టెంబరు 3:** నెదర్లాండ్స్ దేశం కొన్ని నెలలపాటు 86 టన్నుల బంగారాన్ని తరలించింది. బిలియన్ డాలర్ల విలువైన ఆ పసిడిని అమెరికా, కెనడ దేశాల నుంచి తీసుకొచ్చి లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో భద్రపరిచింది. ఈ విషయాన్ని డచ్ సెంట్రల్ బ్యాంక్ (డిఎన్‌బి) ధ్రువీకరించింది. అంతర్జాతీయంగా అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లండన్‌లో భద్రపరిస్తే.. సంక్షోభ సమయంలో దానిని సులభంగా ట్రేడ్ చేయడానికి వీలవుతుందని నెదర్లాండ్స్ కేంద్ర బ్యాంకు పేర్కొంది.



## సిఎం విజయ్‌ను కలిసిన టిఎంసి రెబల్‌ఎంపి సాయానిఘోష్

**చెన్నై, సెప్టెంబరు 3:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను బెంగాల్ నటి, తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు ఎంపీ సయానీ ఘోష్ కలిశారు. చెన్నై సచివాలయంలో విజయ్‌ను కలిసి రాష్ట్ర సుపరిపాలనను, దార్శనికతను ప్రశంసించారు. అనంతరం విజయ్‌తో సయానీ ముఖ్యమంత్రితో సమావేశమైన అనంతరం సయోని ఘోష్ మాట్లాడుతూ విజయ్ పశ్చిమ బెంగాల్ గురించి ఆప్యాయంగా మాట్లాడారని గొప్ప సంస్కృతి, సంప్రదాయాల పట్ల తన ప్రశంసలను వ్యక్తం చేశారని తెలిపారు.



## జల్‌బోర్డు కేసులో మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు ఊరట

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** ఆప్ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు భారీ ఊరట లభించింది. జల్ బోర్డు కేసులో అరెస్టైన ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచీకత్తు, ఇద్దరు సంతకాల హామీతో సత్యేంద్ర జైన్‌కు బెయిల్ లభించింది. పీసీ యాక్ట్ కింద స్పెషల్ జడ్జి సత్యేంద్ర జైన్‌కు బెయిల్ ఇస్తున్నట్లు ప్రకటించారు. సత్యేంద్ర జైన్ గతంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు.

## టిబెట్ నేపాల్ సరిహద్దుల్లో భూకంపం

**లాసా, సెప్టెంబరు 3:** టిబెట్‌లో గురువారం భూకంపం సంభవించింది. నేపాల్ సరిహద్దులో 5.0 తీవ్రతతో భూకంపం నమోదైంది. ఈ భూకంపం కారణంగా నేపాల్‌లోనే మరోసారి ప్రజల్లో ఆందోళన నెలకొంది. వరదలతో అతలాకుతలం అయిన నేపాల్ సరిహద్దులో మరోసారి అదే నేపాల్ సరిహద్దు ప్రాంతంలో.. టిబెట్ దేశంలో భూకంపం నమోదు కావడం ఆందోళనకు గురిచేసింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.46 గంటల సమయంలో, భూమికంపించి 14 కిలో మీటర్ల లోతున ఈ భూకంపం నమోదైనట్లు ఇండియాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది.



# అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందే పనులను పూర్తి చేయాలి

### ప్రాంగణాన్ని పరిశీలించిన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** ఈ నెల 7వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, నిర్మాణ పనులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. శాసన మండలి కార్యదర్శులు డా. నరసింహా చార్యులు, ఆర్. తిరుపతితో కలిసి అసెంబ్లీ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సెంట్రల్ హాల్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఛాంబర్‌తోపాటు ఇతర పనులను ఆయన క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బందికి గుత్తా సుఖేందర్ రెడ్డి పలు సూచనలు చేశారు. శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కావడానికి సమయం చాలా తక్కువగా ఉన్నందున పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతి పదికన చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, సభా సమావే శాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పనుల విషయంలో నిర్లక్ష్యం, జాప్యం సహించేది లేదని స్పష్టం చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి సమా వేశాల ప్రారంభానికి ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

# తెలంగాణలో పెరుగుతున్న జీఎస్టీ ఆదాయం

### హైదరాబాద్ నుంచే 91 శాతం వసూళ్లు
### 16.39 శాతం వృద్ధితో రూ.36,636 కోట్లు రాక

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో వాణిజ్య పన్నుల ఆదాయంలో వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో తెలంగాణ పరోక్ష పన్నుల ఆదాయం కూడా బలమైన వృద్ధిని నమోదు చేసింది. వాణిజ్య పన్నుల శాఖ అధికవర్గాలు వెల్లడించిన వివరాలు ప్రకారం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ, వ్యాట్ కలిపి రూ.36,636 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.31,477 కోట్లతో పోలిస్తే ఇది 16.39 శాతం అధికం. అంటే ఈ ఐదు నెలల్లో అదనంగా రూ.5,159 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఏప్రిల్ నుండి ఆగస్టు వరకూ రూ.17,414 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు జరగ్గా ఈ ఏడాది అదే సమయానికి దాని కంటే రూ.20,862 కోట్లకు పెరిగాయి. 19.80 శాతం వృద్ధితో రూ.3,448 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది. వ్యాట్ వసూళ్లు కూడా రూ.14,063 కోట్ల నుంచి రూ.15,774 కోట్లకు పెరిగి 12.16 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆగస్టులోనూ జీఎస్టీ వసూళ్లు రూ.3,641 కోట్ల నుంచి రూ.4,341 కోట్లకు పెరగగా, వ్యాట్ ఆదాయం రూ.2,712 కోట్ల నుంచి రూ.3,193 కోట్లకు చేరింది. జీఎస్టీ, వ్యాట్ కలిపి నెలవారీ ఆదాయం రూ.7,534 కోట్లకు చేరింది. కాగా వాణిజ్య పన్నుల ఆదాయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మొత్తం ఆదాయంలో హైదరాబాద్ నుంచే రూ.3,956 కోట్లు సమకూరాయి. రాష్ట్రంలో నమోదైన జీఎస్టీ పన్ను చెల్లింపుదారుల్లో సుమారు 69 శాతం మంది హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఆగస్టులో రాష్ట్ర మొత్తం జీఎస్టీ వసూళ్లలో నగరం ఏకంగా 91.1 శాతం వాటాను నమోదు చేసింది. హైదరాబాద్‌లో ఆగస్టు జీఎస్టీ వసూళ్లు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 20.53 శాతం పెరిగి రూ.3,956 కోట్లకు చేరాయి. తెలంగాణలో సుమారు 5.8 లక్షల మంది జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు నమోదై ఉన్నారు. వీరిలో దాదాపు 4 లక్షల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారు. హైదరాబాద్ నుంచి వస్తున్న ఆదాయం గణనీయంగా అధికంగా ఉండటానికి నగరంలో అధిక విలువ కలిగిన ఆర్థిక కార్యకలాపాలు కేంద్రీకృతమై ఉండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఒక్కో నమోదిత పన్ను చెల్లింపుదారుపై సగటు జీఎస్టీ వసూళ్లు సుమారు రూ.98,900గా ఉండగా, రాష్ట్ర సగటు రూ.74,845గా ఉంది.



# ఉత్పత్తి కన్నా ఉద్యోగుల భద్రతే ప్రధానం

### ప్రమాదరహిత సింగరేణి కోసం చర్యలు
### సింగరేణి సిఎండి డాక్టర్ ప్రకాష్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కన్నా ఉద్యోగుల భద్రతకే అధిక ప్రాధాన్యత ఇస్తామని సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. ప్రమాదరహిత సింగరేణి కోసం తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం జరిగిన 50వ త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏ విధంగా అమలు అవుతున్నాయనేదానిపై దృష్టిపెట్టి, జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, ప్రమాద రహిత మైనింగ్ కొరకు అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఇందులో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డాక్టర్ సగేష్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల రక్షణక సంబంధించిన విషయంలో సింగరేణి యాజమాన్యం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ప్రాణాపాయ ప్రమాదాల సంఖ్య బాగా తగ్గటం అభినందనీయమన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో సింగరేణి ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఒకే చోట బయోమెట్రిక్ విధానంలో హాజరును నమోదు చేసే పద్ధతిని వెంటనే అమలు చేయాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల రక్షణ పెంపుదలలో తగిన శిక్షణ ఇవ్వడానికి తాము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని వెల్లడించారు. కార్మిక సంఘాలు, వివిధ ఏరియాల నుంచి హాజరైన ప్రతినిధులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు, ఆరోగ్య వైద్య సేవలు పెంపుదలకు పలు సూచనలు చేశారు. తమ గనుల్లో గల పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది కొరతను తగ్గించాలని, ఆధునిక వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా తగిన శిక్షణ ఇప్పించాలని, నాణ్యమైన బూట్లు సరఫరా చేయాలని సూచించారు. గనుల్లో అవసరమైన సూపర్ వైజర్లు, సిబ్బంది, అధికారులను నియమించాలని, స్పేర్ పార్ట్ లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అంతకు ముందు ఇటీవలి ప్రమాదాలలో మృతి చెందిన కార్మికులకు సమావేశం సంతాపం తెలిపింది. అనంతరం గత ఏడాది త్రైపాక్షిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పైన చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎమ్. తిరుమల రావు, జనరల్ మేనేజర్ తాడబోయిన శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పడిపోయిన భూగర్భ జలాలు

### గతేడాదితో పోలిస్తే 2.09 మీటర్ల క్షీణత

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 2.09 మీటర్ల మేర క్షీణతచోటు చేసకుంది. రాష్ట్ర భూగర్భ జలాల శాఖ అగస్టు నెల నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలను కవర్ చేస్తూ ఏర్పాటు చేసిన 1,771 పీజోమీటర్ల ద్వారా నీటి మట్టాలను నమోదు చేశారు. దీని ప్రకారం, ఆగస్టు నెలలో రాష్ట్రంలో సగటు భూగర్భ జల మట్టం భూమి ఉపరితలం నుంచి 7.87 మీటర్ల లోతులో నమోదైంది. జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్ లో అత్యంత అనుకూలంగా 3.48 మీటర్ల లోతులోనే నీరు లభ్యమవుతుండగా, మల్కాజిగిరిలో అత్యంత లోతుగా 12.12 మీటర్ల వద్ద నీటి మట్టాలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 23 జిల్లాల్లో సగటు నీటి మట్టాలు 5 నుంచి 10 మీటర్ల లోతులో ఉండగా, మిగిలిన 10 జిల్లాల్లో 10 నుంచి 15 మీటర్ల లోతులో ఉన్నాయి. గత జూలైతో పోలిస్తే ఆగస్టు ద్వితీయార్థంలో రాష్ట్ర సగటు భూగర్భ జల మట్టాల్లో 1.61 మీటర్ల నికర పెరుగుదల నమోదైంది. మొత్తం 27 జిల్లాల్లో నీటి మట్టాలు మెరుగుపడగా, గద్వాలలో కనిష్టంగా 0.34 మీటర్లు, కామారెడ్డిలో గరిష్టంగా 4.65 మీటర్ల మేర నీటి మట్టం పైకి వచ్చింది. అదే సమయంలో ఆరు జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత లోతుకు పడిపోయాయి. వనపర్తిలో 0.06 మీటర్లు, నల్గొండలో అత్యధికంగా 0.82 మీటర్ల మేర తగ్గుదల కనిపించింది. అయితే, గతేడాది అగస్టులో ఇదే సమయంతో పోల్చి చూస్తే ప్రస్తుతం రాష్ట్ర సగటున 2.09 మీటర్ల మేర భూగర్భ జలాలు అడుగంటినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేవలం సిద్దిపేట, మెదక్ సహా మూడు జిల్లాల్లో మాత్రమే గతేడాది కంటే పెరుగుదల కనిపించగా, ఏకంగా 30 జిల్లాల్లో నీటి మట్టాలు పడిపోయాయి. ఇందులో కామారెడ్డిలో 0.12 మీటర్ల తగ్గుదల నమోదు కాగా, హైదరాబాద్ ఏకంగా 5.76 మీటర్ల మేర భూగర్భ జలాలు క్షీణించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# వికాసం దిశగా రైతుల పరుగులు

### రైతు బీమాతోపాటు, పంటల బీమాకు యత్నం
### 220.77 లక్షల ఎకరాలకు చేరిన స్థూల సాగుభూమి
### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు వికాసం దిశగా పరుగులు తీసేలా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్పష్టమైన హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు.



అధికారంలోకి వచ్చిన తొలి పంటకాలంలోనే ఆ హామీని అమలు చేసి 25.35 లక్షల మంది రైతులకు రూ. 20,616.89 కోట్లతో రుణమాఫీ చేశామని వివరించారు. రైతుల రుణం తీర్చాల్సిన గత బిఆర్ఎస్ ప్రభుత్వమే వారిపై వడ్డీ భారం పెంచేలా వ్యవహరించిందని విమర్శించారు. తాము కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతుభరోసా నిధులను పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకురూ.36 వేల కోట్ల రైతుభరోసా అందించినట్లు తెలిపారు. అలాగే 42.16 లక్షల మంది రైతులకు రైతు బీమాద్వారా రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. పంటల బీమాను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తమ ప్రభుత్వం హయంలో స్థూల సాగుభూమి 5 శాతం పెరిగి 220.77 లక్షల ఎకరాలకుచేరిందని వెల్లడించారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తి 236.87 లక్షల టన్నులకు పెరిగినట్లు అంచనా ఉందన్నారు. 2024 వడగండ్ల నష్టానికి రూ.95.39 కోట్లు, 2025లో వర్షాల నష్టానికి రూ.56.94 కోట్లు, మోంతా తుఫాన్‌కు రూ.255.76 కోట్లు పరిహారంగా అందించామని వివరించారు. కేంద్రం సేకరించకపోతే రాష్ట్రమే బాధ్యత తీసుకుని పప్పుధాన్యాలు, సోయాబీన్, పొద్దుతిరుగుడు తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపివేసిన19 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి రూ.917.30 కోట్లుమంజూరు చేయించామన్నారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు1.07 లక్షల ఎకరాలు పెరిగి 58.5 శాతం వృద్ధిసాధించిందన్నారు. తాము తెచ్చిన ఎరువుల యాప్ దేశానికే మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. ప్రభుత్వ పనితీరును మెచ్చి కేంద్రం ప్రోత్సహకాలు ఇస్తోందన్నారు.

# సాహితీ కృషికి 'తెలుగు' నీరాజనం

### 10 మంది సాహితీవేత్తలకు సురవరం వర్సిటీ విశిష్ట పురస్కారాల ప్రదానం



సాహితీ పురస్కార గ్రహీతలతో సిధారెడ్డి, నిత్యానందరావు, హనుమంతరావు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ప్రతీ సాహిత్యకారుడు తన ప్రతిభ కృషితో చేస్తున్న అశేషమైన తన సాహిత్య ప్రయాణంలో లభించే పురస్కారం కలకాలం కీర్తివంతంగా వెలుగుతుం దని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా. నందిని సిధారెడ్డి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధ పురస్కారాల పేరిట వందకుపైగా పురస్కారాలు అందిస్తూ ఆయా ప్రక్రియల్లో నిష్ణాతులను ప్రోత్సహించడం హర్షదాయకమన్నారు. అయితే పురస్కారాల ఎంపికలో విజేతలు కానివారు నిరుత్సాహకపడక, నిందలు వేయకుండా హుందాతనంతో వ్యవ హరించాలని, మరోసారైనా పురస్కారం తప్పక వరిస్తుందన్న సద్భావనతో మెలగాలని హితవు పలికారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం విస్తరణ సేవావిభాగం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన గురువారం సాయంత్రం 2024 సాహితీ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. నందిని సిధారెడ్డి వివిధ సాహితీ ప్రక్రియల్లో విశేష కృషిచేసి ఎంపికైన 10మంది రచయితలు, కవులను ఘనంగా శాలువాతో సత్కరించి పురస్కారం, జ్ఞాపిక, నగదు బహుమతులను ప్రదానం చేసి పురస్కార గ్రహీతలు ఎంపిక కాబడ్డ ప్రక్రియలు, వాటి విశిష్టత, రచనలను విశేషిస్తూ ఒకొక్కరికి పేరుపేరునా శుభాభినందనలు తెలిపి మాట్లాడారు. సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నట్లు ప్రతీ పురస్కార గ్రహీత చరిత్ర తమదంటూ ప్రత్యేకస్థానం లిఖించుకున్నట్లేనని ప్రశంసించారు. ముందుగా స్వాగతోపన్యాసంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సాహిత్యరంగానికి విశేష సేవలు అందిస్తున్న తెలుగు రచయితలను పారదర్శకంగా గుర్తించి ప్రోత్సహించడమే తెలుగు విశ్వవిద్యాలయ ఉద్దేశమని చెప్పారు.

ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో తెలుగు సాహిత్య చరిత్రలో వర్తమాన అధ్యాయం నందిని సిధారెడ్డి అని, ఆయన జీవప్రదమైన భాషలో అందించిన సాహిత్యం అందరినీ ఆలోచింప జేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురస్కారాలను అందు కున్న సాహితీమూర్తులను ఎంతగానో అభినందించి వారిని సభకు పరిచయం చేశారు. వివిధ ప్రక్రియల్లో సాహితీ పురస్కారాలు అందుకున్న వారిలో శ్రీమద్రామాయణం పద్యకవిత శశికిరణ్ కొమండూరి; రెప్పవాలని రాత్రి వచన కవిత వంశీకృష్ణ; భాగవత కల్పద్రుమము బాలసాహిత్యం విశ్వనాథ శోభనాద్రి; లేంబాళవాటిక కథలు కథ/కథానిక పిన్నంశెట్టి కిషన్; జక్కులు నవల మంథని శంకర్; గమ్య స్థానాలవైపు నాటకం గోపి సత్యప్రకాష్; అట్లాస్‌ష్రగ్డ్ అనువాదం రెంటాల శ్రీవెంకటేశ్వర రావు; తెలంగాణ బిసి వాద సాహిత్యం సాహిత్య విమర్శ అట్టెం దత్తయ్య; కాకతీయుల శాసనాలలో ఛందోవైవిధ్యం వచనరచన లగడపాటి సంగయ్య; ఊహలపల్లకి రచయిత్ర ఉత్తమ గ్రంథం సావిత్రి కోవూరిలు ఉన్నారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందనలో తమ ప్రతిభను గురించి సత్కరించినందుకు తెలుగు విశ్వవిద్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ డిటొనేటర్ల కలకలం

### బొల్లారంలో మిలటరీ ఫైరింగ్ రేంజ్ సమీపంలో
### రక్షణ శాఖతో సంబంధం లేదు, ప్రైవేటు వెంచర్‌లో లభించాయి : పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** నగర శివార్లలోని బొల్లారం మిలటరీ ఫైరింగ్ రేంజ్ సమీపంలో ఎలక్ట్రానిక్ డిటోనెటర్లు పెద్ద సంఖ్య లో వెలుగు చూడడం సంచలనం రేపింది. ఐదు రోజుల క్రితం ఇదే ప్రాంతంలోని మద్రాస్ రిజ్‌మెంట్ ఆయుధ గోదాము నుంచి తుపాకులు, మందుగుండు సామాగ్రి చోరీ అవడం, దీనిపై పోలీసు, మిలటరీ అధికారుల విచారణ ఇంకా ఓ కొలిక్కిరాక ముందే ఇదే ప్రాంతంలో ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు లభించడం కలకలం రేపింది. మిలటరీ ఆయుధాల చోరీకి సంబంధించి పోలీసులు చుట్టు పక్కన ప్రాంతంలో గాలింపు జరుపుతుం డగా సమీపంలోని ప్రైవేటు స్థలంలో 160 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు లభ్యమయ్యాయి. ఈ డిటోనేటర్లు చోరీ అయిన మిలటరీ మందుగుండు సా మాగ్రికి సంబంధించినవేనని వార్తలు రాగా దీనిపై మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ వివరణ ఇచ్చారు. ఈ డిటోనెటర్లతో చోరీ అయిన మిలటరీ మం దుగుండు సామాగ్రికి సంబంధం లేదని, ఇవి ప్రైవేటు వెంచర్‌లో లభించాయని, వీటిని వెంచర్‌ను అభి వృద్ధి చేసిన వారు బండరాళ్లను పగుల గొట్టేందుకు వాడినట్లుగా ఆయన తెలిపారు. ఇవి లభ్యమై నాలుగు రోజులవుతుందని ఆయన తెలిపారు. అయినప్పటికీ ఎలాక్ట్రానిక్ డిటోనెటర్ల ను ఎక్కడపడితే అక్కడ నిర్లక్ష్యంగా పారవేయడం సరైంది కాదని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం వుందని ఆయన తెలిపారు. దీనికి కా రకులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా మిలటరీ తుపాకులు, మందుగుండు సామాగ్రి చోరీపై విచారణ సాగుతోంద ని, దీనికి సంబంధించి ఎలాంటి పురోగతి వున్నా వెల్లడిస్తామని డిసిపి తెలిపారు.

# సింగరేణి జిడికె ఒసి సరికొత్త రికార్డు

### ఒకే రోజులో 13,024 టన్నుల బొగ్గు రవాణా

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌కు చెందిన రామగుండం ఏరియా1 పరిధిలోని జిడికె ఓసీ5 గని రికార్డు సృష్టించింది. ఈ గనిలో తీసిన బొగ్గు రవాణా చేయడంలో దీన్ని సాధించింది. ఒకే రోజులో నిర్దేశించిన లక్ష్యాన్ని మించి భారీ స్థాయిలో బొగ్గును డిస్పాచ్ చేసి 146 శాతం లక్ష్య సాధనను నమోదు చేసింది. జిడికె ఓసీ5 గనికి 8,907 టన్నుల బొగ్గు డిస్పాచ్ లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి ఈ నెల 2న ఏకంగా 13,024 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేశారు. ఈ ఘనత సాధించడంలో సూపర్‌వైజర్లు, కార్మికులు, అధికారులు కీలకంగా పనిచేయడంతో ఇది సాధ్యమైందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ తెలిపారు.

# రాష్ట్రంలో డిజిటల్ వ్యవసాయ సర్వే

### 1.93 కోట్ల వ్యవసాయ క్షేత్రాల చిత్రాలు నిక్షిప్తం

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ చేపట్టిన డిజిటల్ పంట నమోదు కార్యక్రమం రాష్ట్రంలోనే మొట్టమొదటిది కానుంది. ఈ డిజిటల్ సర్వే తెలంగాణలోని 10,622 రెవెన్యూ గ్రామాలను కవర్ చేయడమే కాకుండా, తొలిసారిగా 1.93 కోట్ల వ్యవసాయ క్షేత్రాల ఫోటోలను కూడా తీయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అయితే రాష్ట్రంలో మొత్తం 1,93,25,309 వ్యవసాయ క్షేత్రాలకు గాను కేవలం 2,600 మంది వ్యవసాయ విస్తరణ అధికారులతో (ఏఈఓలు) ఈ పని సాధ్యం కాదని భావిస్తోంది. ఒక్కో అధికారికి ఒక క్లస్టర్‌గా ఏర్పడే 5 వేల వ్యవసాయ క్షేత్రాలను కవర్ చేసే బాధ్యత అప్పగించినప్పటికీ, ఇది అంత సులభం కాదనే అభిప్రాయం అధికారవర్గాల్లో ఉంది. ఈ నేపథ్యంలో ఏఈఓలకు అనుబంధంగా ఉన్న సుమారు 10 వేల మంది వాలంటీర్లను రంగంలోకి దించింది. ఇందు నిమిత్తం ప్రతి రెవెన్యూ గ్రామం నుండి కనీసం ఒక వాలంటీర్‌కు, వారు యాప్ ఉపయోగించి తీసే ప్రతి వ్యవసాయ క్షేత్రం ఫోటోకు రూ.7 చెల్లిస్తారు. ఈ ఫోటోలు ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన రికార్డులలో భాగంగా మారతాయి. భారత ప్రభుత్వపు అగ్రి స్టాక్ డిజిటల్ వ్యవసాయ భూమి, పంట సమాచార మౌలిక సదుపాయాలలో భాగమైన ఈ ప్రక్రియ, వ్యవసాయ పరిపాలనను క్రమబద్ధీకరించడం, సేవలను మెరుగుపరచడం, రైతులకు ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మరోపక్క తెలంగాణ ప్రభుత్వం కూడా రైతులు పండిస్తున్న వివిధ పంటల డేటాను నమోదు చేస్తోంది. ఈ ప్రక్రియ సమయంలో రైతులు తమ పంట డేటాను నమోదు చేసుకోవడంతోనే సీజన్ చివరిలో కొనుగోళ్ల ముడిపడి ఉంటాయని తెలిపింది. సర్వే మరియు పంట నమోదును ఫోన్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నందున ఈ యాప్ ఫోన్ సిగ్నల్ లేనప్పుడు కూడా పనిచేస్తుంది. ఈ యాప్, నమోదైన డేటాను భూ సర్వే రికార్డులతో అనుసంధానించి, దానికి జియో రిఫరెన్స్ చేస్తుందని అధికార్లు తెలిపారు.

# యూరియా బుకింగ్ కోసం కొత్త యాప్

### అందుబాటులోకి వచ్చిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతులకు యరియా తదితర ఎరువుల బుకింగ్ కోసం కొత్త యాప్ అందుబాటులోకి వచ్చింది. గురువారం నుండి ఈ యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు ప్రారంభమైంది. గతంలో యూరియా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర సర్కార్ ఫెర్టిలైజర్ బుకింగ్ పేరుతో ఒక యాప్‌ను ప్రవేశపెట్టింది. తొలుత కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టగా, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్ యాప్) పేరుతో కొత్త యాప్ తీసుకొచ్చింది. ఇప్పటినుంచి ఈ యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 1వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఫెర్టిలైజర్ యాప్‌ను అమలు చేస్తోంది. ఈ యాప్ ద్వారా ఎరువులు వంటివాటిని రైతులు కొనుగోలు చేశారు. అయితే దేశ వ్యాప్తంగా కేంద్రం తీసుకొచ్చిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫెర్డిలైజర్ యాప్‌స్థానంలో అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ఈ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో మొబైల్ నెంబర్, ఆధార్, పట్టాదారు పాస్ బుక్ వివరాలతో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. సాగు విస్తీర్ణం, పంటల తదితర వివరాలు అందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. తదుపరి ఎంత పరిమాణంలో ఎరువులు కావాలనేది ఎంచుకుంటే, అనంతరం మీ సమీపంలోని ఎరువుల డీలర్ల సమాచారం, క్యూఆర్ కోడ్ వస్తుంది. తదుపరి డీలర్ దగ్గరికి వెళ్లి క్యూఆర్ కోడ్ చూపించి ఎరువులు తీసుకోవాల్సి ఉంటుంది. కాగా పట్టాదారు పాస్ బుక్, ఫార్మర్ ఐడీ లేనివారు ఆధార్ నెంబర్‌తో లాగిన్ అయ్యి ఎరువులు బుక్ చేసుకోవచ్చు. ముందుగా ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేయాలి. ఈ ఆప్షన్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవచ్చు. రెవెన్యూ రికార్డులు అప్డేట్ కానప్పుడు, చట్టబద్దమైన భూమి వారసులు కానప్పుడు ఈ విధానంలో ఎరువులు బుకింగ్ చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ చెబుతోంది. ఈ కొత్త యాప్‌పై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అధికారుల లడాయి వల్లే తుపాకుల గల్లంతు?

### కంటోన్మెంట్‌లో మిలటరీ ఆయుధాల చోరీలో బిగ్ ట్విస్ట్
### ఆయుధాల ఆచూకీపై కీలక ఆధారాలు లభ్యం?

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సికిందరఆబాద్ కంటోన్మెంట్‌లో గల మద్రాస్ రిజ్‌మెంట్ ఆయుధ గోదాము నుంచి చోరీ అయిన ఆ యుధాల ఉదంతంలో కొత్త ట్విస్ట్ వెలుగు చూసింది. మద్రాస్ రిజ్‌మెంట్‌లోని కొందరు అధికారుల మధ్య నెలకొన్న వివాదం కారణంగానే ఆ యుధాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పోలీసులకు బలమైన ఆధారాలు లభించినట్లు తెలిసింది. దొంగిలించబడ్డ ఆయుధాలకు సంబంధించి పోలీసులకు కీలక సమాచారం లభ్యమైనట్లు తెలిసింది. ఆయుధాలను దొంగిలించిన వారిలో కొందరు పోలీసుల అదుపులో వున్న ట్లు సమాచారం. దీనికి సంబంధించిన మిస్టరీ రెండు రోజుల్లో వీడే అవకాశాలు వున్నాయని తెలసింది.

రక్షణ శాఖలో దక్షిణాది రాష్ట్రాలలో కీలకమైన సికిందరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో మద్రాస్ రిజ్‌మెంట్‌కు సంబంధించిన ఆయుధ గోదాము నుంచి నాలుగు ఎకె 47, ఒక ఇన్సాస్ తుపాకి, ఆరు పిస్టళ్లు, బైనాక్యులర్లు, మరికొంత మందుగుండు సామాగ్రి చోరీ అవడంపై పోలీసుల వి చారణ తుదిదశకు చేరుకుంది. ఇదే సమయంలో రక్షణ శాఖ విచారణ కూడా వేగంగా సాగుతోంది. గత ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఆయుధాల చోరీపై సోమవారం మధ్యాహ్నం మద్రాస్ రిజ్‌మెంట్‌కు చెందిన అధికారులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై పోలీ సులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టడడం విదితమే. ఒక పథకం ప్రకారం గుర్తుతెలియని దుండగులు ఆయు ధాలు భద్రపరిచే గోదాము సమీపంలో గల సిసి కెమెరాలను పనిచేయకుండా చేసి తుపాకులను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకోసం అధునాతన ఫ్రీక్వెన్సీ గల జామర్ వాడి వుంటారని అనుమానిస్తున్న పోలీసులు చోరీకి వచ్చిన వారు టెక్నాలజిలో మంచి పట్టువున్న వారుగా నిర్ధారణకు వచ్చారు. అ త్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ప్రాంతంలో మిలటరీకి చెందిన ఆయుధాలను ఎందుకు చోరీ చేశారనే దానిపై పోలీసులు భిన్న కోణాల్లో విచారించగా ఇందులో అనేక అనుమానాలు వెలుగు చూశాయి. నిన్నమొన్నటి వరకు ఐఎస్ఐ ఉగ్రవాదులు, మావోయిస్టులకు ఈ తరహా ఆయు ధాల అవసరం వుండేవి. ఇప్పుడు మావోయిస్టుల ఉనికి లేకుండా పోగా ఉగ్రవాదుల హల్‌చల్ చాలావరకు తగ్గింది.

ఈ నేపథ్యంలో ఎకె 47, ఇన్సాస్ తుపాకులను దుండగులు ఎందుకు దొంగిలించారు...? వీటిని వారు ఎవరికి అమ్ముతారు...? లేదా ఇస్తారు...? అనేది పోలీసులతో పా టు రక్షణ శాఖ అధికారులకు కూడా అంతు చిక్కడంలేదు. మావోయిస్టుల ఉనికి వున్నపుడు ఇవి దొంగిలించబడి వుంటే వారికి వీటిని చేరవేసే అవకాశం వుందని పోలీసులు భావిస్తున్నారు. చోరీ అయిన ఆయుధాలలో పిస్టళ్లు మాత్రం అసాంఘీక శక్తులకు ఉపయోగపడే వీలుండడం గమ నార్హం. ఈ క్రమంలోనే మిలటరీ ఆయుధాల చోరీపై భిన్న కోణాల్లో విచారించిన పోలీసులకు ఇక్కడ కొందరు రక్షణ శాఖ అధికారుల మధ్య గొడ వలు వున్నట్లు గుర్తించారని తెలిసింది. ఉన్నతస్థాయిలో వుండే కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో వుండే వారిని వేధించడం, కక్షగట్టినట్లుగా వ వ్యవహరించడం వంటివి చేసేవారని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే కొందరు వ్యక్తులు ఆయుధాలను దొంగిలించి ఇదే ప్రా ంతంలో ఎక్కడైనా పడవేసి వుంటారని, లేదా దాచి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పనిచేసే కొంద రు మిలటరీ అధికారులను పోలీసులు విచారించి కీలక ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. ఈ ఆధారాలతో చోరీకి గురైన ఆయుధాలు ఇదే ప్రా ంతంలో దాచివుంచినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఆయుధాలు దాచివుంచిన ప్రాంతం కోసం పోలీసులు మిలటరీ అధికా రులతో కలిసి గాలిస్తున్నారు. మిలటరీ అధికారుల లడాయిపై పోలీసులు రక్షణ శాఖకు లేఖ రాయనున్నట్లు సమా చారం.

# దేశవ్యాప్తంగా 13.37 కోట్ల ఓట్లు తొలగింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ద్వారా దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు, గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సర్ అంశానికి సంబంధించి ఇప్పటివరకు వెల్లడైన డేటా ప్రకారం దేశవ్యాప్తంగా 13.37 కోట్ల ఓట్లను ఈసీఐ తొలగించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అన్నిటోట్లా కలిపి 13 కోట్ల మంది పేర్లను ఓటర్ జాబితానుంచి ఈసీఐ తొలగించింది. ఇది మొత్తం 14.1 శాతం ఓట్లకు సమానం. మొదట బీహార్‌లో ప్రారంభమైన సర్ ప్రక్రియ ఇప్పటివరకు మూడు దశల్లో కొనసాగింది. మహారాష్ట్రలో అత్యధికంగా 2.07 కోట్ల ఓట్లను తొలగించింది. ఆ తర్వాత కర్ణాటకలో 1.08 కోట్ల ఓట్లు తొలగిపోయాయి. ఆ తర్వాత ఎక్కువ ఓట్లు తొలగిపోయిన మూడో రాష్ట్రం తెలంగాణ. ఇక్కడ ఏకంగా 73.39 లక్షల ఓట్లు తొలగిపోయాయి. ఓటర్ల శాతం పరంగా చూస్తే ఢిల్లీలో అత్యధికంగా 32.8 శాతం ఓట్లు తొలగిపోయాయి. ఢిల్లీలో 47.57 లక్షల ఓట్లు, తర్వాత ఏపీలో 44.90 లక్షల ఓట్లు తొలగిపోయాయి. ఇది తుది జాబితా కాదు. ముసాయిదా మాత్రమే. ప్రస్తుతం ఈ జాబితాలో ఓట్లు గల్లంతైన వారు తగిన డాక్యుమెంట్లతో సంబంధిత అధికారులను సంప్రదించాలి. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులైన వారి పేరును ఓటర్ల జాబితాలో చేరుస్తారు.




# కొంపల్లిలో చెన్నై షాపింగ్‌మాల్ 4వ బిగ్గెస్ట్ సేల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు3:** చెన్నై షాపింగ్ మాల్ 4 వ బిగెస్ట్ సేల్ ఎగ్జిబిషన్ ను కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెబ్బా పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగానటి హెబా పటేల్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 3 నుండి వరకు జరగనున్న ఈ ఎగ్జిబిషన్‌లో ఎన్ని రకాల విలువైన వస్త్రాలను డిస్కౌంట్ రూపంలో అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నామని తెలిపారు. చెన్నై షాపింగ్ మాల్ డైరెక్టర్ కృష్ణ రావు మాట్లాడుతూ నగరంలో ఏది 4 వ ఎగ్జిబిషన్ అని, రేవు ఆర్‌సి పురంలో మరో చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తామని తెలిపారు. షోరూం వరకూ వెళ్ళడానికి ఇబ్బంది పడే వారికోసం వారుండే దగ్గరే తక్కువ ధరలకు నాణ్యమైన బట్టలు అందుబాటులో ఉండేందుకు, ఈ కార్యక్రమం చేపట్టామని ఈ ఎగ్జిబిషన్ 10 రోజులు ఉంటుందని, దగ్గరలో ఉండే ప్రతి ఒక్కరు చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్‌ని సందర్శించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మంత్రిగా తనకు అధికారాలు లేకుండా చేశారు

## మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీకి కొండా సురేఖ రాసిన లేఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు3:** మంత్రిగా తనకు అధికారాలు లేకుండా చేశారని ఆమె చేసిన వ్యాఖ్యలు పెను సంచలనంగా మారాయి. తన శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలను తనకు తెలియకుండానే తీసుకున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కొండా సురేఖ లేఖ రాశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి రాసిన లేఖలను ఆమె మీడియాకు విడుదల చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ లేఖలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, పార్టీలోని కొందరు నేతలపై ఆమె పలు కీలక ఆరోపణలు చేశారు. తాను బీసీ మహిళా మంత్రిగా రాజకీయంగా, పరిపాలనాపరంగా అణచివేతకు గురవుతున్నానని కొండా సురేఖ పేర్కొన్నారు. మంత్రిగా ఉండాల్సిన నిర్ణయాధికారం, స్వతంత్ర పాత్ర క్రమంగా తగ్గిపోయాయని కొండా సురేఖ ఆరోపించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నేరుగా ఆదేశాలు వస్తున్నాయని.. తనను సంప్రదించకుండానే శాఖలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటున్నారని లేఖలో తెలిపారు.

## కమర్షియల్ పైలట్‌గా వీర్‌చక్ర గ్రహీత అభినందన్ వర్ధమాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: అంతులేని ధైర్య సాహసాలతో భారత యుద్ధ విమానాన్ని నడిపి పాక్ ఫైటర్ జెట్‌ను కూల్చిన భారత పైలట్ అభినందన్ వర్ధమాన్ ఇపుడు కమర్షియల్ పైలట్‌గా సేవలంది స్తున్నాడు.




ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) లో పైలట్‌గా సేవలందించిన గ్రూప్ కెప్టెన్, వీర్ చక్ర అవార్డు గ్రహీత అభినందన్ వర్ధమాన్ ఇప్పుడు భారత వైమానిక దళానికి గుడ్‌బై చెప్పేశాడు. అది కూడా ముందస్తు రిటైర్మెంట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన కమర్షియల్ ఫ్లైట్ పైలట్‌గా చేరారు. గోవాకు చెందిన ఎఫ్‌ఎల్‌వై91 అనే విమానయాన సంస్థలో ఆయన గత ఆగస్టులోనే విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన కమర్షియల్ విమానాలు నడిపే పైలట్‌గా పని చేస్తున్నారు. 2019లో కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదులు జరిపిన దాడి గురించి తెలిసిందే. ఫిబ్రవరి 14న జరిపిన దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించారు. దీనికి బదులుగా ఇండియా పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో ఉన్న ఉగ్రస్థావరాలపై దాడులకు దిగింది. దీంతో పాక్ కూడా భారత్‌పైకి దూసుకొచ్చింది. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు చెందిన ఎఫ్16 విమానం భారత్‌వైపు దూసుకురాగా పైలట్ అభినందన్ వర్ధమాన్ తన మిగ్21 బైసన్ అనే యుద్ధ విమానంతో ఎదురెళ్లాడు. పాక్ విమానాన్ని కూల్చివేశాడు. వెంటనే పాక్ మరో విమానం మిగ్21పై దాడి చేసింది. దీంతో వెంటనే పైలట్ అభినందన్ పారాచూట్ సాయంతో దూకేశాడు. ఈ సమయంలో అతడు పాకిస్థాన్‌లో దిగాల్సి వచ్చింది. దీంతో అతడిని గుర్తించిన పాకిస్తాన్ సైన్యం అదుపులోకి తీసుకుంది. 60 గంటలపాటు పాక్ తన ఆధీనంలోనే ఉంచుకుంది. దీంతో అభినందన్‌ను విడిచిపెట్టాలని పాక్‌పై ఇండియాతోపాటు అంతర్జాతీయ సమాజం ఒత్తిడి చేసింది. చివరకు పాకిస్థాన్ అభినందన్‌ను భారత్‌కు అప్పగించింది. అతడి ధైర్య సాహసాలను గుర్తించిన భారత ప్రభుత్వం అతడికి వీర్‌చక్ర అవార్డు ఇచ్చింది.

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మధ్యవర్తిత్వానికి భారత్ రెడీ

## ఇరు దేశాల మధ్య శాంతికే ప్రాధాన్యం

## కీవ్ వేదికగా కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



**కీవ్, సెప్టెంబరు 3:** రష్యా-ఉక్రెయిన్ మధ్య గత నాలుగున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటూనే ఉన్నాయి. అయితే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తుతం ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య శాంతిని నెల కొల్పేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. మధ్యవర్తిత్వం తో సహ ఇతర సహాయానికి కూడా భారత్ రెడీ అని తెలిపారు. ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి కుదరడమే ప్రాధాన్యం అని తెలిపారు. ఇరు దేశాల మధ్య చర్చలు, మధ్యవర్తిత్వం, దౌత్య పరమైన చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు కీవ్ పర్యటనలో భాగంగా అనేక అంశాలపై ఆయన ఉక్రెయిన్ అధికారులతో చర్చలు జరిపారు. ఈ మేరకు ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా నేతృత్వంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రోజుల్లో యుద్ధంతో ఏమీ రాదని, యుద్ధ భూమిలో సమస్యలు పరిష్కారం కావని భారత్ దృఢంగా విశ్వసిస్తోందని జై శంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య ఇలాగే యుద్ధం కొనసాగితే ప్రజల ప్రాణాలు, విధ్వంసం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఇక ఇటీవల కిర్గిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన షాంగై కో ఆపరేషన్ సదస్సు (ఎస్‌సిఒ)లో భారత ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ రష్యా- ఉక్రెయిన్ మధ్య నిరంతరాయంగా జరుగుతున్న యుద్ధానికి ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని సందేశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా జై శంకర్, ప్రధాని మోదీ మాటలను గుర్తు చేశారు. యుద్ధం వల్ల ప్రాణాలు పోవడం, విధ్వంసం తప్పితే ఏమీ మిగలదని స్పష్టం చేశారు. ఇక భారత్ విషయానికి వస్తే ఈ యుద్ధాన్ని ఆపేందుకు తాము ఎంతకైనా సిద్ధంగానే ఉంటామని, మధ్యవర్తిత్వం చేయడంతోపాటు ఇతర సాయానికి భారత్ రెడీగా ఉంటుందని జై శంకర్ పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్- రష్యా మధ్య దాడుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం దెబ్బతింటుందని తెలిపారు. ఈ మేరకు నౌకలపైన జరిగిన దాడుల్లో భారత్‌కు చెందిన నావికులు మృతి చెందడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. కమర్షియల్ షిప్పింగ్‌పై ఇలాంటి దాడుల ప్రభావం అధికంగా ఉందని.. దానిపై గ్లోబల్ సౌత్ దేశాల్లో చమురు, ఫెర్టిలైజర్లు, ఫుడ్ కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఉక్రెయిన్ అధికార యంత్రాంగంతో మాట్లాడానని వివరించారు. మరోవైపు రష్యాతో యుద్ధం మొదలైన దగ్గర నుంచి ఉక్రెయిన్ కు భారత్ మానవతాసాయం అందిస్తూనే ఉందని జై శంకర్ తెలిపారు. ఇప్పటివరకూ ఉక్రెయిన్‌కు 19 కన్‌సైన్మెంట్‌ల మానవతాసాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్- భారత్ మధ్య అనేక రంగాల్లో వాణిజ్య సంబంధాలు మరింత బలపడ్డాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఫార్మా, వ్యవసాయం, ఎరువులు, మెషినరీ, కెమికల్, కన్జూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సంబంధాలు ఉన్నాయని వివరించారు. ఇక విదేశీ పర్యటనలో భాగంగా నేటి నుంచి 5 వరకు ఉక్రెయిన్, పోలాండ్‌లో జై శంకర్ పర్యటించనున్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధం కండి

## అన్ని శాఖలు ముందస్తు సమాచారంతో సిద్ధంగా ఉండాలి

## ప్రతి శాఖలో సమావేశాల కోసం నోడల్ అధికారిని నియమించుకోవాలి: సిఎస్ సంజయ్‌జాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు3:** ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగే ప్రశ్నలకు తగిన సమాధానాలను త్వరితగతిన అందించేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అసెంబ్లీ సమేశాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశాలపై సంబంధిత శాఖలు తగిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రతి శాఖ తరఫున అసెంబ్లీలో ఒక నోడల్ అధికారిని నియమించి, ప్రశ్నలకు సమాధానాల తయారీ, సమాచార సేకరణ, సమన్వయం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. ఉన్నతాధికారులు, విభాగాధిపతులు అవసరమైన సమాచారంతో ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, శాసనసభలో ఏదైనా ప్రశ్నకు సంబంధించి అదనపు సమాచారం అవసరమైన సందర్భంలో వెంటనే సంబంధిత శాఖల నుంచి వివరాలను సేకరించి, నిర్ణీత సమయంలో సమాధానం అందించే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్ని అసెంబ్లీ అధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, బిఎండి ఎక్కా, వాణి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జన్మాష్టమి రోజున పరమపురుష్ పూరన్‌ధనీ హుజూర్‌స్వామీజీ మహారాజ్ పవిత్ర భండారా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు3:** రాధాస్వామి మత బోదకుడు, మొదటి సంత్ సత్‌గురువు అయిన పరమ పురుష్ పూరన్ ధనీ హుజూర్ స్వామీజీ మహారాజ్ జయంతి సందర్భంగా పవిత్ర భండారా ఉత్సవం శుక్రవారం జన్మాష్టమి రోజున దయాల్‌బాగ్, ఆగ్రాలో భక్తి, శ్రద్ధాభావాలతో జరుపబడుతుంది. హుజూర్ స్వామీజీ మహారాజ్ 1818 ఆగస్టు 2425 మధ్య పవిత్ర జన్మాష్టమి రాత్రి ఆగ్రాలోని పన్నీ గలీలో సేఠ్ శివ్ దయాల్ సింగ్ జీ గా అవతరించారు. ఆయన జీవుల ఉద్ధరణకు నిజ్ ఘర్ ప్రాప్తికి ప్రత్యక్ష మార్గమైన సూరత్‌శబ్దయోగాన్ని ప్రకాశింపజేసి, 1861 ఫిబ్రవరి 15 వసంత పంచమి రోజున సర్వసాధారణ సత్సంగీయులకు రాధాస్వామి సత్సంగ ద్వారాలను తెరిచారు. భండారా వారం సెప్టెంబర్ 2 నుండి 6, 2026 వరకు జరుపబడుతుంది. ఈ పవిత్ర ఉత్సవం సెప్టెంబర్ 4న(శుక్రవారం) భారతదేశం, విదేశాల్లోని వివిధ శాఖలలో కూడా భక్తిశ్రద్దలతో జరుపుతారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తూర్పు రాష్ట్రాలు మరియు యూరప్ నుండి అనుమతించబడిన శాఖల సత్సంగీ సోదర సోదరీమణులు మరియు రిజిస్టర్డ్ జిజ్ఞాసు పాల్గొనేవారు దయాల్‌బాగ్‌కు విచ్చేయనున్నారు. పవిత్ర గురు పరంపరలో, అత్యంత పూజ్య హుజూర్ ప్రొఫెసర్ ప్రేమ్ సరన్ సత్సంగీ సాహబ్ గారు దయాల్‌బాగ్ ఎనిమిదవ, ప్రస్తుత వక్త్ సంత్ సత్‌గురువుగా విరాజమానులై ఉన్నారు. శుక్రవారం కార్యక్రమం: ఉదయం పవిత్ర ఆరతి, రెండవ సెషన్‌లో పొలాలలో పవిత్ర భండారా నిర్వహించబడుతుంది. స్వామీజీ మహారాజ్ బోధించిన ఆధ్యాత్మికత, సేవ, సాదా జీవనం, విద్య, వ్యవసాయం, సహకార సమాజ జీవనం విశిష్ట సమ్మేళనాన్ని దయాల్‌బాగ్ ప్రస్తుతం చేస్తోంది.

# నేడు నింగిలోకి జిఎస్‌ఎల్వీ ఎఫ్ 17

## కక్ష్యలోకి చేరనున్న భూ పరిశీలన ఉపగ్రహం ఇఒఎస్ 05

**సూళ్లూరుపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు ఇస్రోకు అత్యంత ప్రతిష్టాకరమైన జీఎస్‌ఎల్వీ ఎఫ్17 ప్రయోగం జరగనున్నది. ఈ ప్రయోగం ద్వారా భారత దేశ ప్రథమ భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్05 కక్షలోకి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశ పెట్టనున్నారు. ఇందుకు సంబంధించి బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. 27 గంటల 30 నిమిషాల కౌంటన్ అనంతరం ఈ ప్రయోగం జరగనున్నది.

### మూడు దశల్లో ప్రయోగం

జిఎస్‌ఎల్వి ఎఫ్ 17ప్రయోగాన్ని మూడు దశల్లో పూర్తి చేసే విధంగా డిజైన్ చేశారు. ఇందుకు గాను 19 నిమిషాల సమయం పడుతుంది. 51.70 మీటర్ల పొడవున్న జిఎస్‌ఎల్వి ఎఫ్ 17 రాకెట్ భూమి నుంచి నింగికేగేసె సమయంలో 420.5 టన్నుల బరువుతో ఉంటుంది. నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్ల సాయంతో మొదటి దశ ప్రారంభమవుతుంది 40 టన్నుల ద్రవ ఇంధనం నింపుతారు. 4 స్టాప్ ఆన్ బూస్టర్ల తో కలిపి మొత్తం 160 టన్నుల ద్రవ ఇంధనంతో పాటు కోర్ అలోన్ దశలో 139 టన్నుల ఘన ఇంధనంతో మొదటి దశను 151.2 సెకండ్లలో ఈ రాకెట్ పూర్తి చేసుకుంటుంది. 420.5 టన్నుల బరువును భూమి నుంచి ఈ రాకెట్ తీసుకెళ్లాలి దీన్ని దృష్టిలో ఉంచుకొని మొదటి దశలో నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో పాటు కోర్ అలోన్ దశతో కలిపి 299 టన్నుల ద్రవ, ఘన ఇంద్రంతో కలిపి మొదటి దశను పూర్తి చేసుకుంటుంది. రాకెట్ పై భాగంలో ఉపగ్రహానికి అమర్చిన హీట్ షీల్డ్ 171.20 సెకండ్లకు మొదటి దశ రెండో దశకు మధ్యలోనే విడిపోతాయి. 40 టన్నుల ద్రవ ఇంధన సహాయంతో రెండో దశ 293.08 సెకండ్‌లకు పూర్తవుతుంది. క్రయోజనిక్ దశలో 15 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సాయంతో 1106.60 సెకండ్లలో మూడో దశ పూర్తవుతుంది. జిఎస్‌ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ద్వారా 1,117 కిలోల బరువు గల ఈవో ఎస్05 ఉపగ్రహాన్ని 19 నిమిషాలకు 28934 కిలోమీటర్ల ఎత్తులోని జియో ట్రాన్స్ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడతారు. ప్రయోగానంతరం బెంగళూరులోని హాసన్ లోని మాస్టర్ కంట్రోల్ సెంటర్ వారు ఉపగ్రహాన్ని తమ అధీనంలో తీసుకొని పనితీరును పర్యవేక్షించడంతో పాటు ఉపగ్రహాన్ని 36వేల కిలోమీటర్ల ఎత్తులోకి



ప్రవేశ పెట్టడంతో ప్రయోగం పూర్తవుతుంది. ఈ ప్రయోగ విజయం ఇస్రో చరిత్రలో మరో మైలురాయిని అధిగమించినట్లు అవుతుంది.

# 6న కేబినెట్ విస్తరణ?

## నేడు, రేపు కొడంగల్‌లో బస చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు3:** ఈనెల 6న(ఆదివారం) కేబినెట్ విస్తరణకు అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ కావడంతో మొత్తంగా మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు స్థానాలను భర్తీ చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల వద్ద నుంచి శాఖల మార్పులు చేయవచ్చని ప్రచారం జరుగుతోంది. 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఒక రోజు కేబినెట్ విస్తరణ ఉండదనుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. గురువారం రాత్రి లోక్‌భవన్‌కు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. కొండా సురేఖ బర్తరఫ్ అంశం, కేబినెట్ విస్తరణపై గవర్నర్‌తో చర్చించినట్లు సమాచారం. కాగా, శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మద్దూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను సిఎం తనిఖీ చేయనున్నారు. మధ్యాహ్నం 3.20 గంటలకు దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాడ్‌లో నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించనున్నారు. సాయంత్రం 4.00 గంటలకు దౌల్తాబాద్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను సిఎం పరిశీలించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులను సిఎం పరిశీలించనున్నారు. అనంతరం అక్కడే నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి సిఎం చేరుకోనున్నారు. శనివారం కొడంగల్ లోనే బస చేయనున్నారు. మరోవైపు సచివాలయంలో కొండా సురేఖ చాంబర్‌ను సిఎంఒ అధికారులు స్వాదీనం చేసుకున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నినదిస్తే అరెస్టులా?

## రీయింబర్స్‌మెంట్ సాధన కోసం వెనకడుగు వేసేది లేదు

## సచివాలయం ముందు బిజెవైఎం ధర్నాలో బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్షలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న ఈ ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అడిగితే పోలీసులతో అణచివేసే ప్రయత్నం చేయడం అత్యంత హేయమైన చర్య అని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం సచివాలయం వద్ద శాంతియుతంగా సిఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులు సంతకాలు చేసిన ప్రతులను అందించడానికి బిజెవైఎం నాయకులకు మద్దతుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక శాసనసభాపక్ష నేత అని కూడా చూడకుండా పోలీసులు అక్రమంగా, అమానుషంగా ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస, నియంతృత్వ పాలనకు పరాకాష్టగా మారిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ అడిగితే కనీసం స్పందించే తీరిక లేకపోవడం ఈ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం అని, ఒక ప్రజాప్రతినిధి అని చూడకుండా అరెస్టు చేయడం రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతృత్వ, రాక్షస పాలనకు అద్దం పడుతోందన్నారు. పోలీసుల నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు భయపడి విద్యార్థుల పక్షాన మేము చేసే పోరాటాన్ని ఆపేది లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే తన మొండి వైఖరిని వీడి, అరెస్టయిన మా నాయకులను బేషరతుగా విడుదల చేయాలనీ, అలాగే, పెండింగ్‌లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని లేనిపక్షంలో, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# టిఎంసి రెబెల్ ఎంపిలకు గడువు పొడిగించిన స్పీకర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద తృణమూల్ కాంగ్రెస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్ల నేపథ్యంలో నోటీసులు అందుకున్న నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఎన్‌సీపీఐకి చెందిన 20 మంది లోక్‌సభ సభ్యుల వివరణకు గడువును ఈనెల 22 వరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పొడిగించారు. ఆగస్టు 26న స్పీకర్ జారీ చేసిన నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు మరింత సమయం కావాలని 20 మంది ఎంపీలు కోరడంతో బిర్లా ఈ గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. తొలుత జారీ చేసిన నోటీసుల్లో ఏడు



రోజుల్లోగా తమ సమాధానాలను సమర్పించాలని ఎంపీలను ఆదేశించినట్లు పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ 20 మంది ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేసిన నేపథ్యంలో స్పీకర్ ఈ నోటీసులు జారీ చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఓటమి అనంతరం జూన్‌లో ఈ 20 మంది ఎంపీలు ఆ పార్టీకి రాజీనామా చేసి, పెద్దగా మనుగడలో లేని ఎన్‌సీపీఐలో చేరారు. అనంతరం వారు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి తమ మద్దతు ప్రకటించారు. అనర్హత పిటిషన్లపై త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించిన కొద్ది రోజులకే లోక్‌సభ స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. గతనెల 25న ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం 20 మంది ఎంపీలకు నోటీసులు జారీ చేసింది. స్పీకర్ ముందు కొనసాగుతున్న ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించింది. టీఎంసీని వీడి ఎన్‌సీపీఐలో చేరి, ఆ తర్వాత ఎన్డీఏకు అనుకూలంగా వ్యవహరిస్తున్న 20 మంది ఎంపీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అభిషేక్ బెనర్జీ జూన్‌లో స్పీకర్‌కు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో త్వరిత నిర్ణయం కోసం అభిషేక్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో ఉన్న న్యాయపరమైన, రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఎంపీలు న్యాయ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నట్లు సమాచారం.

# వివేకా హత్య కేసులో ఇడి దూకుడు

## రూ.40 కోట్ల ఆర్థిక లావాదేవీలపై ఆరా

## అప్రూవర్ దస్తగిరిని సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్న అధికారులు

## బ్యాంక్ స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరు

## హత్యకు ముందు, తర్వాతి లావాదేవీలపై ప్రత్యేక దృష్టి

**పులివెందుల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో సీబీఐకి అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా హత్యకు ముందు, అనంతరం చోటుచేసుకున్న ఆర్థిక లావాదేవీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

### రూ.40 కోట్ల డీల్‌పై ప్రశ్నలు

వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి గతంలో దస్తగిరి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో కీలక విషయాలను వెల్లడించి నట్లు ప్రచారం జరిగింది. హత్యకు సంబంధించిన ఒప్పందంలో భారీ మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు, మొత్తం వ్యవహారం సుమారు రూ.40 కోట్లతో ముడిపడి ఉన్నట్లు ఆయన పేర్కొన్న ట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డితో పాటు తనకు సంబంధించిన అంశాలపై ఈడీ అధికారు లు ప్రశ్నలు సంధిస్తున్నట్లు తెలుస్తోంది. హత్యకు పాల్పడితే తనకు రూ.5 కోట్లు ఇస్తామని చెప్పినట్లు దస్తగిరి గతంలో సీబీఐకి తెలిపినట్లు పేర్కొనబడింది. ఈ వాంగ్మూలంలో ఉన్న అంశాలను ఆధారంగా చేసుకుని ఆర్థిక కోణంలో ఈడీ దర్యాప్తు కొనసాగి స్తున్నట్లు సమాచారం.

### బ్యాంక్ ఖాతాలపై ప్రత్యేక పరిశీలన..

హత్యకు ముందు, తర్వాత నిందితులు, వారికి సంబంధించిన వ్యక్తుల బ్యాంక్ ఖాతాల్లో జరిగిన లావాదేవీలను ఈడీ అధికారులు పరిశీలిస్తు న్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దస్తగిరి బ్యాంక్ స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరైనట్లు సమాచారం. నగదు లావాదేవీల మూలాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంబంధిత వ్యక్తుల మధ్య జరిగిన లావాదేవీలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

### దస్తగిరి వాంగ్మూలం నమోదు చేసిన అధికారులు..


విచారణలో భాగంగా దస్తగిరి నుంచి ఈడీ అధికారులు వాంగ్మూ లాన్ని రికార్డు చేస్తు న్నట్లు సమాచారం. గతంలో ఆయన ఇచ్చిన వాంగ్మూలం, ప్రస్తుతం సమర్పించిన బ్యాంక్ వివరాలను సరిపోల్చి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మరిన్ని ఆధారాలు లభిస్తే దర్యాప్తు తదుపరి దశకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### హత్య కేసులో చిక్కుముడులు వీడేనా?

వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈడీ విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో సిట్, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినప్పటికీ కేసు పూర్తిగా కొలిక్కి రాకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈడీ ఆర్థిక లావాదేవీల కోణంలో దర్యాప్తు ముమ్మరం చేయడంతో హత్య వెనుక ఉన్న ఆర్థిక ప్రయోజనాలు, నిధుల ప్రవాహానికి సంబంధించిన అంశాలు వెలుగులోకి వస్తాయా అనే చర్చ జరుగుతోంది. కేసులో అసలు నిందితులు, హత్యకు దారితీసిన కారణాలు పూర్తిగా వెలుగులోకి వచ్చి దర్యాప్తు ముగింపునకు చేరుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తాజా ఈడీ విచారణతోనైనా వివేకా హత్య కేసులోని చిక్కుముడులు వీడుతాయా అన్నది వేచి చూడాలి.



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి (ఫైల్)



అప్రూవర్ దస్తగిరి (ఫైల్)

# ట్రంప్‌పై మూడోసారి అభిశంసన కసరత్తు!

## మధ్యంతర ఎన్నికల క్రమంలో మరో ఉచ్చు సిద్ధం

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** అమెరికా మధ్యంతర ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. అధ్యక్షుడి పదవీకాలం మధ్యలో ఈ ఎన్నికలు జరుగుతుంటాయి. ఈ ఎన్నికలు విజయం సాధించేందుకు ట్రంప్ కసరత్తు చేస్తున్నారు. మరోవైపు డెమొక్రాట్లు కూడా ట్రంప్‌కు వ్యతిరేకంగా భారీ ప్రణాళికలు రచిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇప్పటికే రెండుసార్లు అభిశంసన జరిగింది. రెండు సందర్భాల్లోనూ సెనేట్‌లో ఆయన నిర్దోషిగా బయటపడ్డారు. ఇప్పుడు నవంబర్‌లో జరగనున్న అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌పై కూడా పట్టు సాధిస్తే ట్రంప్‌పై మూడోసారి అభిశంసన ప్రక్రియ మొదలయ్యే అవకాశాలపై చర్చ మొదలైంది. డెమొక్రాట్లు ప్రతినిధుల సభలో మెజారిటీ సాధిస్తే అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానాలను ప్రవేశపెట్టే రాజ్యాంగబద్ధ అధికారం వారికి ఉంటుంది. ట్రంప్‌ను పదవి నుంచి తొలగించాలంటే మాత్రం సెనేట్‌లో మూడింట రెండొంతుల మంది సభ్యులు దోషిగా తేల్చాలి. అందువల్ల అభిశంసన చేయడం ఒక దశ అయితే అధ్యక్షుడిని పదవి నుంచి తొలగించడం మరో అత్యంత కఠినమైన ప్రక్రియ. ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో రిపబ్లికన్లకు 218 సీట్లు ఉండగా, డెమొక్రాట్లకు 214 సీట్లు ఉన్నాయి. దీంతో సభపై నియంత్రణ సాధించేందుకు డెమొక్రాట్లకు స్వల్పంగా మరికొన్ని సీట్లు గెలుచుకుంటే సరిపోతుంది. కుక్ పొలిటికల్ రిపోర్ట్ జూన్‌లో డెమొక్రాట్లు ప్రతినిధుల సభను తిరిగి కైవసం చేసుకునే అవకాశాలు బలంగా ఉన్నాయని పేర్కొంది. ఆగస్టు రేటింగ్స్‌లో 184 స్థానాలు డెమొక్రాట్లకు పక్కాగా అనుకూలంగా ఉండగా మరో 21 స్థానాలు లీనింగ్ డెమొక్రటిక్‌గాను, మరో 21 స్థానాలు టాస్ అప్‌గా ఉన్నాయి. ఎన్నికల అంచనాలు కూడా డెమొక్రాట్లకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. నేట్ సిల్వర్ మోడల్ ప్రకారం డెమొక్రాట్లు ప్రతినిధుల సభను గెలుచుకునే అవకాశం 86 శాతంగా ఉండగా, డెసిషన్ డెస్క్ హెచ్‌క్యూ అంచనా 66 శాతంగా ఉంది. డెమొక్రాట్లు సభలో మెజారిటీ సాధిస్తే.. అభిశంసనకు సంబంధించిన అధికారాలు పూర్తిగా వారి చేతుల్లోకి వస్తాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడిపై అభిశంసన చర్యలను ప్రారంభించే ఏకైక అధికారంప్రతినిధుల సభకు ఉంది. సభలో ఓటింగ్‌కు హాజరైన సభ్యుల్లో సాధారణ మెజారిటీతో అభిశంసన ఆర్టికల్స్‌ను ఆమోదించవచ్చు. నవంబర్ ఎన్నికల్లో డెమొక్రాట్లు సభను కైవసం చేసుకుని, ట్రంప్‌పై అభిశంసనకు వెళ్లాలని నిర్ణయిస్తే కొత్త కాంగ్రెస్ 2027 జనవరిలో బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఇప్పటికే కొందరు డెమొక్రాటిక్ నేతలు ఇందుకు సంబంధించిన అవకాశాలపై మాట్లాడుతున్నారు. ఏప్రిల్‌లో పలువురు హౌస్ డెమొక్రాట్లు మధ్యంతర ఎన్నికలకు ముందే ట్రంప్‌పై అభిశంసనకు అవసరమైన ఆధారాలను సిద్ధం చేయాలని సూచించినట్లు ఆక్సియోస్ నివేదించింది. ట్రంప్ గతంలో రెండుసార్లు అభిశంసనకు గురయ్యారు. అయితే రెండు సందర్భాల్లోనూ సెనేట్‌లో ఆయన దోషిగా తేలలేదు. 2019లో ప్రతినిధుల సభ ట్రంప్‌పై అభిశంసన తీర్మానాలను ఆమోదించింది. 2020 ఫిబ్రవరిలో జరిగిన సెనేట్ విచారణలో ఒక అభిశంసన ఆర్టికల్‌పై 47 మంది సెనేటర్లు దోషిగా తేల్చాలని ఓటు వేయగా, 53 మంది వ్యతిరేకంగా ఓటేశారు. దీంతో ఆయన నిర్దోషిగా బయటపడ్డారు. రెండో అభిశంసన: 2021 జనవరి 6న అమెరికా క్యాపిటల్‌పై జరిగిన దాడి తర్వాత ట్రంప్‌పై మరోసారి అభిశంసన జరిగింది. 2021 ఫిబ్రవరిలో సెనేట్‌లో జరిగిన విచారణలో 57 మంది సెనేటర్లు, వారిలో ఏడుగురు రిపబ్లికన్లు, ట్రంప్‌ను దోషిగా తేల్చాలని ఓటు వేశారు. 43 మంది వ్యతిరేకంగా ఓటేశారు. అయితే 67 ఓట్ల అవసరం ఉండటంతో 57 ఓట్లు సరిపోలేదు.



దీంతో రెండోసారి కూడా ట్రంప్ నిర్దోషిగా బయటపడ్డారు. మూడో అభిశంసన జరిగినంత మాత్రాన ఆయన అధ్యక్ష పదవి కోల్పోరు. ట్రంప్‌ను నిజంగా వైట్‌హౌస్ నుంచి తొలగించాలంటే సెనేట్‌లో మూడింట రెండొంతుల మంది సభ్యులు ఆయనను దోషిగా తేల్చాలి. సెనేట్లో ప్రస్తుతం ఉన్న 100 స్థానాల్లో నవంబర్ ఎన్నికల్లో కేవలం 33 స్థానాలకే ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి డెమొక్రాట్లు అవసరమైన స్థానాలు గెలిచి సెనేట్పై నియంత్రణ సాధించినా ట్రంప్‌ను దోషిగా తేల్చేందుకు రిపబ్లికన్ సెనేటర్ల నుంచి గణనీయమైన మద్దతు అవసరం అవుతుంది. రిపబ్లికన్ ఆధిపత్యంలోని సెనేట్లో విచారణ త్వరగా ముగిసి ట్రంప్ నిర్దోషిగా బయటపడే అవకాశం ఉండగా డెమొక్రాట్ల ఆధిపత్యంలోని సెనేట్లో సాక్షులు, సాక్ష్యాలుఇతర పత్రాలతో మరింత విస్తృత విచారణ జరిగే అవకాశం ఉంటుంది.

# మేనల్లుడు ఆకాష్‌కు కీలక బాధ్యతలు అప్పగించని మాయావతి



**లక్నో, సెప్టెంబరు 3:** తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌కు పార్టీకి సంబంధించిన కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి స్పందించారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అనుభవం ఇంకా తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌కు లేదని, అందువల్ల ఇప్పటికిప్పుడు అతడికి పార్టీ బాధ్యతలు అప్పగించడం లేదని మాయావతి స్పష్టం చేశారు. బీఎస్పీకి జాతీయ కార్యవర్గ సమావేశం తాజాగా జరిగింది. ఈ సందర్భంగా తన మేనల్లుడికి బాధ్యతలు అప్పగించే అంశంపై జరుగుతున్న ప్రచారంపై మాయావతి స్పందించారు. నేతలు, కార్యర్తలకు స్పష్టతనిచ్చారు. ''ప్రస్తుతానికి ఆకాష్ ఆనంద్‌కు పార్టీ కీలక బాధ్యతలు నిర్వర్తించేంత రాజకీయ అనుభవం లేదు. అతడు మరింత రాజకీయ అనుభవం సంపాదించి, విశ్వాసం పొందాలి. అప్పటివరకు ప్రధాన బాధ్యతలు అప్పగించలేను. అయినప్పటికీ, అతడు పార్టీ కోసం స్వేచ్ఛగా పనిచేయవచ్చు అని మాయావతి పేర్కొన్నారు. నిజానికి కొంతకాలంగా ఆకాష్ ఆనంద్‌కు పార్టీలో అంత ప్రాధాన్యం లేదు. ఆయన స్థానంపై కూడా సందేహాలున్నాయి. దీంతో తన మేనల్లుడు పార్టీలో కొనసాగవచ్చని ఆమె స్పష్టం చేశారు.

అలాగే, కొంతకాలం తర్వాతే ఆయనకు పార్టీలో కీలక బాధ్యతలు దక్కనున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల అంశంపై కూడా మాయావతి మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని మాయావతి వెల్లడించారు. ఏ కూటమిలోనూ ఉండబోదని వివరించారు. అణగారిన వర్గాలకు అధికారం దక్కాలన్నదే తమ ప్రయత్నం అని మాయవతి లక్ష్యమన్నారు. పంజాబ్‌లో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తుందని గతంలోనే మాయావతి ప్రకటించారు.

# లయ తప్పిన గుండెకు నిమ్స్‌లో చికిత్స సక్సెస్

## - ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ట్రీట్‌మెంట్



శస్త్రచికిత్స నిర్వహించిన డాక్టర్ సాయిసతీష్, ఇతర వైద్యుల బృందం

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 3, ప్రభాత వార్త:** లయ తప్పిన గుండెకు నిమ్స్ వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. త్రిమితీయ పటంతో నిమ్స్ వైద్యులు ఈ ఘనతను సాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిమ్స్ గుండె వైద్య విభాగం సీనియర్ ఆచార్యుడు డాక్టర్ సాయి సతీష్ వివరించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు చెందిన 30 ఏళ్ల దినసరి కూలీకి రెండేళ్లుగా ఏ చిన్న పనిచేసినా ఆయాసం రావడం, ఛాతినొప్పితో పాటు అసాధారణ గుండె స్పందనలు వస్తున్నాయి. వివిధ పరీక్షల్లో గుండె స్పందనలు అధికంగా అసాధారణంగా ఉన్నట్లు గుర్తించినా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స పొందలేక నిమ్స్‌ను ఆశ్రయించాడు. అతన్ని పరీక్షించగా అసాధారణ గుండె స్పందనలు 57 శాతం ఉన్నట్లు గుర్తించామన్నారు.

దీంతో ఆగస్టు 24న త్రిమితీయ గుండె విద్యుత్ పటాన్ని రూపొందించి, అసాధారణ స్పందనలకు కారణమైన ప్రాంతాన్ని గుర్తించి ప్రత్యేక విద్యుత్ చికిత్స ద్వారా తొలగించారు. ఈ ప్రాంతం ప్రధాన గుండె ధమనికి అత్యంత సమీపంలో ఉండటంతో వైద్యులు అత్యంత జాగ్రత్తగా చికిత్స నిర్వహించారు. చికిత్స అనంతరం రోగికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. తదుపరి పరీక్షల్లో గుండె స్పందనలు సాధారణ స్థితికి చేరినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ యువకుడికి ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సను పూర్తిగా ఉచితంగా అందించామన్నారు.



జిఒ నెంబర్ 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

# జిఒ నెంబర్ 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

### ప్రభుత్వాలను కదిలించే శక్తి విద్యార్థులదే

**మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు కోసే జీవో నెంబర్ 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లి తండ్రులు, పాలిటెక్నిక్ రిటైర్డ్ ఉద్యోగులు పాలిటెక్నిక్ విద్యను కాపాడుకుందాం, భవిష్యత్తును రక్షించుకుందాం అనే నినాదంతో ధర్నా చౌక్ డిక్లరేషన్ పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంకు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ లక్షమందికి పైగా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే జీవో 97ను ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే, విద్యార్థులతో కలసి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన ఆస్తుల కోసమే ముఖ్యమంత్రి జీవో 97ను తీసుకువచ్చారని విమర్శించారు. పాలిటెక్నిక్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దుర్మార్గపు ఆలోచనతోనే స్కిల్ యూనివర్సిటీకి బదలాయించాలని చర్యలు చేపట్టిందని మండిపడ్డారు. లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని ఐటిఐలను మూసివేసి, పాలిటెక్నిక్ కాలేజీలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తీసుకువస్తామని ప్రకటించటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సీనియర్ ఐఏఎస్ ఆకునూరి మురళి వంటి వ్యక్తులు కూడా ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను సమర్థించటం బాధాకరమన్నారు.

# భారత్ రక్షణ దౌత్య పత్రం 'రక్ష

## - పదేళ్ల రోడ్ మ్యాప్ విడుదల చేసిన రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** భారత దేశ రక్షణ దౌత్య పత్రం 'రక్ష'ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం విడుదల చేశారు. రాబోయే దశాబ్ద కాలంలో ప్రపంచ రక్షణ భాగస్వామ్యాల కోసం భారతదేశ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్, దార్శనికతను ఈ పత్రం వివరిస్తుంది. న్యూఢిల్లీలో ఆవిష్కరించబడిన ఈ రక్షణ దౌత్య ఫ్రేమ్‌వర్క్, దీర్ఘకాలిక స్థిరత్వం, పరస్పర వృద్ధి, నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను ప్రోత్సహిస్తూనే, భారతదేశ జాతీయ భద్రతా లక్ష్యాలను చురుకైన ప్రపంచ సహకారంతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది. ఈ పత్రం భారతదేశ రక్షణ దౌత్య వ్యూహంలోని నాలుగు కీలక స్తంభాలను గుర్తించింది. అవి ఏవంటే, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, సామర్థ్య నిర్మాణం, స్వదేశీ రక్షణ ఎగుమతులు, సముద్ర భద్రత. వ్యూహాత్మక భాగస్వామ్యాల కింద, భాగస్వామ్య దేశాలతో ద్వైపాక్షిక, బహుపాక్షిక భద్రతా సహకారాన్ని పెంపొందించడంపై ఈ ఫ్రేమ్‌వర్క్ దృష్టి సారిస్తుంది. అలాగే, మిత్ర దేశాలతో ఉమ్మడి సైనిక విన్యాసాలు, శిక్షణా కార్యక్రమాలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం ద్వారా సామర్థ్య నిర్మాణాన్ని మెరుగుపరచడంపై కూడా దృష్టి సారించనుంది. విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ తయారీ, ఎగుమతి కేంద్రంగా భారతదేశ స్థానాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో, 'మేక్ ఇన్ ఇండియా' చొరవ కింద స్వదేశీ రక్షణ వేదికలను ప్రోత్సహించడానికి ఈ పత్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది.

సముద్ర భద్రత మరో ప్రధాన దృష్టి కేంద్రీకరణ ప్రాంతం. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతా ప్రదాతగా, తొలి ప్రతిస్పందనదారుగా భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేయడానికి ఈ ఫ్రేమ్‌వర్క్ ప్రయత్నిస్తుంది. రక్షణ దౌత్యాన్ని భారతదేశ విదేశాంగ విధానంలో ఒక కీలక స్తంభంగా గుర్తిస్తూ, రాబోయే 10 సంవత్సరాలకు ఈ పత్రం స్పష్టమైన, ఆచరణీయమైన దార్శనికతను అందిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా రక్షణ సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యాలను విస్తరిస్తూనే, శాంతి, స్థిరత్వానికి భారతదేశం సహకారాన్ని బలోపేతం చేయడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, రక్షణ ఉత్పత్తి కార్యదర్శి సంజీవ్ కుమార్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (తూర్పు) కార్యదర్శి రుద్రేంద్ర టాండన్, వైమానిక దళ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్, నావికాదళ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజయ్ కొచ్చర్, చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్‌తో పాటు రక్షణ మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ భద్రతా మండలి సచివాలయానికి చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





ఫీజు దీక్షలో పాల్గొన్న ఎవిబిపి నేతలు

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలి

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షలో పలువురు నేతల డిమాండ్**

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయంబర్స్ మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేతలు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఫీజుదీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి ఏబీవీపీ అఖిల భారత సాహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో విద్యారంగం సంక్షోభంలోకి వెళ్లిందని, గత నాలుగైదు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు విడుదల కాక విద్యాసంస్థలు మూతపడుతు న్నాయని, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తోం దని, 18శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా కేవలం 8శాతం నిధులు కేటాయించి, విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యారంగ బడ్జెట్‌ను పెంచి, నిరుద్యోగ సమస్యను రూపుమాపాలని, లేనిపక్షం జైజై తెలంగాణ బాయ్ బాయ్ కేసీఆర్ అంటూ ఎలా కేసీఆర్‌ను గద్దె దించామో అదే విధంగా బాయ్ బాయ్ కాంగ్రెస్ మరియు రేవంత్ అంటూ గద్దె దించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏబీవీపీ క్షేత్ర సంఘటనా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక హెచ్‌సియూ యూనివర్సిటీ భూములను అమ్మే ప్రయత్నం చేస్తే, విద్యార్థులు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అందరూ కలసి, ఉద్యమం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రకాల్చి వాత పెట్టటం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పృథ్వీతేజ, సంయుక్త కార్యదర్శులు రాజు, శ్యాం, మహేష్, దీపిక, ఛత్రపతి, ఎన్ఈసీ సభ్యులు జీవన్, హార్షవర్ధన్, లక్ష్మణ్, విభాగ్ కన్వీనర్లు, జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భరత వైపు నూనెగింజల రంగం

## - వికసిత్ భారత్ కోసం జాతీయ స్థాయి మేధోమథన సదస్సు



జాతీయ స్థాయి సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు

**అత్తాపూర్ సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** నూనెగింజల ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు పలువురు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం ఆవిష్కరణలు మరియు విధానాల సమన్వయం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి మేధోమథన సదస్సు గురువారం రాజేంద్రనగర్ లోని ఐసిఎఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ (ఐసిఎఆర్-ఐఐఓఆర్)లో ప్రారంభమైంది. ఈ సదస్సును ఇండియన్ సొసైటీ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, ఐసిఎఆర్ ఐఐఓఆర్ మరియు ఐసిఎఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఐసిఎఆర్-నార్మ్) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. భారతదేశ నూనెగింజల రంగంలో ఎదురవుతున్న ప్రధాన సవాళ్లు, అవకాశాలను గుర్తించి, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా నూనెగింజల్లో ఆత్మ నిర్భరత సాధించేందుకు ఆచరణాత్మక, సాంకేతికత ఆధారిత మరియు విధానపరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని పలువురు పేర్కొన్నారు. దేశీయ నూనెగింజల ఉత్పత్తి, ఉత్పాదకత, రైతుల ఆదాయం, లాభదాయకత మరియు విలువ ఆధారిత సరఫరా గొలుసులను బలోపేతం చేసేందుకు శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, విస్తరణ సంస్థలు మరియు రైతుల అభిప్రాయాలను సమన్వయం చేయడంపై చర్చలు సాగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన మరియు ఐసిఎఆర్-ఐఐఓఆర్ డైరెక్టర్ డా. ఆర్.కె. మాథుర్ స్వాగత ప్రసంగంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు, ఐసిఎఆర్-ఆటరీ డైరెక్టర్ గౌరవ అతిథులుగా డా. షేక్ ఎన్. మీరా, డా. ఎ.కె. విశ్వకర్మ జేఎన్‌కెవివి, జబల్‌పూర్, ఐసిఎఆర్-ఐఐఓఆర్ మాజీ డైరెక్టర్ డా. డి.ఎం. హెగ్డే, ఐసిఎఆర్-డిజిఆర్ మాజీ డైరెక్టర్ డా. వి. మురళీధరన్, జునాగఢ్, పిజేటిఎయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య, ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యూ విసి డా. డి. రాజిరెడ్డి, రేఖా నాయర్, డిప్యూటీ హెడ్-ప్రోగ్రామ్- రూరల్, ఐసీఐసీఐ ఫౌండేషన్, ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్స్), న్యూఢిల్లీ డా. డి.కె. యాదవ్‌లు ప్రసంగించారు. అనంతరం డా. ఎస్.కె. రావు, మాజీ ఉపకులపతి, ఆర్‌విఎస్‌కెవివి, గ్వాలియర్ ముఖ్య అతిథిగా కీలక ప్రసంగం చేశారు. నూనెగింజల స్వయం సమృద్ధిపై కీలక అంశాలపై చర్చలు సదస్సులో భాగంగా సాంకేతిక మరియు అంశాల వారీ చర్చలు కొనసాగనున్నాయి. నూనెగింజల రంగాన్ని బలోపేతం చేసేందుకు నాణ్యమైన విత్తన వ్యవస్థలు, మెరుగైన విత్తనాల సకాలంలో లభ్యత, అధిక ఉత్పాదకత మరియు సుస్థిర ఉత్పత్తి కోసం నూతన సాంకేతికతలు, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం వేగంగా చేరవేయడం, విస్తరణ వ్యవస్థల బలోపేతం, ప్రస్తుత విధానాలు మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై నిపుణులు చర్చించనున్నారు. పరిశోధన-అభివృద్ధిలో నిరంతర పెట్టుబడులు, సాంకేతికతల వేగవంతమైన విస్తరణ, బలమైన విత్తన మరియు విస్తరణ వ్యవస్థలు, సమర్థవంతమైన విధాన సహకారం, పరిశ్రమల విస్తృత భాగస్వామ్యం, రైతుల సాధికారత మరియు అన్ని భాగస్వామ్య సంస్థల మధ్య సమన్వయం ద్వారా నూనెగింజల రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై సిఫారసులు రూపొందించనున్నారు. తద్వారా నూనెగింజల్లో ఆత్మనిర్భరత - వికసిత్ భారత్" అనే జాతీయ లక్ష్య సాధనకు ఈ సదస్సు ముఖ్యమైన దోహదం చేయనుంది. వ్యవసాయ పరిశోధనా సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విత్తన సంస్థలు, పరిశ్రమలు, విస్తరణ సంస్థలు మరియు రైతు ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్ విరాళాలు తీసుకోబోం..

## 90 మంది అమెరికా రాజకీయ నాయకుల ప్రతిన

**న్యూయార్కు, సెప్టెంబరు 3:** ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అమెరికా పర్యటన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అగ్రరాజ్యంలోని కొన్ని సంస్థలు ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాన్ని నిషేధించాలని పిలుపునిచ్చాయి. ఇదిలా ఉంటే ఆర్‌ఎస్‌ఎస్‌తో సంబంధం ఉన్న సంస్థలు, వ్యక్తుల నుంచి విరాళాలు తీసుకోబోమని కనీసం 90 మంది అమెరికా రాజకీయ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. వీరిలో భారత సంతతికి చెందిన అమెరికా కాంగ్రెస్ సభ్యులు రో ఖన్నా, ప్రమీలా జయపాల్ కూడా ఉన్నారు. ఆగస్టు 31న హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ యాక్షన్ వంటి సంస్థలు ఈ ప్రతిజ్ఞను ప్రకటించాయి. డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన పలువురు నేతలు దీనిపై సంతకాలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి విరాళాలు తీసుకోబోమని, ఇప్పటికే ఒకవేళ తీసుకుంటే వాటిని తిరిగి ఇచ్చేయడం లేదా ప్రజస్వామ్యానికి మద్దతు ఇచ్చే సంస్థలకు మళ్లించడం వంటివి చేస్తామని పేర్కొన్నారు. ఈ పరిణామాలు మోహన్ భగవత్ న్యూయార్క్ పర్యటన నేపథ్యంలో వచ్చాయి. ఆగస్టు 29న న్యూయార్క్ లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో యూనివర్సల్ వన్ నెస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భగవత్ పర్యటనను అమెరికాలోని రాజకీయ, పౌర హక్కుల సంస్థలు వ్యతిరేకించాయి. న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ నుంచి కూడా వ్యతిరేకత వచ్చింది. తాజాగా తీసుకువచ్చిన ప్రతిజ్ఞపై సంతకం చేసిన వారిలో మిచిగాన్‌కు చెందిన సెనేట్ అభ్యర్థి అబ్దుల్ ఎల్‌సయీద్, వాషింగ్టన్‌కు చెందిన కాంగ్రెస్ సభ్యురాలు ప్రమీలా జయపాల్, కాలిఫోర్నియాకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా, ఇల్లినాయిస్‌కు చెందిన ప్రతినిధి రాబిన్ కెల్లీ తదితరులు ఉన్నారు.

# ఫెడ్ గవర్నర్ వ్యాఖ్యలతో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ వడ్డీ రేట్లను ప్రస్తుత స్థాయిలో కొనసాగించే అవకాశాలపై సంకేతాలు ఇవ్వడంతో గురువారం బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ద్రవ్యోల్బణం 2 శాతం లక్ష్యానికి చేరువవుతున్నట్లయితే వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించేందుకు తాను మద్దతు ఇస్తానని వాలర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర 108.8 డాలర్లు పెరిగి ఔన్సుకు 4,496.9 డాలర్లకు చేరింది. స్పాట్ సిల్వర్ ధర 1.79 డాలర్లు పెరిగి ఔన్సుకు సుమారు 67.1 డాలర్లకు చేరుకుంది. భారత్‌లోనూ బులియన్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఎంసీఎక్స్‌లో సెప్టెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ 2.3 శాతం లేదా రూ.3,497 పెరిగి 10 గ్రాములకు రూ.1,55,450కు చేరింది. అదే సమయంలో సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ 2.84 శాతం లేదా రూ.6,527 ఎగబాకి కిలోకు రూ.2,36,470 వద్దకు చేరింది. ఆగస్టు నెల ద్రవ్యోల్బణ గణాంకాలు వచ్చే వారం విడుదల కానున్నాయని, వడ్డీ రేట్లపై ఫెడ్ నిర్ణయంపై అవి కీలక ప్రభావం చూపుతాయని వాలర్ తెలిపారు. ద్రవ్యోల్బణం 2 శాతం లక్ష్యం వైపు కొనసాగుతున్న పురోగతి కనిపిస్తే ప్రస్తుత స్థాయిలో పాలసీ రేటును కొనసాగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధికారులు సెప్టెంబర్ 15, 16 తేదీల్లో వాషింగ్టన్‌లో సమావేశం కానున్నారు. ఈ ఏడాది వరుసగా ఐదు సమావేశాల్లో వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో తదుపరి సమావేశంపై మార్కెట్లు ఆసక్తిగా ఎదురు చూస్తు న్నాయి. జాక్సన్ హోల్‌లో ఇటీవల జరిగిన వార్షిక ఆర్థిక సదస్సులో ఫెడరల్ రిజర్వ్ చైర్ కెవిన్ వార్ష్ చేసిన వ్యాఖ్యల తర్వాత వాలర్ తాజా ప్రకటనలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో అయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,070 తగ్గి రూ.1,52,020 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,900 తగ్గి రూ.1,39,350 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,550 తగ్గి రూ.1,14,020గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,070 తగ్గి రూ.1,52,020 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,900 తగ్గి రూ.1,39,350 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,550 తగ్గి రూ.1,14,020 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,52,020 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# స్మగ్లర్ల అడ్డాలపై ఇడి దాడులు

## తెలంగాణ, కేరళం, తమిళనాడు, కర్ణాటకలో 30 చోట్ల సోదాలు, కీలక పత్రాల జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా డ్రగ్స్ రాకెట్‌తో సంబంధాలు కలిగివున్న స్మగ్లర్ల అడ్డాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. తెలంగాణ, తమిళనాడు, కేరళం, కర్నాటకలోని 30 చోట్ల ఈ దాడులు జరిగాయి. దాడుల సందర్భంగా స్మగ్లర్ల అడ్డాలలో హవాలాకు సంబంధించిన పత్రాలతో పాటు నేరగాళ్ల గోల్‌మాల్ వ్యవహారాలపై కీలక పత్రాలను ఈడీ అధికారులు జప్తు చేశారు. దేశంలో డ్రగ్స్‌ను సమూలంగా నాశనం చేయాలని ప్రధాని మోదీ ఆదేశించిన తరువాత ఈడీ అధికారులు తొలిసారిగా నాలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లర్ల అడ్డాలపై దాడులు నిర్వహించారు. డ్రగ్స్ స్మగ్లర్ల అడ్డాలపై ఈడీ దాడులు చేయడం ఇదే తొలిసారి. మాదకద్రవ్యాల స్మగ్లర్లు తాము సంపాదించిన డబ్బులను హవాలా రూపంలో మార్చు కుంటున్నారని, ఆస్తులను కూడా ఇదే విధంగా కూడపెట్టుకుంటున్నారని, అందిన ఫిర్యాదు లపై ఈడీ ఈ దాడులు చేబట్టింది. తెలంగాణ వరకు వస్తే నానక్‌రాంగూడలో లేడీ డాన్ నీతూ బాయి గురించి తెలిసిందే. చిన్నపాటి కిరాణా దుకాణం నిర్వహిస్తూనే అందులో గంజాయిని విక్రయిస్తూ అనేక మార్లు పోలీసులతో పాటు అబ్కారీ అధికారులకు పట్టుబడింది. ఈమె భారీగా అక్రమాస్తులు సంపాదించిందని ఈడీకి ఫిర్యాదులు అందాయి. హవాలా మార్గంలో గంజాయి రవాణాకు డబ్బులను తరలించేదని ఈడీ విచారణ లో తేలింది. ఈ నేపథ్యంలో ఆమె ఇంటిపై ఈడీ అధికారులు దాడులు చేసి కీలక పత్రాలను జప్తు చేశారు. దాడుల సమయంలో ఆమె ఇంట్లో లేకున్నా ఈడీ అధికారులు ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలోని మరో రెండు చోట్ల ఈడీ అధికారులు దాడులు చేశారు. తెలంగాణతో పాటు తమిళనాడులోని రామనాథపురంలో గల శ్రీలంక శరణార్థులు వుండే చోట ఈడీ దాడులు నిర్వహించింది. శ్రీలంక నుంచి వచ్చిన ఇద్దరు యువకులు కిలోన్నర సింథటిక్ డ్రగ్స్‌తో దొరికిపోవడంతో ఇటువంటి కార్యకలాపాలు ఏమైనా సాగుతున్నాయి.



# ఉప్పు మితంగా..

ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవు. అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలి.

జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న., వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకి బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలను ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. ఎండబెట్టి ఉపయోగించుకోవచ్చు.. అయితే ఉప్పు వాడకం తగ్గుతుంది. కూరలు వండుకునేటప్పుడు చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడిన తర్వాత.. దానిపై కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందని నిపుణులు. పాస్లు, నిల్వ పచ్చళ్లు.. మొదలైన వాటిలో ఉప్పుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి. పెరుగు, సలాడ్స్, పండ్లు.. వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్న వాళ్ల మవుతాం. చాలామందికి డైనింగ్ టేబుల్‌పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు.. అలాగే కొందరు తినేటప్పుడు ఉప్పు డబ్బాను పక్కన పెట్టుకుంటారు. ఇలా కూడా ఉప్పు ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించు కోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బీపీ, హైపర్టెన్షన్ గుండె సంబంధిత సమస్యలు.. ఇప్పటికే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోవాలి. వారు మీ ఆరోగ్యాన్ని ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. □

# ప్రత్యేకమైన స్థలం అవసరం

బాగా చదువు కొమ్మని పిల్లల కు చెబుతాం కానీ.. ఇంట్లో అందుకు తగ్గ వాతావరణం ఉందా అని ఎప్పుడైనా గమనించారా? ప్రత్యేకించి వాళ్లకంటూ ఓ స్థలం లేకపోతే చదువుపై ఏకాగ్రత ఎలా పెంచు కుం టారు



✦ పిల్లల చదువుకొనే చోటే కదా ఎక్కడో అక్కడ కాస్త జాగా ఉంటే చాలు అనుకోవద్దు. పిల్లలు చదువుకొనే స్థలం. వంటగది పక్కన, బాత్‌రూమ్, బెడ్ రూమ్‌లకు దూరంగా ఉండేట్టు చూడండి. అలాగే మెట్ల పక్కన కూడా వద్దు. ఎందుకంటే ఆ శబ్దాలకి చదువుపై మనసు పెట్టలేరు. అలాగే స్టడీ రూమ్‌ని గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేచోట ఏర్పాటు చేసుకోవాలి. ✦ స్టడీ టేబుల్ దీర్ఘ చతుర స్రాకారంలో సౌకర్యంగా ఉండేట్టు చూసుకోవాలి. అలానే గదిగోడలు ఆకుపచ్చ, నీలం, పసుపు, తెలుపురంగుల్లో ఉంటే మంచిది. ఈ రంగులు ఏకాగ్రతను పెంచుతాయి. పిల్లలను చురుగ్గా ఉంచుతాయి. ఎరుపు, నలుపు వంటి రంగులైతే.. పిల్లల జ్ఞా పకశక్తిపై ప్రభావం చూపిస్తాయి. ✦ పిల్లల గదిలో వాళ్లకు ఇష్టమైన రోల్‌మోడల్స్, మ్యాప్స్, గడియారం వంటివి పెడితే ఇవన్నీ వారికి కొంత జ్ఞా నం, సమయపాలన, క్రమశిక్షణ దిశగా నడిపిస్తాయి. టివి, మ్యూజిక్ సిస్టమ్, అద్దాలు ఏర్పాటు చేయొద్దు.ఇవి వాళ్ల దృష్టిని పక్కకు మళ్లిస్తాయి. ✦. చిన్న కుండీలో మనీప్లాంట్ వంటి మొక్కల్ని పెంచితే పిల్లలు చదివే వాతావరణం ఆహ్లాదంగానూ, ఆరోగ్యవంతంగానూ ఉంటుంది. □

# మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు



'కృష్ణ' అన్న పేరు పరమ పవిత్రమైంది. అతి విశిష్టమైంది. కృష్ణ అన్న పదంలోని 'క' కారం బ్రహ్మ వాచకం. 'ఋ'కారం విష్ణు వాచకం, 'ష'కారం శివ వాచకం. 'ణ' కారం ధర్మవాచకం. ఆ పేరులో సకల దేవతలూ నిక్షిప్తమై ఉన్నారు. ఒక్క కృష్ణ నామస్మరణం సర్వదేవతా ప్రార్థనా పుణ్య ప్రసాదితమై, ధర్మమార్గ ప్రబోధితమై, సకల పాపహరణమై నిలిచి, తలచిన వారికి ముక్తిని ప్రసాదిస్తుంది.

కృతయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో యజ్ఞం వల్ల, ద్వాపరయుగంలో పూజలు, వ్రతాల వల్ల పొందే ఫలితాలన్నీ కలియుగంలో కేవలం హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అన్న నామమంత్ర స్మరణతో పొందగలుగుతారు. దీన్ని స్వయంగా బ్రహ్మదేవుడు నారదుడికి వివరించాడని పురాణ వచనం. మహావిష్ణువు మహోన్నత అవతారమైన శ్రీకృష్ణుడు... అసంఖ్యాక రాక్షసుల అరాచకాలను భరించలేక, ఆ దుష్టుల భారాన్ని మోయలేక, శరణు కోరిన భూదేవి కోరికన మన్నించాడు. భూమిపై అవతరించాడు. శ్రీముఖ నామ సంవత్సరం, శ్రావణమాసం, బహుళ అష్టమి తిథి. రోహిణీ నక్షత్రం, వృషభ లగ్నంలో అత్యంత శుభ ముహూర్తాన జన్మించాడు. కంసుడి బారినపడ కుండా వాసుదేవుణ్ణి గోకులంలో దించాడు వసుదేవుడు. అక్కడ పూతన, శకటాసుర, వృత్రాసుర, ధేనుకాసుర, బకాసురాది ఎందరో రాక్షసులను బాల్యంలోనే సంహరించాడు మాధవుడు. బాలకృష్ణుడిగా, చిలిపి కృష్ణుడిగా, రాధాకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. శ్రీకృష్ణ లీలలంటే ఇష్టపడని వాళ్లు. కానీ ఆ లీలలు వివరించే కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జ్ఞాన వైరాగ్యాలతో కూడుకుని, భక్తి శ్రద్ధలకు నెలవైనవి. అందులో నివృత్తి మార్గం వివరిం చడం విశేషం. ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్వికవేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టనట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని. పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడి పోతారని, అది వారికే లాభా దాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహరిస్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశుపాలుని నూరుతప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్నప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయో పాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి, వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వగ్నుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసగ్నుడు.



సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలో లుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహా ఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్ధునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వగ్నుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడు బలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు.

**పి.లక్ష్మి**

# సహజంగా మెరిసిపోదాం !



అందంగా కనిపించాలనే ప్రయత్నంలో మేకప్ తప్పనిసరి అని భావించేవారి సంఖ్యలో రోజుకి పెరుగుతోంది. అయితే,కరణ ఎబ్బెట్టుగా కాకుండా సహజంగా ఫౌండేషన్ వేస్తే తెల్లగా, అందంగా కనిపిస్తామనేది చాలామంది అపోహ. అయితే, అ శరీరంలో కలవకపోయినా, మీ చర్మ ఛాయకు, తత్వానికి పరిపడకపోయినా... ముఖ వర్చస్సుని చెడగొడుతుంది. ఇలాంటప్పుడు ఒక రంగుని ఎంచుకునే కంటే మీ ఛాయకు దగ్గరగా వచ్చేలా చిత్రా లను కలిపి చూడండి. దాన్ని లైటింగ్ కింద కాకుండా ఆరుబయట వెలుతురులో చెక్ చేసుకోండి, ఇక, ఫౌండేషన్ ప్యాచుల్లా కనిపించకూడదంటే ఆయిల్ ఫ్రీ ధకాలను ఎంచుకోవాలి. లైట్ ఫౌండేషన్ లేదా టింటెడ్ మాయిశ్చరైజర్ని ఎంచుకుంటే చర్మం మేకప్‌కి అనువుగా మారు తుంది. అయితే, అలంకరణకు ముందు తప్పనిసరిగా ముఖాన్ని శుభ్రంగా, తేమగా ఉంచుకోవడం తప్పనిసరి. చివరిగా నుదురు, ముక్కు కణతల దగ్గర బ్రాంజ్ పౌడర్ తోటచప్ చేయాలి... చర్మం ఎక్కువగా మెరుస్తున్నా. జిడ్డుగా కనిపిస్తున్నా కాంపాక్ట్ పౌడర్ పూర్తిగా అద్దేయండి. అప్పుడు సహజంగా కనిపించొచ్చు. పెదాలకు లేత గులాబీ న్యూ, పీచ్ షేడ్స్ లిప్‌స్టిక్‌ను ఏంచుకుంటే బాగుంటుంది. అయితే, ముందుగా బామ్ రాసి పెదవులను తేమగా ఉంచడం మరిచిపోవద్దు. తక్కువ కళ్ల మేకుతో చాలా సహజంగా కనిపించొచ్చు. ఇతర బ్లాక్ ఐలైనర్ వాడండి. కనురెప్పలపై బ్రాంజ్ షేడ్ని ఎంచుకుని లైట్‌గా అద్దండి. □

# డ్రైఫ్రూట్ కుడుములు



బాదం పప్పులు-12, ఎండు ఖర్జూ రాలు -8, ఎండర కొబ్బరి-అర కప్పు, నీళ్లు- ఒక టీస్పూన్, జీడిపప్పులు-15, ఎండుద్రాక్ష (కిస్‌మిస్)- 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి- ఒక టేబుల్ స్పూన్, బియ్యప్పిండి-కప్పు, ఉప్పు-కొద్దిగా.

**తయారీ :** ముందుగా బాదం, జీడిపప్పు, కిస్‌మిస్, ఎండు కొబ్బరి.. ఇవన్నీ ప్యాన్ లోకి తీసుకొని దోరగా వేయించాలి. ఆపై వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని అందులో గింజ తీసేసిన ఎండు ఖర్జూరాలు కూడా వేసి అన్నీ మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ పొడిని ఒక గినెననలోకి తీసుకొని నెయ్యివేసి, నీళ్లు పోస్తూ ముద్దలు కట్టుకునేలా కలుపుకోవాలి. అరచేతులకు నెయ్యి రాసుకొని.. ఈ పిండిని చిన్న చిన్న ముద్దల్లా చేసుకోవాలి. మరో గిన్నెలో బియ్యప్పిండి తీసుకొని అందులో ఉప్పు వేసి వేడి నీళ్లపోస్తూ చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఈ బియ్యప్పిండిని చిన్న చిన్న ముద్దలుగా చేసి కాస్త ఒత్తి మధ్యలో డ్రైఫ్రూట్స్ ముద్దను ఉంచి మూసేయాలి. ఇలా తయారుచేసుకున్న కుడుముల్ని ఆవిరిపై ఉడికిస్తే టేస్టీ టేస్టీ డ్రైఫ్రూట్స్ కుడుములు సిద్ధం. □

# 'డియర్ హార్ట్' మోషన్ పోస్టర్ విడుదల



వారాహి ఆర్ట్స్ బ్యానర్ మీద బొబ్బాస్ సమర్పణలో రావి సౌజన్య నిర్మాణంలో లక్ష్మణ్ టేకుమూడి , రాధికా జోషి , సుప్రియా చవాన్ ప్రధాన పాత్రలుగా జీడీ నరసింహా తెరకెక్కిస్తున్న చిత్రం డియర్ హార్ట్. ఈ సినిమాలో సురేష్ గురు , పృధ్వీ రాజ్ , సత్య ప్రకాష్ , జబర్దస్త్ నూకరాజు , జగదీశ్వరి తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన మోస్టర్ పోస్టర్‌ను సాయి రాజేష్ రిలీజ్ చేశారు. కొన్ని ప్రేమ కథలు కొన్ని రోజులు మాత్రమే గుర్తుంటాయి.. కానీ కొన్ని కథలు కాలం ఉన్నంత వరకు గుర్తుంటాయి.. నువ్వు నాకు ఎదురైన ప్రతీసారి కాలం కూడా ఒక్క క్షణం ఆగిపోయి చూసేది.. నా చివరి శ్వాస వరకు.. నా గుండె కొట్టుకున్న ప్రతీసారి ఆ చప్పుడు చెప్పే ఒకే ఒక్క పేరు.. నీదే.. బతికుంటే నీ ప్రేమతో.. ఊపిరి ఆగితే నీ జ్ఞాపకాలతో.. ప్రతీ ప్రేమ కథ ముగింపు వరకు వెళ్లలేక పోవచ్చు.. కానీ నిజమైన ఏ ప్రేమ అయినా చరిత్రలో అలా గుర్తుండి పోవాల్సిందే.. మన ప్రేమల్లా అంటూ సాగిన ఈ మూవీ మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. యూత్ ఫుల్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా రానున్న ఈ చిత్రానికి సాయి రాజేష్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సినిమాకి అరవింద్. బి కెమెరామెన్‌గా, ఎస్. సుహాస్ సంగీత దర్శకుడిగా పని చేస్తు న్నారు. త్వరలోనే మూవీకి సంబంధించిన ఇతర అప్డేట్‌లనుప్రకటించనున్నారు.

## తెర

# 'రంభ ఊర్వశి మేనక' ప్రి రిలీజ్



రంభ ఊర్వశి మేనక ష్యూర్ షాట్ సూపర్ డూపర్ హిట్: మైత్రి మూవీ మేకర్స్ వై. రవిశంకర్‌అల్లరి నరేష్ ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్ రంభ ఊర్వశి మేనక తో అలరించబోతున్నారు. చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. ముందుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. నేను చిన్నప్పటి నుంచి నాగా ర్జున అభిమానిని. ఆయనతో కలిసి"నా సామి రంగా" సినిమాలో నటించాను. ఇప్పుడు ఆయన ప్రొడక్షన్‌లో హీరోగా చేస్తున్నాను. నిమ్మ కాయల ప్రసాద్ గారితో పరిచయం నాకు అల్లరి సినిమా నుంచి మొదలైంది. ఆ సినిమాకి ఆయన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. అప్పటినుంచి నాకు బాగా తెలుసు. ఆయన జడ్జిమెంట్ చాలా బాగుంటుంది. దర్శకుడు చంద్రమోహన్ మాట్లాడుతూ..నా తొలి సినిమా అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్‌లో చేయడం చాలా హ్యాపీగా ఉంది. నరేష్ ఎంతగానో సపోర్ట్ చేశారు. కథ చెప్పినప్పటి నుంచి ఫైనల్ వరకు ఆయన ఎంతగానో బిలీవ్ చేశారు. నిర్మాత ఎస్.కె.ఎన్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 4 భలే భలే మగాడివోయ్, అష్టా చమ్మా ఇలాంటి బ్లాక్‌బస్టర్ సినిమాలు వచ్చాయి ఆ రకంగా సెప్టెంబర్ 4 చాలా హిట్ డేట్. ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. హీరోయిన్ సురభి మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. హాస్య మూవీస్‌కి, అన్నపూర్ణ స్టూడియోస్‌కి థాంక్యూ. మా డైరెక్టర్ చంద్ర మోహన్‌కిథాంక్యూ.

# 'గజ' సినిమా సాంగ్ లాంచ్



'గజ'కమర్షియల్ అంశాలతో పాటు సెల్యూట్ కొట్టేలా మంచి మెసెజ్, ఎమోషన్ కూడా ఉంటుంది.. అల్లకల్లోలంగా సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, నిర్మాత, దర్శకుడు సతీష్ జై..చలంశెట్టి సునీల్ సమర్పణలో సతీష్ జై ఫిల్మ్స్ బ్యానర్ మీద సతీష్ జై, ఫర్నాజ్ శెట్టి ప్రధాన పాత్రల్లో డా. మైత్రి శరణ్ నిర్మించిన చిత్రం 'గజ'. ఈ సినిమాకి సతీష్ జై దర్శకత్వం వహించారు. ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందించారు. ఈ సినిమాని మైత్రి మూవీస్ తెలుగులో రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో గురువారం నాడు అల్లకల్లోలంగా పాటను విడుదల చేశారు. ..సాయి రాజేష్ మాట్లాడుతూ.. .. గజ టీజర్ ఇంప్రెసివ్‌గా అనిపించింది. నాకు సతీష్‌తో ఎన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా ఈ సినిమాని వదల్లేదు. కష్టపడి ఈ స్థాయికి తీసుకు వచ్చాడు. రామ్ మిర్యాల వాయిస్ అంటే నాకు ఇష్టం. మణిశర్మని, రామ్ మిర్యాలని కలిపి క్రెడిట్ తీసుకోవాలని అనుకున్నాను. హీరో, నిర్మాత, దర్శకుడు సతీష్ జై మాట్లాడుతూ.. .'గజ'. మూవీ కథను ముందుగా మిట్టపల్లికి చెప్పాను. మణిశర్మ గారు మ్యూజిక్ అని చెప్పడంతో మిట్టపల్లి గారు మరింత ఎగ్జైట్ అయ్యారు. ఈ సినిమాకి, నాకు మణిశర్మ గారు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. ఆయన్నుంచి నేను క్రమశిక్షణ, డెడికేషన్ గురించి తెలుసుకున్నాను. సాయి రాజేష్ గారు ఎప్పుడూ ఓ ఫ్రెష్ కంటెంట్‌ని తీసుకుంటారు. సాయి రాజేష్‌కి మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంటుంది. ఈ రోజు మా కోసం ఆయన రావడం సంతోషంగా ఉంది. ..మణిశర్మ మాట్లాడుతూ.. .."మా సతీష్"గజ్జ సినిమాని ఎన్నో కష్టాలు, సవాళ్లని ఎదుర్కొని చేశాడు. మూవీ అద్భుతంగా వచ్చింది. నిర్మాత మైత్రి శరణ్ మాట్లాడుతూ.. ..'గజ'.టీజర్ అందరికీ నచ్చింది. అంతటి ఆదరణ లభిస్తుందని మేం కూడా ఊహించ లేదు. కంటెంట్ బాగుంటే చిన్న సినిమానా? పెద్ద సినిమానా? అన్నది ఆడియెన్స్ చూడటం లేదు.

# 'జయహో రామానుజ' సాంగ్ లాంచ్



టీఎఫ్ పీసీ ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రామానుజాచార్యుల వారి ఘనతను ఈ తరానికి తెలియజేయడంలో చినజీయర్ స్వామితో పాటు మా సాయి వెంకట్ కూడా అభినందనలు అందుకుంటున్నారు. నటుడు, దర్శకుడు లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ కులం లేదు మతం లేదు మనుషులంతా ఒక్కటే, సమానమే అని చెప్పిన గొప్ప మహనీయుడు రామానుజాచార్యులు. ఈ సినిమా రూపొందిస్తున్న సమయంలో ఎన్నో అద్భుతాలు నా జీవితంలో జరిగాయి. టీటీడీకి 20 లక్షల రూపాయలు విరాళం ఇవ్వగలిగాను అంటే అది రామానుజాచార్యుల వారి మహిమే. ఈ సినిమాను భారీ ప్రచారం చేసి ఘనంగా రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నాం. డైరెక్టర్ సముద్ర మాట్లాడుతూ రామానుజాచార్యుల వారు పదో శతాబ్దంలో జీవించారు. సమాజంలో అంతా ఒక్కటే అని చాటారు.

ఈవెంట్, అక్టోబర్ 25న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్న మూవీ..లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శ నం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవళ్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా..సుమన్, ప్రవళ్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అక్టోబర్ 25న 'జయహో రామానుజ' సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. నిర్మాత, నటి ప్రవళ్లిక మాట్లాడుతూ 'జయహో రామానుజ' సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నిర్మాణ బాధ్యతల వహిస్తూనే పాటు కృష్ణుడు, నారదుడు, రఘునాథస్వామి పాత్రల్లో నటించాను. ఈ చిత్రంతో సమ సమాజం కోసం పాటుపడిన రామానుజాచార్యుల వారి గురించి ఈ తరం వారికి మరింతగా తెలియజేసే ప్రయత్నం చేశాం.

# నిర్మాణ సంస్థ 7 పి.ఎం. ప్రొడక్షన్స్ కొత్త చిత్రం 'ఇ.ఎం.ఐ'



నూతన నటీనటులు, టెక్నీషియన్స్ ను పరిచయం చేస్తూ ఎమోషన్ తో కూడిన ఎంటర్ టైనర్‌గా రాబోతు న్న మూవీముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నిచ్చిన హీరో ఆది సాయి కుమార్, కెమెరా స్విచ్చాన్ చేసిన డైరెక్టర్ సాయి మార్తాండ్, స్క్రిప్ట్ అందజేసిన డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్‌ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో మూవీ డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్ కాంబోలో మరో భారీ చిత్రాన్ని నిర్మించ బోతున్న 7 పి.ఎం. ప్రొడక్షన్స్ సంస్థఇకపై వరుస చిత్రాలను నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్న 7 పి.ఎం. ప్రొడక్షన్స్ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో చిత్రంతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న 7 పి.ఎం. ప్రొడక్షన్స్ సంస్థ మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టింది. ఇ.ఎం.ఐ టైటిల్‌తో న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ నూతన నటీనటులు, సాంకేతిక నిపుణులతో ఓ కంప్లీట్ ఎంటర్ టైనర్ ను నిర్మిస్తోంది.ఈ రోజు పూజా కార్యక్రమాలతో 'ఇ.ఎం.ఐ' సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి హీరో ఆది సాయికుమార్ క్లాప్ ఇవ్వగా, డైరెక్టర్ సాయి మార్తాండ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమా దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ స్క్రిప్ట్ అందజేశారు.బైక్, కారు, మంచి ఫోన్..ఇలా ఏ వస్తువు కొన్నా ఇ.ఎం.ఐ కట్టాల్సిందే. దాదాపు ప్రతి మధ్య తరగతి ఇంటి లో ఇ.ఎం.ఐ కష్టాలు తప్పవని అనుకోవచ్చు. ఇలా ఇ.ఎం.ఐ మీద వస్తువులు తీసుకున్న యువత ఆ ఇ.ఎం.ఐ లు కట్టేందుకు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారు అనే కాన్సెప్ట్‌తో హార్ట్ టచింగ్ ఎమోషన్స్ తో పాటు కంప్లీట్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇక ఈ సినిమాతో పాటు 7 పి.ఎం. ప్రొడక్షన్స్ సంస్థ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ కాంబినేషన్‌లోఒక భారీ చిత్రాన్ని నిర్మించబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన కాస్ట్ అండ్ క్రూ వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇకపై మంచి కాన్సెప్ట్‌లతో బ్యాక్ టు బ్యాక్ మూవీస్ చేసేందుకు 7 పి.ఎం. ప్రొడక్షన్స్ సంస్థ ప్లాన్స్ చేస్తోంది.

# 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్: వై. రవిశంకర్



శివ నిర్వాణ. ఇరుముడి సినిమా చాలా పెద్ద విజయం సాధించింది. అద్భుతమైన కలెక్షన్స్ వస్తున్నాయి. ప్రేక్షకుల్ని ఇంతలా కనెక్ట్ చేసిన అంశం ఏమిటని దర్శకుడుగా మీరు భావిస్తున్నారు?

ఎమోషన్, అలాగే రియలిస్టిక్ వరల్డ్. నేను తీసుకున్న మూడు లేయర్స్.. వాటి బ్లెండింగ్ సూపర్‌గా వర్కౌట్ అయింది. అలాగే ఎమోషనల్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రతి ఇంట్లో ఈ సినిమా చూసిన వాళ్లు.. ఈ సినిమా కథ అనుకున్నప్పుడే రవితేజని చాలా కొత్తగా ప్రేక్షకులు చూడబోతున్నారు అనిపించింది.

**రవి.. ఇరుముడి ఇంకా ఎంత పెద్ద రేంజ్‌కి వెళ్తుంది అనేది మీకు ఒక ఐడియా ఉందా?**

మేము ఈ సినిమా రిలీజ్ చేసినప్పుడు మంచి ఫలితం వస్తుందని అనుకున్నాము. కాకపోతే మేము ఊహించిన దాని కంటే అద్భుతమైన ఫలితం వచ్చింది.

**నవీన్ .. 200 కోట్ల పోస్టర్ చూసిన తర్వాత హీరో రెస్పాన్స్ ఏమిటి?**

మేము ప్రతిరోజు ఈ సినిమా కలెక్షన్స్ గురించి మాట్లాడుకుంటాం. ఇలాంటి సక్సెస్ కెరీర్‌లో ఎవరికైనా ఒకసారి లేదా రెండుసార్లు మాత్రమే వస్తుంది.

**శివ .. ఈ సినిమా విషయంలో మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?**

ఈ సినిమాలో ఒక మంచి సందేశం ఉంటుందని నాకు తెలుసు. కాకపోతే అదేదో మేము ఒక మెసేజ్ ఇస్తున్నట్టుగా చెప్పలేదు. అది ఆడియన్స్ అర్థం చేసుకున్నారు.. ఒక ప్రేక్షకుడిగా ఇంతమంది మహిళలు థియేటర్లకు తరలిరావడం నేనెప్పుడూ చూడలేదు. అందుకే ఈ వేడుకకు జెనరేషనల్ బ్లాక్‌బస్టర్ అని పేరు పెట్టారు.

**నవీన్.. ఈ సినిమాకి షీల్డ్ ఫంక్షన్, విజయోత్సవ వేడుక ఎప్పుడు నిర్వహిస్తున్నారు?**

కచ్చితంగా ప్లాన్ చేస్తున్నాము. ఈ నెల 10న వేడుక ఉండవచ్చు. ఆ వేడుక చాలా గ్రాండ్‌గా చేస్తాం. ఇరుముడి సినిమా ఒక మిరాకిల్. బ్యానర్‌లో ఎన్నో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఉన్నాయి. కాకపోతే ఇది నెక్స్ట్ లెవెల్.అభినందనలుగానీ, కలెక్షన్‌గానీ ఒక మూమెంట్‌లాగా వస్తున్నాయి.

**రవి.. ఈ సినిమా విజయాన్ని దిల్ రాజు కూడా సెలబ్రేట్ చేసుకుంటామన్నారు. మీ ప్రొడ్యూసర్స్ కమ్యూనిటీలో రెస్పాన్స్ ఎలా ఉంటుంది?**

ఒక సినిమా ఆడిందంటే నెక్స్ట్ సినిమాకి అడ్వాంటేజ్ ఉంటుంది. పరిశ్రమలో అందరూ హెల్తీగా ఉంటారు.

**నక్షత్ర.. తెలుగులో తొలిసారి చేసిన ఈ సినిమాకి ఘనమైన విజయం అందుకున్నారు కదా. ఎలా అనిపిస్తుంది?**

చాలా ఆనందంగా ఉంది. మా డైరెక్టర్ నాకు చాలా సపోర్ట్ చేశారు.

### చైనా మాస్టర్స్‌లో క్వార్టర్స్‌కు

# శ్రీకాంత్, డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్



**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్‌లో ప్రపంచ 9వ ర్యాంకర్ విక్టర్ లాయ్‌ను ఓడించి భారత్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. అలాగే డబుల్స్ విభాగంలో సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. చైనాలోని షెన్‌జెన్‌లో గురువారం జరిగిన చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో, కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ నంబర్ 9 విక్టర్ లాయ్‌ను వరుస గేమ్‌లలో ఓడించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లాడు. బిడబ్ల్యూఎఫ్ సూపర్ 750 టోర్నమెంట్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1 ఆటగాడు, గంటలోపే లైని 21-18, 21-19 తేడాతో ఓడించాడు. 3-3తో స్కోరును సమం చేసిన తర్వాత, లై వరుసగా తప్పులు చేయడంతో శ్రీకాంత్ 3-7తో వెనుకబడ్డాడు. ఆ తర్వాత కోలుకుని 8-8తో స్కోరును సమం చేశాడు. కెనడియన్ ఆటగాడు తిరిగి పట్టు సాధించి 15-11 ఆధిక్యంలోకి వెళ్ళాడు. కానీ శ్రీకాంత్ ఒక శక్తివంతమైన జంప్ స్మాష్‌తో స్కోరును సమం చేసిన తదుపరి 18-16 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఆ తర్వాత అతను మ్యాచ్ పాయింట్ సాధించగా, లై కొట్టిన షాట్ బయటకు వెళ్లడంతో శ్రీకాంత్‌కు విజయం చేకూరింది. పురుషుల డబుల్స్ ఈవెంట్‌లో, సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్-తోమా పోపోవ్‌లను 21-17, 22-24, 21-9 తేడాతో ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. చిరాగ్‌సాత్విక్ జోడీ 8-3 ఆధిక్యంతో బలమైన ఆరంభాన్ని సాధించింది. మొదటి విరామ సమయానికి 11-6 ఆధిక్యంలో నిలిచిన ఈ భారత జోడి, విరామం తర్వాత తమ ఆధిక్యాన్ని 16-9కి పెంచుకుంది. ఫ్రెంచ్ జోడీ చివరిలో గట్టిగా ప్రయత్నించినప్పటికీ, చిరాగ్‌సాత్విక్ పట్టుదలతో నిలబడి, 17 నిమిషాల్లో జరిగిన తొలి గేమ్‌ను 21-17 తేడాతో గెలుచుకుంది.

### ఇండోనేసియా మాస్టర్స్

# అష్మిత ముందంజ

### ప్రణయ్ నిష్క్రమణ





**ఇస్తోరా సెనాయన్:** ఇండోనేషియా మాస్టర్స్‌లో జువాన్ చెన్ ఝూ చేతిలో ఓటమితో హెచ్‌ఎస్ ప్రణయ్ ఓటమి పాలవ్వగా, అష్మిత చలిహా ముందంజ వేసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ డ్రాలో, టాప్ సీడ్ అష్మిత చలిహా మలేషియాకు చెందిన గో జిన్ వెయ్‌పై 10-21, 21-10, 21-17 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లింది. అలాగే స్వదేశీ క్రీడాకారిణి ఇలీషా పాల్‌పై 21-15, 21-11 తేడాతో విజయం సాధించిన మూడో సీడ్ అన్మోల్ ఖర్బ్ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16లో చైనాకు చెందిన జువాన్ చెన్ ఝు చేతిలో ఓడిపోవడంతో హెచ్‌ఎస్ ప్రణయ్ ఇండోనేషియా మాస్టర్స్ నుండి నిష్క్రమించాడు. ఆరంభపు గేమ్ హోరాహోరీగా సాగింది, ఏ ఆటగాడూ స్పష్టమైన ఆధిక్యాన్ని నెలకొల్పలేకపోయాడు. చైనా ఆటగాడు రెండు లేదా మూడు పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించిన ప్రతిసారీ ప్రతిస్పందిస్తూ, ఝూ ఆధిక్యం మరీ అధికం కాకుండా ప్రణయ్ చూసుకున్నాడు. 16-18తో వెనుకబడిన ప్రణయ్, పోరాడి 19-18తో ఆధిక్యంలోకి వచ్చాడు. అయితే, ఝూ స్కోరును 19-19తో సమం చేశాడు. ఇద్దరూ 20-20తో సమంగా నిలవగా, చివరకు ఝూ స్వల్ప ఆధిక్యంతో 22-20 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. అక్కడి నుండి ఆట చాలా వరకు ఏకపక్షంగా సాగింది, ఝూ రెండవ గేమ్‌పై పట్టు సాధించి, దానిని 21-15 తేడాతో కైవసం చేసుకుని, 45 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించాడు.

### ఐపిఎల్ 2027:

# ఇంపాక్ట్ ప్లేయర్‌పై రచ్చ

### ఫ్రాంచైజీలకు బిసిసిఐ అల్టిమేటం!

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2027)లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన మరోసారి పరిశీలనలోకి వచ్చింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ముందు మొత్తం 10 ఫ్రాంచైజీల నుంచి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సరికొత్త అభిప్రాయాలను కోరింది. ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత ఈ నిబంధనను సమీక్షిస్తామని గతంలో బీసీసీఐ



కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్న నేపథ్యంలో బోర్డు ఈ ముందడుగు వేసింది. క్రికెట్ కార్యకలాపాల విస్తృత ఫీడ్‌బ్యాక్ ప్రక్రియలో భాగంగా తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సమర్పించాలని బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలను కోరింది.

పీఎంఓఏ, అంపైరింగ్, ప్రాక్టీస్ సెషన్లు, మ్యాచ్ నిబంధనలపై కూడా బోర్డు సలహాలను కోరినప్పటికీ, వాటన్నింటిలో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనే అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత కొన్ని ఐపీఎల్ సీజన్లుగా ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఐపీఎల్ 2026 ఎడిషన్‌లో 200కు పైగా భారీ స్కోర్లు భారీగా నమోదు కావడం, బ్యాట్‌బంతి మధ్య సమతుల్యత దెబ్బతింటోందనే ఆందోళనలు తీవ్రం కావడంతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి భారత క్రికెటర్లు కూడా ఈ నిబంధనపై గతంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఆల్‌రౌండర్ల అభివృద్ధిని దెబ్బతీయడంతో పాటు బౌలర్ల ప్రాధాన్యతను తగ్గిస్తోందని విమర్శలు ఉన్నాయి. గతంలో నిర్వహించిన కెప్టెన్ల సమావేశంలో పలువురు వ్యతిరేకించినప్పటికీ, బోర్డు ప్రాథమికంగా ఈ నిబంధనను కొనసాగించేందుకే మొగ్గు చూపింది. దేవజిత్ సైకియా మాట్లాడుతూ టోర్నీలో కొన్ని లో స్కోరింగ్ మ్యాచ్‌లు కూడా జరిగాయి, ప్రేక్షకులు మ్యాచ్‌లను బాగా ఆస్వాదిస్తున్నారు, బౌలర్లకు కూడా మంచి వికెట్లు దక్కుతున్నాయి, ఇది అన్ని అంశాలు కలగలిసిన ప్యాకేజీ అంటూ నిబంధనను సమర్థించారు. అయితే, ఫ్రాంచైజీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తే ఈ నిబంధనను పునఃపరిశీలించేందుకు బోర్డు సిద్ధంగా ఉంటుందని సైకియా గతంలోనే హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఫ్రాంచైజీల క్రికెట్ ఆపరేషన్స్ విభాగాల నుంచి వచ్చే నివేదికలను క్రోడీకరించిన తర్వాత, ఐపీఎల్ 2027 సీజన్ కోసం ఈ నిబంధనలో ఏవైనా మార్పులు చేయాలా లేక పూర్తిగా తొలగించాలా అనే దానిపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకోనుంది.

**ఆట**



# యూఎస్ ఓపెన్.. దూసుకెళ్లిన సబలెంకా

**న్యూయార్క్:** అరీనా సబలెంకా యూఎస్ ఓపెన్‌లో తన సత్తా చాటింది. కేవలం 53 నిముషాల్లోనే పోలినా ఇయాట్చెంకో పై 6-1, 6-12 తేడాతో ఆధిపత్య విజయం సాధించి తదుపరి రౌండ్‌లోకి దూసుకెళ్లింది. న్యూయార్క్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా తన మొదటి సర్వ్‌లో దాదాపుగా దోషరహితంగా ఆడింది. తొలి సెట్‌లో 16 పాయింట్లకు 15 పాయింట్లు, మొత్తంగా 28 పాయింట్లకు 21 గెలుచుకుంది. మూడో సీడ్ జెస్సికా పెగులా కూడా సోఫియా కెనిన్‌ను 56 నిముషాల్లోనే 6-3, 6-1 తేడాతో ఓడించి త్వరితగతిన మూడో రౌండ్‌కు చేరుకుంది. అలాగే జైమ్ ఫారియాపై 4-6, 6-0, 6-3, 6-2 తేడాతో విజయం సాధించిన కార్లోస్ అల్కరాజ్, సబలెంకా తర్వాతి స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఫైనల్ వరకు ఒక సెట్ కోల్పోని ఈ డిఫెండింగ్ ఛాంపియన్, ఆ తర్వాత వరుసగా ఎనిమిది గేమ్‌లు గెలిచి ఆధిక్యం సాధించాడు. జెస్సికా పెగులా సోఫియా కెనిన్‌ను 6-3, 6-1 తేడాతో ఓడించడానికి కేవలం 56 నిమిషాలు మాత్రమే తీసుకుంది. 2020 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ అయిన కెనిన్, తన మొదటి మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్‌ను ఓడించింది. 8వ సీడ్ బెన్ షెల్టన్, ఆషే కోర్టులో పెగులా తర్వాత హుబెర్ట్ హుర్కాజ్‌ను 6-3, 5-7, 7-6 (3), 7-5 తేడాతో ఓడించగా, 7వ సీడ్ డానిల్ మెద్వెదేవ్, సెబాస్టియన్ గోర్జ్నని 6-ı3, 6-3, 7-5 తేడాతో సునాయాసంగా ఓడించాడు.

# లండన్ స్క్వాష్ క్లాసిక్.. క్వార్టర్ ఫైనల్స్‌కు అనాహత్



**ఇంగ్లాండ్:** పిఎస్ఎ గోల్డ్-టైర్ లండన్ స్క్వాష్ క్లాసిక్ 2026 టోర్నమెంట్‌లో 18 ఏళ్ల భారత్ టీనేజ్ ప్లేయర్ అనాహత్ సింగ్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. గురువారం ఇంగ్లాండ్‌లో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్, బెల్జియంకు చెందిన ప్రపంచ నంబర్ 11 నీలే గిలిస్‌ను 39 నిమిషాల్లో 2-1 (13-11, 4-11, 11-8) తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. అనాహత్, గిలిస్ మొదటిసారి ఒకరినొకరు ఎదుర్కొన్నారు. మరోవైపు, రామిత్ టాండన్ రెండో రౌండ్‌ను దాటడంలో విఫలమయ్యాడు. అతను ఇంగ్లాండ్‌కు చెందిన ప్రపంచ నంబర్ 15 మొహమ్మద్ ఎల్షోర్బగీ చేతిలో 29 నిమిషాల్లో 2-0 (10-12, 9-11) తేడాతో ఓడిపోయాడు. ప్రపంచ 42వ ర్యామిత్, భారత ఆటగాడైన రామిత్‌పై 40 హెడ్‌టుహెడ్ రికార్డును కలిగి ఉన్న ఎల్ షోర్బగీపై ఇంకా ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేదు. అంతకుముందు, వీర్ చోత్రాని యానిక్ విల్హెల్మి చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. ఈ పిఎస్ఎ గోల్డ్-టైర్ టోర్నమెంట్‌లో ఇంకా బరిలో ఉన్న ఏకైక భారత ప్లేయర్ అనాహత్ మాత్రమే కావడం విశేషం.

# పుంజుకున్న సేవలరంగం

### ఆగస్టులో 54.1కి పెరిగిన పిఎంఐ సూచీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** తయారీ రంగానికి భిన్నంగా భారత్ సేవల రంగ కార్యకలాపాలు ఆగస్టులో కొంత మెరుగుపడ్డాయి. అయితే మొత్తం కార్యకలాపాల వృద్ధి నాలుగేళ్లకు పైగా కాలంలో అత్యంత బలహీన స్థాయిల్లోనే కొనసాగింది. సేవల రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ జూలైలో 53.3గా ఉండగా, ఆగస్టులో 54.1కి పెరిగింది. అయినప్పటికీ ఆగస్టు పీఎంఐ 2022 మార్చి తర్వాత రెండో అత్యల్ప స్థాయిగా నమోదైంది. దీర్ఘకాలిక సగటు 54.5తో పోలిస్తే స్వల్పంగా తక్కువగా ఉంది. ఉద్యోగ నియామకాలు 15 నెలల్లోనే అత్యంత వేగంగా పెరగడం సానుకూల పరిణామంగా నిలిచింది. సేవల రంగంలోని 400 సంస్థల కొనుగోలు విభాగాల అధికారుల నుంచి సేకరించిన సమాధానాల ఆధారంగా ఈ సర్వే నిర్వహించారు. పిఎంఐ 50కి పైన ఉంటే వృద్ధిని, 50కి దిగువన ఉంటే క్షీణతను సూచిస్తుంది. ఆగస్టులో భారత్ సేవల కార్యకలాపాల వృద్ధి వేగం పెరిగింది. ఉత్పత్తి, కొత్త వ్యాపారం పెరగడం వృద్ధికి మద్దతిచ్చాయి. అయితే మొత్తం వృద్ధి వేగం నాలుగేళ్లకు పైగా కాలంలో నమోదైన అత్యంత బలహీన స్థాయిల్లోనే ఉంద్ధి అని హెచ్‌ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ప్రాంజుల్ భండారీ పేర్కొన్నారు. అంతర్జాతీయ డిమాండ్ నుంచి పెద్దగా మద్దతు లభించలేదని ఎస్అండ్‌పీ గ్లోబల్ తెలిపింది. కొత్త ఎగుమతి ఆర్డర్లు జూలైతో పోలిస్తే దాదాపు అదే స్థాయిలో పెరిగాయి. గత ఏడాది సగటుతో పోలిస్తే ఎగుమతి అమ్మకాల వృద్ధి తక్కువగానే ఉంది.మరోవైపు, సేవల సంస్థలు 15 నెలల్లోనే అత్యంత వేగంగా ఉద్యోగులను నియమించుకున్నాయి. దీంతో వ్యాపార రంగంలో కొంత విశ్వాసం ఇంకా కొనసాగుతోందని సర్వే సూచించింది.

# వరుసగా నాలుగో రోజు నష్టాల్లో స్టాక్ మార్కెట్లు





**ముంబయి, సెప్టెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో కొనుగోళ్లు జరిగినప్పటికీ ఐటీ, ఆటో తదితర రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను దిగజార్చింది. ముడిచమురు ధరలు అధిక స్థాయిలో ఉండటం, మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లలో అప్రమత్తత నెలకొంది. బిఎస్ఇ సెన్సెక్స్ 417.49 పాయింట్లు తగ్గి 76,152.86 వద్ద స్థిరపడితే నిఫ్టీ 41 పాయింట్లు క్షీణించి 23,873.45 వద్ద ట్రేడింగ్‌ముగించింది. వరుసగా నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.44 శాతం, నిఫ్టీ 1.25 శాతం చొప్పున నష్టపోయాయి.ముడిచమురు భయాలుబ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు 96 డాలర్లకు చేరడం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. ఇంధన సరఫరాల్లో అంతరాయాలపై ఆందోళనలు కొనసాగడంతో ద్రవ్యోల్బణం, బాండ్ ఈల్డ్స్, భారత బాహ్య రంగ సమతుల్యతపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఆర్‌బిఐ ప్రత్యేక ఫారెక్స్ స్వాప్ పథకం చివరి పది రోజుల్లో భారత బ్యాంకులు 60 బిలియన్ డాలర్లకు పైగా సమీకరించడంతో బ్యాంకింగ్ షేర్లు మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా రాణించాయి. నిఫ్టీలో మహీంద్రా అండ్ మహీంద్రా 1.25 శాతం, ఇన్ఫోసిస్ 0.85 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.81 శాతం చొప్పున నష్టపోయి సూచీపై ఒత్తిడి పెంచాయి. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.15 శాతం, బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.01 శాతం లాభపడ్డాయి. బిఎస్ఇలో 2,545 షేర్లు లాభపడగా, 1,778 షేర్లు నష్టపోయాయి. 228 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. నవంబర్ సెటిల్‌మెంట్ బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ధర 1.21 డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 96.84 డాలర్లకు చేరింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడింది. రూపాయి 94.5900 వద్ద ట్రేడవగా గత సెషన్‌లో 94.7300 వద్ద ముగిసింది.అక్టోబర్ 5, 2026 సెటిల్‌మెంట్ ఎంసీఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.74 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,53,533కు చేరాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ 4.80 శాతం దూసుకెళ్లింది. యూరో టైటన్ బయోటెక్ 4.91 శాతం వెల్‌స్పన్ కార్ప్ 4.26 శాతం పెరిగింది. ఓ విదేశీ బ్రోకరేజ్ సంస్థ రేటింగ్‌తో కవరేజ్ ప్రారంభించి రూ.3,250 టార్గెట్ ధరను ప్రకటించింది.ఎక్స్‌టీజీ గ్లోబల్ ఇన్ఫోటెక్ 5.11 శాతం లాభపడింది. ఐపిఒల పరంగాచూస్తే రేస్ ఆఫ్ బిలీఫ్ సంస్థకు సాయంత్రం 5 గంటల వరకు 31,37,810 షేర్లకు గాను 33,77,36,692 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 107.63 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూ ధరల శ్రేణి రూ.227-239గా ఉంది. కనీసం 62 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ వేయాల్సి ఉంటుంది. దీపా జ్యువెలర్స్ 1,85,20,085 షేర్లకు గాను 78,85,39,164 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 42.58 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.168-177గాప్రకటించింది. కనీసం 84 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయవచ్చు. రెండు ఐపీఓలు సెప్టెంబర్ 1న ప్రారంభమై గురువారం ముగిసాయి.

# ఎన్ఎస్ఇపై సెబి పిటిషన్లు కొట్టివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసులకు సంబంధించి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)తో సుమారు రూ.1,500 కోట్ల సెటిల్‌మెంట్‌కు సెబీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎన్ఎస్ఇపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు గురువారం పరిష్కరించింది. కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసుల్లో కొంతమంది స్టాక్ బ్రోకర్లు ఇతర పెట్టుబడిదారుల కంటే ముందుగా మార్కెట్ డేటాను పొందేందుకు, ట్రేడింగ్ చేసేందుకు అక్రమ మార్గాల్లో లబ్ది పొందారనే ఆరోపణలు ఉన్నాయి.జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం సెటిల్‌మెంట్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని, సెబీ దాఖలు చేసిన పిటిషన్లను పరిష్కరించింది. జూలైలో సెబీ నుంచి సూత్రప్రాయ ఆమోదం పొందిన అనంతరం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కోలోకేషన్, డార్క్ ఫైబర్ కేసులను రూ.1,491.21 కోట్లకు సెటిల్ చేసేందుకు ఎన్ఎస్ఇ రూ.714.74 కోట్లను సెబీకి చెల్లించింది. ఇప్పటికే ఎన్ఎస్ఇ డిపాజిట్ చేసిన రూ.776.47 కోట్లతో కలిపి మొత్తం సెటిల్‌మెంట్ మొత్తం రూ.1,491.21 కోట్లు పూర్తయింది.ఎన్ఎస్ఇ తొలుత 2025 జూన్ 20న సెబీకి రెండు సెటిల్‌మెంట్ దరఖాస్తులు సమర్పించింది. కోలోకేషన్, డార్క్ ఫైబర్ అంశాలకు కలిపి రూ.1,387.39 కోట్ల సెటిల్‌మెంట్‌కు ప్రతిపాదించింది. అనంతరం 2026 మార్చి 13న సెటిల్‌మెంట్ నిబంధనలను సవరించి, మొత్తం మొత్తాన్ని రూ.1,491.21 కోట్లకు పెంచింది. దేశంలోనే అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఇ త్వరలో ఐపిఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సెటిల్‌మెంట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఇక వాట్సాప్‌లోనూ బిల్లు చెల్లింపుల సేవలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భారత్‌లో వాట్సాప్ ద్వారా బిల్లుల చెల్లింపు సేవలను మెటా ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద మార్కెట్లలో ఒకటైన భారత్‌లో వాట్సాప్ ఆర్థిక సేవల విస్తరణలో భాగంగా ఈ కొత్త సదుపా యాన్ని ప్రవేశపెడుతోంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ రెండుప్లాట్‌ఫామ్‌లలోనూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇకపై వినియోగదారులు మరోయాప్‌కు వెళ్లాల్సిన అవ సరం లేకుండా నేరుగా వాట్సాప్‌నుంచే వివిధ రకాల బిల్లులు చెల్లించవచ్చు.ఈ సేవలో విద్యుత్, గ్యాస్, నీటి బిల్లులు, ఫాస్ట్‌ట్యాగ్, బీమా, క్రెడిట్ కార్డు, రుణ చెల్లింపులు తదితరాలు ఉంటాయి. భారత్ కనెక్ట్ నెట్‌వర్క్ ఆధారంగా ఈ సేవను అందిస్తున్నారు. వాట్సాప్ బిల్ పేమెంట్ సేవ ద్వారా దేశవ్యాప్తంగా 30 కేటగిరీల్లో 22,722 బిల్లర్లకు చెల్లింపులు చేసే అవకాశం వినియోగదారులకు లభిస్తుంది. అయితే ఈ సదుపాయం దేశవ్యాప్తంగా ఒకేసారి అందరికీ కాకుండా దశలవారీగా అందుబాటులోకిరానుంది. వాట్సాప్ హోమ్ స్క్రీన్ పైభాగంలో కనిపించే ఐఎన్ఆర్ గుర్తుద్వారా బిల్ పేమెంట్ విభాగాన్ని యాక్సెస్ చేయవచ్చు. అక్కడినుంచి బిల్లుల చెల్లింపులతోపాటు సంబంధిత ఖాతాలను నిర్వహించుకో వచ్చు. ఒకే బిల్లర్ వద్ద ఒకటికంటే ఎక్కువ ఖాతాలు ఉన్న వినియోగదారులు వాటిని ఒకేప్రొఫైడం కింద నిర్వహించుకునే సదుపాయం కూడా ఉంటుంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.